




అనుదినం జనపక్షం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

శుక్రవారం 03 మార్చి 2023



జీసీసీ ఉద్యోగి ఇంట్లో చోరీ

నవతెలంగాణ-వెంకటాపురం

పట్ట పగలు సినిమా ఫక్కీలో బిల్డింగ్ వెంటిలేటర్‌లో నుండి ఇంట్లోకి ప్రవేశించి బీరువా తాళంతీసి రూ.12 లక్షల విలువైన బంగారం , రూ.18 వెల నగదును దోచుకెళ్లిన సంఘటన మండల కేంద్రంలోని బీసీ మరిగూడెంలో గురువారం జరిగింది. బాధితుడు వీరాస్వామి తెలిపిన వివరాలు. గురువారం సమీపంలో ఉన్న షిర్డీసాయి బాబా గుడికి వెళ్లి మధ్యాహ్నం వెళ్లారు. తిరిగివచ్చి చూసేసరికి బీరువా తెరిచివుంది. బీరువాలో ఉన్న బంగారం,వెండి వస్తువులు, రూ.18 వేల నగదు కనిపించలేదు. వెంటనే పోలీసులు లకు విషయాన్ని వివరించాడు. సంఘటనా ప్రాంతానికి చేరుకున్న సీఐ కాగితోజు శివప్రసాద్ పరిశీలించారు. బిల్డింగ్ పై ఉన్న వెంటిలేటర్‌ను తొలగించి ఇంట్లోకి ప్రవేశించి నట్లు గుర్తించారు. భాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

నిప్పంటుకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-కమలాపూర్

నిప్పంటుకుని ఓ వ్యక్తికి గాయాలైన సంఘటన కమలాపూర్ మండలం కన్నూర్ గ్రామ పరిధి రాములుపల్లిలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాల ప్రకారం బచ్చల లక్ష్మయ్య (67) భార్య కొన్నేళ్లక్రితం మతి చెందంది. ఒక కూతురు ఉండగా 25ఏళ్ల క్రితం పెళ్లి చేసి పంపాడు. కాగా సాయంత్రం ఇంట్లో బీడి అంటించుకుని తాగే క్రమంలో దుస్తులు అంటుకున్నాయి. దీంతో ఆయన చేతులు, ఛాతీ, కాళ్లు తీవ్రంగా కాలిపోయాయి. ఇది గమనించిన చుట్టు పక్కల వారు మంటలు ఆర్పి 108కి సమాచారం అందించి, చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించినట్టు గ్రామస్తులు తెలిపారు.

సిలిండర్ ధరలను పెంచడం శోచనీయం

• చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-సుబేదారి

కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఎల్‌పీజీ సిలిండర్ ధరలను పెంచడం శోచనీయం అని చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. గురువారం ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు గురువారం హన్మకొండ కలెక్టరేట్ ఎదుట వంట వార్పు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలు అమలు చేయడం, పెట్రోల్ ధరలు పెంచడం, కార్మిక వ్యతిరేక చట్టాలకు తెర తీయడం, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం లాంటివి అమలు చేస్తోందన్నారు. ఎల్‌పీజీ సిలిండర్ ధరలు తగ్గించే వరకు నిరసనలు కొనసాగుతూనే ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ సుందర్‌రాజన్, నగర మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్లు మానస రాంప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హన్మకొండ : ఆదానీకి వచ్చిన నష్టాన్ని పూడ్చడం కోసమే మోడీ ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచిందని సీపీఐ(ఎం) హన్మకొండ సౌత్ మండల కమిటీ సభ్యులు నోముల కిషోర్ అన్నారు. గురువారం అదాలత్ సెంటర్ లో కంచర్ల కుమరస్వామి అధ్యక్షతన నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఇప్పటికే పెరిగిన ధరలకు సామాన్యులు విలవిలలాడుతుండగా తాజాగా పెరిగిన ధరలతో మరింత భారం పడుతుందని అన్నారు. ఇప్పటికే నిత్యవసర సరుకులు ధరలు పెట్రోలు డీజిల్ ఎరువులు పురుగు మందులు రైల్వే రవాణా చార్జీలను పెంచి ప్రజలపై భారాలు మోపిందన్నారు. మోడీ దుర్మార్గాన్ని ప్రజలంతా వ్యతిరేకిం చాలని, ప్రజా ఉద్యమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. మండల కమిటీ సభ్యులు అలకుంట్ల యకయ్య, మల్లయ్య, శివరాత్రి రాజు, కార్తిక్, నరేష్, రంజిత్, స్రావన్, నవ్య స్రవంతి, శారద పాల్గొన్నారు.

కాజీపేట : కేంద్ర బీజేపీ ప్రభుత్వం పేద ప్రజలపై మరింత బరాన్ని మోపుతున్నదని, పెరుగుతున్న ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ(ఎం) కాజీపేట మండల కార్యదర్శి తొట్టె మల్లేశం అన్నారు. కేంద్ర ప్రభుత్వం వంట కమర్షియల్ గ్యాస్ ధరలను పెంచడాన్ని నిరసిస్తూ కాజీపేట తాహశీల్దార్ కార్యాలయం ఎదుట మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన ధర్నా నిరసన కార్య క్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి తొట్టె మల్లేశం మాట్లాడారు ధరలను వెంటనే తగ్గించకుంటే పోరాటాలను ఉదతం చేస్తామన్నారు. పార్టీ నాయకులు గడ్డం అశోక్, జంపాల రమేష్, గద్దల బద్రి, యజ్ఞం స్రవంతి, నముకు, వెంకన్న, భరత్ పాల్గొన్నారు.



దామెర : మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో గ్యాస్ ధర పెంపును నిరసిస్తూ జిల్లా సమితి సభ్యులు కొట్టేపాక రవి ఆధ్వర్యంలో రాస్తారోకో ధర్నా నిర్వహించారు. సమితి సభ్యులు అంబి సాంబయ్య, రాజేష్, భాస్కర్, అఖిల ,సునీత, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : తెలంగాణ ప్రజల పై అధిక ధరల భారం మోపుతున్న బీజేపీ,బీఆర్ఎస్ ప్రభుత్వాలు తోడు దొంగలేనని ఎంపీటీసీ ఫోరం జిల్లా అధ్యక్షులు కమలాపురం రమేష్ అన్నారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జాతీయ రహదారి పై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ నిత్యావసర ధరలకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పెంచిన గ్యాస్ ధరలతో పాటు విద్యుత్,పెట్రోల్,డీజిల్ ,నిత్యావసర సరుకుల ధరలను దగ్గిస్తామని అన్నారు. నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ పథకంలో 7 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పూజారి రాము,బ్లాక్ కాంగ్రెస్ ఉమ్మడి ఆత్మకూర్ మండల అధ్యక్షులు బీరం రజినికర్ రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చిదిరాల శ్రీనివాస్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్లు రేవూరి జైపాల్ రెడ్డి,బూర రాజేందర్,మండల యూత్ ఓరుగంటి మహిపాల్ రెడ్డి, దామెర మండల అధ్యక్ష కార్యదర్శులు ప్రకాష్ రెడ్డి,పోలేపక శ్రీనివాస్, జిల్లా నాయకులు వాసు పాల్గొన్నారు.

మహదేవపూర్ : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో పార్టీ మంథని నియోజక వర్గం మహిళ విభాగం ఇన్‌చార్జి కేదారి గీత ఆధ్వర్యం గురువారం జాతీయ రహదారి పై రాస్తారోకో నిర్వహించారు. అనంతరం మహదేవపూర్ సర్పంచ్ శ్రీపతి బాపు మాట్లాడారు. కాటరాం మార్కెట్ కమిటీ చేర్ పర్సన్ పెండ్యాల మమత మనోహర్, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు బండం లక్ష్మారెడ్డి, పార్టీ మండల ఉపాధ్యక్షులు లింగాల రామయ్య చల్ల ఒదేలు, జిల్లా గ్రంధాలయం సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్ , పాల్గొన్నారు.



కనీస వేతనం రూ. 26 వేల రూపాయలు ఇవ్వాలి

• సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్



నవతెలంగాణ-సుబేదారి

అంగన్‌వాడీలు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు. గురువారం అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని చేపట్టిన సమ్మెలో భాగంగా రెండవ రోజు కలెక్టరేట్ వరకు ప్రదర్శన చేశారు. ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ప్రదర్శన చేయడం జరిగింది. తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ), అధ్యక్షులు కే జమున అధ్యక్షతన చేపట్టిన సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంగన్వాడి ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని అన్నారుజ పెండింగ్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ నూతన విద్యా విధానం చట్టాన్ని రద్దు చేయాలని అన్నారు. ఐసిడిఎస్ కు కేంద్ర బడ్జెట్ లో నిధులు పెంచాలని, 2018 లో కేంద్ర ప్రభుత్వం పెంచిన టీచర్లకు 1500 ఆయాలకు 750, మినీ వర్కర్లకు 1250 రూపాయలు ఏరియర్స్ తో సహ తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయకుండా కాలయాపన చేస్తూన్నారని విమర్శించారు. సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడి ఉద్యోగులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల రూపాయలు హెల్పర్స్‌కు 3 లక్షల రూపాయలు ఇవ్వాలని అన్నారు. ఎన్ హెచ్ టి ఎస్ యాప్‌ను రద్దు చేసి ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ టీచర్లతో సమానంగా అంగన్వాడి ఉద్యోగులకి వేతనాలు ఇవ్వాలని కోరారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి, అంగన్వాడి యూనియన్ నాయకులు కానుకుంట్ల రమాదేవి, శోభా రాణి, స్వరూప, కిరీట భాగ్య లక్ష్మి ,సమ్మక్క, జి శోభా రాణి, రమాదేవి ,ఈ అరుణ, అన్నపూర్ణ, ఏ నిర్మల, మెరుగు విమల, ఉమాదేవి, ఎర్ర పద్మ తదితరులు పాల్గొన్నారు.

ములుగు : అంగన్వాడీ ల సమస్యలు పరిష్కరించాలని, సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని తెలంగాణ టీచర్స్, హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మార్చి 1,2,3 తేదీ ల్లో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె లో భాగంగా గురువారం కలెక్టర్ కార్యాలయం ముందు 48 గంటల ధర్నా, వంట వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎం పద్మ మాట్లాడుతూ రాష్ట్రంలో 70 వేల మంది అంగన్వాడీ ఉద్యోగులు పని చేస్తున్నారన్నారు. 40 సంవత్సరాలుగా పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. వారికి కనీస వేతనం,పెన్షన్,ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, చట్టబద్ధ సౌకర్యాలు ప్రభుత్వం నేటికీ కల్పించలేదన్నారు. మన రాష్ట్రంలో ఏ పథకాలు అమలు చేయట్లేదన్నారు పెండింగ్ ఇంటి అద్దెలు, గ్యాస్ బిల్లులు, డీఏ, టిఏలు వెంటనే చెల్లించాలనీ కోరారు. ప్రమాద బీమా రూ.50 లక్షలు చెల్లించాలన్నారు. ఆరోగ్య లక్ష్మీ మెనూ చార్జీలు ఒక్కరికి రూ.10 పెంచాలని అన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, అధ్యక్షులు ఎండి దావుద్, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె సరోజన, కె సమ్మక్క,పద్మ, భాగ్య, వెంకట రమణ, ప్రేమకుమారి, జమున, సరిత, సంధ్య, పార్వతి, రాధిక, వనమాల,సడాలు, విజయలక్ష్మి, లలిత,రేఖ, కవిత, నిర్మల, రమ తదితరులు పాల్గొన్నారు.

సవాల్‌కు ముందుకు రాని రేవంత్ రెడ్డి

బహిరంగ చర్చకు వస్తానని చెప్పిన సత్యనారాయణరావు ఎక్కడ ?

విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి

తాను విసిరిన సవాలకు రేవంత్ రెడ్డి ముందుకు రాలేదని కానీ బహిరంగ చర్చకు వస్తానని చెప్పిన సత్యనారాయణ రావు ఎక్కడ ఉన్నాడని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. భూపాలపల్లి వేదికగా కాంగ్రెస్ పార్టీ చీఫ్ రేవంత్ రెడ్డి ఫిబ్రవరి 28న హాత్ సే హాథ్ జోడోయాత్రలో పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై గురువారం భూపాలపల్లి అంబేడ్కర్ సెంటర్ లో బహిరంగ చర్చకు సవాల్ విసిరిన నేపథ్యంలో ఉదయం క్యాంప్ కార్యాలయం నుంచి ఆధారాలతో బయలుదేరిన ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతిని అడ్డుకొని పోలీసులు గండ్ర దంపతులను ఇద్దరిని ఉదయం హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ

అవినీతిని నిరూపిస్తామని ప్రగాల్భాలు పలికిన గండ్ర నారాయణరావు.. హనుమకొండ లో ఉండి పోలీసులు అరెస్టు చేశార అనడం హాస్యాస్పదమన్నారు. రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్ విసిరినప్పటికీ ఆయన జాడ ఎక్కడ కనిపియ్యలేదని ఏద్దేవా చేశారు.. రాజకీయంగా పలుకుబడి ఉన్న వారిని అనగదొక్కాలని కుట్రలో భాగంగా అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇచ్చిన మాట ప్రకారం తాను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోనే అందుబాటులో ఉన్నానని ఐదు నిమిషాల్లో అంబేద్కర్ సెంటర్ కు చేరుకుంటానని స్పష్టం చేశారు. మంత్రులు ఎమ్మెల్యేలపై విమర్శలు చేస్తున్న రేవంత్‌రెడ్డి సభకు అనుమతులు ఇచ్చే విషయంలో డీజీపీ ఆలోచించాల్సిన అవసరం ఉందని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణకు బీఆర్ఎస్ కార్యకర్తలు సహకరించాలని సూచించారు. రాబోయే రోజుల్లో మూడోసారి సత్యనారాయణకు పరాభవం తప్పదని స్పష్టం చేశారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా చూడాలని కార్యకర్తలకు సూచించారు. తాను కాంగ్రెస్ చీఫ్ రేవంత్‌ని బహిరంగ చర్చకు రావాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో రాలేని రేవంత్ ఇప్పటికైనా భాష పదజాలం మార్చుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పై, రాష్ట్ర మంత్రులపై,తాను పర్యటిస్తున్న ప్రాంతాల ఎమ్మెల్యేలపై చేస్తున్న నిరాధార వ్యాఖ్యలపై పోలిస్‌శాఖ చర్యలు తీసుకోవాలని కోరారు. రేవంత్ బహిరంగ సభలో మాట్లాడిన భూ కబ్జా అంశాలపై తాను ఎప్పటికైనా చర్చకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు.పోలీస్ శాఖ నిర్బంధంలో ఉన్న తమ ప్రజా ప్రతినిధులను,పార్టీ నాయకులని విడుదల చేయాలని కోరారు.

ఎమ్మెల్యే గండ్ర అవినీతి,అక్రమాలపై ఆధారాలతో సహా రెడీగా ఉన్నా..

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి భూకబ్జాలు అవినీతి, అక్రమాలను నిరూపించడానికి ఆధారాలతో సహా రెడీగా ఉన్నానని కాంగ్రెస్ నేత గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. గురువారం హనుమకొండ నుండి విలేకరులతో మాట్లాడుతూ.. హన్మకొండ లోని నక్కలగుట్టలో తన నివాసంలో భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ కు బయలుదేరడానికి రెడీగా ఉన్న తనను పోలీసులు హౌస్ అరెస్ట్ చేసిపెద్ద సంఖ్యలో పోలీసులు తన ఇంటిని చుట్టుముట్టారన్నారు. ఎమ్మెల్యే నిజాయితీపరుడని తేల్చుకోవడానికి బహిరంగ చర్చకు వస్తానని చెప్పి 144 సెక్షన్ ఎందుకు పెట్టించినట్టని ప్రశ్నించారు. ఎమ్మెల్యే బంధువైన ఎస్పీ సురేందర్‌రెడ్డితో ప్రెస్ మీట్ పెట్టి 144 సెక్షన్ పెట్టించావని ఆరోపించారు. పెట్రోల్ వైట్ కిరోసిన్ కలిపి జైలుకెళ్లిన చరిత్ర ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిదని, గిద్దెముత్తారంలో 400 ఎకరాల భూమిని పట్టా చేపించుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికీ తన సవాలు కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నారు. గండ్ర రమణారెడ్డి పేదల భూములను కొనుగోళ్ల మాటునచేజిక్కించుకున్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు ధరణి పేరుతో జరిగిన కుట్రలో పేదల భూములను అంటూ ప్రశ్నించారు. పోలీసుల చేత భూపాలపల్లి పట్టణంలో నిర్బంధ చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే గండ్ర భూకబ్జాలు అవినీతి, అక్రమాలు నిరూపించడానికి నేను సిద్ధం.నీ అవినీతిని నేను నిరూపించకపోతే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటానాని ప్రతి సవాలు విసిరారు. తాను నిరూపించకపోతే భూపాలపల్లి అంబేద్కర్ విగ్రహం ముందు ముక్కు నేలకు రాస్తా.. నీ అవినీతి నిరూపణ కు రాకుంటే..దమ్ముంటే రాజీనామా చేసి ఎన్నికకు రా..? నేను ఓడిపోతే శాశ్వతంగా రాజకీయ సన్యాసం తీసుకుంటా..అని సవాల్ విసిరారు. ఇప్పటికైనా తేదీ టైం ప్రకటించాలని డిమాండ్ చేశారు.



రామప్ప శిల్ప సంపద అద్భుతం

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మాణిక్‌రావు ఠాక్రే



నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లాలోని రామప్ప శిల్ప సంపద అద్భుతం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మాణిక్‌రావు ఠాక్రే అన్నారు. గురువారం ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన, యునిస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంలో రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాకతీయుల కళావైభవం కళ్ళకు కట్టినట్లు ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయమని, రేవంత్ రెడ్డి చేపట్టిన హత్ సే హాత్ యాత్ర విజయవంతం అవుతుందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివద్ధి సాధ్యం అన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క, ఏఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరి, మాజీ కేంద్ర మంత్రివర్యులు పోరిక బలరాం నాయక్, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, వేణుగోపాల్ శర్మ, మహబూబాద్ జిల్లా అధ్యక్షులు భారత్ చంద్రరెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నునావత్ రాధా, నెహ్రూ నాయక్ పాల్గొన్నారు.

మంచి నాయకున్ని కోల్పోయాం...

జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మంచి నాయకున్ని కోల్పోయామని, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లెల్ల కుమారస్వామి మృతి కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో నల్లెల్ల కుమారస్వామి ఇటీవలే మృతిచెందగా ఆయన చిత్ర పటానికి ఎమ్మెల్యే సీతక్కతో కలిసి గురువారం నివాళు లర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ములుగు పట్టణం చెందిన మాట్ల బ్రదర్స్, బాస్ ఫోటో స్టూడియో, కీర్తన ఫ్లెక్సీ సెంటర్ వారు రూపొందించిన నల్లెల కుమారస్వామి స్మృతి గీతాన్ని ఆవిష్కరించారు.

జాతీయస్థాయిలో వామపక్షాలతో పొత్తు

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి



నవతెలంగాణ-భీమదేవరపల్లి

జాతీయస్థాయిలో వామపక్షాలతో కాంగ్రెస్ పొత్తులు పెట్టుకుంటుందని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్ర స్వామిని ఆయన గురువారం దర్శించుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయిలో వామపక్షాలతో పొత్తులు ఉంటాయే తప్ప రాష్ట్రంలో ఉండవన్నారు. కెసిఆర్ టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చడం కేటీఆర్ ను ముఖ్యమంత్రిగా చేయడంలో భాగమేనని అన్నారు. కేసీఆర్ బైరాగి వేషంతో దేశ ప్రజలను మోసం చేయడానికి బీఆర్ఎస్ అంటూ తిరుగుతున్నారని ఆరోపించారు. కేసీఆర్‌కు ప్రజలు బై బై చెప్పే రోజులు వచ్చాయన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎంపీగా ఉన్న పొన్నం ప్రభాకర్ గళం విప్పి రాష్ట్రం ఆవశ్యకతను వివరించారని గుర్తు చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీని ఒప్పించి తెలంగాణ తీసుక వస్తే నేడు కేసీఆర్ దర్జాగా పదవులు అనుభవిస్తున్నారని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలనే ప్రస్తుత కెసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. ఆయనతోపాటు కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, స్థానిక నాయకులు ఉన్నారు.

లక్ష్మీ నరసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాలు ప్రారంభం



నవతెలంగాణ-రేగొండ

మండలంలోని సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కొడవటంచ జాతర బ్రహ్మోత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామివారిని డప్పు చప్పుళ్ల మధ్య గ్రామంలోని దేవాలయ మాఢ వీధుల గుండా ఊరేగించారు.మండలంలోని ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. దీంతో స్వామివారి బ్రహ్మోత్సవ జాతర కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. శేషవాహన సేవ పుట్ట బంగారు సేవ అంకురారోపణం ఆలయ అర్చకులు జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాదాడి అనిత కరుణాకర్ రెడ్డి ఆలయ ఈవో బిల్ల శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ పబ్బ శ్రీనివాస్, ఎంపీటీసీల పోరం జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి రవీందర్రావు ఆలయ డైరెక్టర్లు పోగు సుమన్ గండి తిరుపతి , ఆలయ సిబ్బంది రవీందర్ శ్రావణ్ సుధాకర్ ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన మత్స్య సొసైటీ ఎన్నికలు




నవతెలంగాణ - శాయంపేట

శాయంపేట మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం 9 గంటల నుండి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కాగా మందకోడిగా కొనసాగింది. మధ్యాహ్నం ఒంటిగంట వరకు గడువు సమయం కావడంతో చివరి అరగంట ముందు 300 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రానికి రాగా, ఎన్నికల రిటర్నింగ్ అధికారి విజయ భాస్కర్ రెడ్డి ఓటర్లకు టోకెన్లు అందజేసి రెండు గంటల వరకు ఓటింగ్ ప్రక్రియను కొనసాగించారు. సొసైటీలో 1166 మంది ఓటర్లు ఉండగా, 886 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓట్ల లెక్కింపులో 823 ఓట్లు చెల్లుబాటు కాగా, 63 ఓట్లు చేల్లనివిగా గుర్తించారు. ఈ ఎన్నికలను పరకాల ఏసిపి జె. శివ రామయ్య ఆధ్వర్యంలో పరకాల సబ్ డివిజన్ పోలీసులు బందోబస్తు మధ్య ప్రశాం తంగా ఎన్నికలను నిర్వహించారు. పెద్ద కోడెపాక సొసైటీలో 39 అభ్యర్థులు బరిలో నిలవగా గెలిచిన 9 మంది డైరెక్టర్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి విజయ భాస్కర్ రెడ్డి ప్రకటించారు. డైరెక్టర్లుగా గండి రాజమౌళి, ఐరబోయిన రాజు, కుక్కల తిరుపతి, ఐరబోయిన తిరుపతి, పల్లె బోయిన భాస్కర్, కుక్కల ఆనంద్, అన్నబోయిన శంకర్, పల్లెబోయిన సురేష్ కుమార్, మోరే నరేష్ ఎంపికైనట్లు ప్రకటించారు.

మోడల్ పాఠశాలల ప్రారంభోత్సవానికి సన్నద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ యస్ క్రిష్ణ ఆదిత్య



నవతెలంగాణ - ములుగు

మన ఊరు మన బడి కింద ఎంపిక చేసిన మోడల్ పాఠశాలల ప్రారంభోత్సవానికి సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సీసీ రోడ్ల నిర్మాణాలు, 10వ తరగతి పరీక్షలు, మన ఊరు మన బడి పనులపై డీఈఈలు, ఎంఈఓలు, ఏఈలతో మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపిక చేయబడిన మన ఊరు మన బడి పాఠశాలలో జరుగుతున్న పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నెలలో ప్రారంభించేందుకు సన్నద్ధం చేయాలని అన్నారు. పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. పాఠశాల సుందరీకరణ పనులు, పచ్చదనం పెరిగేలా మొక్కలు నాటి గ్రీనరీ పెంచాలని, పాఠశాల పేరుతో బోర్డు చేయాలని, పాఠశాలలకు మంచి లుక్ వచ్చే విధంగా తయారు చేయాలని ఆదేశించారు. ఎంఈఓలు రోజు ఒక పాఠశాల చొప్పున విజిట్ చేస్తూ అన్ని పాఠశాలల్లో పనులు త్వరగా పూర్తి అయ్యేలా పర్యవేక్షించాలన్నారు. 10వ తరగతి పరీక్షల ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా బోధన ఉండాలని అన్నారు. ఆ దిశగా ఉపాధ్యాయులు పకడ్బందీ చర్యలు తీసుకునే విధంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లాలో పూర్తి చేసిన సీసీ రోడ్ల యుసీలు పూర్తి చేసి ఎఫ్టిఓ జెనరేట్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఈఓ పానిని, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ హేమలత, ఈ ఈనరేందర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేష్, డీఎస్ఓ జయదేవ్, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు ఎక్కువగా జరగాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




నవతెలంగాణ-సుబేదారి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు ఎక్కువగా జరగాలని,ప్రైవేటు ఆసుపత్రుల్లో సి సెక్షన్లు తగ్గేలా చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లాలోని ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును డీఎంహెచ్‌ఓ, ప్రోగ్రాం అధికారులతో కలెక్టరేట్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమం అమలును సమీక్షించి క్యాంపులకు ఆశాలు, మెప్మాలు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు 18 సంవత్సరాల పైబడిన వారందరినీ పరీక్షలకు వచ్చేలా చూడాలన్నారు. జిల్లాలో మాతా శిశు సేవలను సమీక్షిస్తూ గర్భిణీలను మూడు నెలల లోపే రిజిస్ట్రేషన్ విధిగా చేయించేలా చూడాలని అన్నారు. సి సెక్షన్ డెలివరీల ఆడిట్ నిర్వహిస్తూ సాధారణ ప్రసవాలు ఎక్కువగా జరిగేలా చూడాలన్నారు. టీబీ నియంత్రణలో భాగంగా ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో టీబీ చికిత్స తీసుకునే వారందరికీ నిశ్చయపోషయన్ ద్వారా చికిత్స పూర్తి అయ్యేవరకు నెలకు రూ.500 చొప్పున అందించాలన్నారు. పిల్లలకు 100 శాతం వ్యాధి నిరోధక టీకాలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌ఓ బి. సాంబశివరావు, అడిషనల్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ మదన్మోహన్‌రావు, డిప్యూటీ డీహెంచ్‌ఓ యాకుబ్ పాషా, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఉమా శ్రీ, డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ హిమబిందు, డాక్టర్ రవి కుమార్, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి, స్టాటిస్టికల్ ఆఫీసర్ ప్రసన్న కుమార్, ఆప్తాల్మిక అధికారి రవీందర్ రెడ్డి, డిపిఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలోని ఎల్కేశ్వరం గ్రామపంచాయతీ రికార్డులను గురువారం ఎంపీడీవో ఎం శంకర్ నాయక్ తనిఖీ చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న వివిధ పనుల రికార్డులు సక్రమంగా ఉండాలని అన్నారు. ఏ పని ఎప్పుడు జరిగింది అనే వివరాలు తప్పనిసరిగా ఉండేలా చూడాలని గ్రామ కార్యదర్శిని ఆదేశించారు ఆయన వెంట గ్రామ కార్యదర్శి బి సుజన, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

విద్యుత్ ఉద్యోగుల నిరసన @ 7వరోజు

నవతెలంగాణ-గణపురం

విద్యుత్ ఉద్యోగులకు పీఆర్సీ ఇవ్వాలని కేటీపీపీ ముందు చేస్తున్న సమ్మె గురువారం నాటికి ఏడవ రోజుకు చేరుకుంది. తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుతో కేటీపిపి పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పోరాటాలను విస్తృతం చేశారు. నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఏడాది గడుస్తున్నా ఇంకా పీఆర్సీ ప్రకటించకపోవడంతో ఉద్యోగులలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందన్నారు. ఇప్పటికైనా వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని లేదంటే నిరసన కార్యక్రమాలు మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.



బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల

ముందస్తు అరెస్టులు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల బీఆర్ఎస్ నాయకులను గురువారం అరెస్టు చేసి రేగొండ పోలీస్ స్టేషన్ కు తరలించారు. భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ లో బహిరంగ చర్చకు సిద్ధమై వెళ్తున్న గణపురం బీఆర్ఎస్ నాయకులను తెల్లవారుజామున ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పొలుసాని లక్ష్మీనరసింహారావు, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి. సర్పంచులు నడిపల్లి మధుసూదన్ రావు, పొట్ల నగేష్, ఎంపిటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, ప సర్పంచ్ పోతార్ల అశోక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు గుర్రం తిరుపతిగౌడ్, నాయకులు మోతే కరుణాకర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

గణపురం : మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులను గణపురం పోలీసులు గురువారం అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణరావు అంబేద్కర్ సెంటర్ ప్రాంతంలో బహిరంగ చర్చకు సిద్ధమని చేసిన సవాల్ ప్రతి సవాల్ కు వెళుతున్న క్రమంలో పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. అరెస్ట్ అయిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్, వైస్ ఎంపీపీ అశోక్ నాయకులు దూడపాక శంకర్, ముత్యాల రాజయ్య, కష్ణ, చోటేమియా, తదితరులు ఉన్నారు.

చిట్యాల: బీఆర్ఎస్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గం ఇన్చార్జి గండ్ర సత్యనారాయణరావు పరస్పర బహిరంగ సవాళ్ల నేపద్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం ఎస్సై కష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో చిట్యాల, టేకుమట్ల మండలంలోని బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలను అరస్ట్ చేసి స్టేషన్ తరలించారు. మండలాలలోని కాంగ్రెస్ బీఆర్ఎస్ ముఖ్య నాయకులను ఎలాంటి గొడవలు అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు అరెస్టులు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఉదయం 5 గంటల నుండి టిఆర్ఎస్ నాయకులు జెడ్పిటిసి గొర్రె సాగర్, మండల అధ్యక్షులు ఆరెపల్లి మల్లయ్య పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, వీరారెడ్డి 50 మంది నాయకులు చిట్యాల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కాంగ్రెస్ నాయకులు మధు వంశీకష్ణ, చిలుకల రాజ కొమురు ఎంపీటీసీ దొబ్బెట అనిల్, కాంగ్రెస్ నాయకులు మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో అక్కడక్కడ కాంగ్రెస్ కార్యకర్తలు గండ్ర వెంకట రమణారెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కొన్నిచోట్ల పోలీసులు అడ్డుకొని ఆందోళనకారులని చెదరగొట్టారు.

రేగొండ : మండలంలోని కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులను గురువారం రేగొండ పోలీసులు అరెస్టు చేశారు. ఎమ్మెల్యే గండ వెంకటరమణ రెడ్డి ,కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు బహిరంగ చర్చ నేపథ్యంలో ఎస్పీ సురేందర్ రెడ్డి నియోజకవర్గంలో 144 సెక్షన్ విధించడంతో ముందస్తుగా ఎస్సై శ్రీకాంత్ రెడ్డి సిబ్బందితో మండలంలోని కాంగ్రెస్, బి ఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. కాంగ్రెస్ నాయకులను గణపురం పోలీస్ స్టేషన్కు తరలించారు. గణపురం రేగొండ బీఆర్ఎస్ నాయకులను రేగొండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



గిరిజన దేవాలయాలను అభివృద్ధి చేయాలి

- బీసీ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ బట్టా మురళీకష్ణ

నవతెలంగాణ-మంగపేట

ఏజన్సీలో ఆదివాసీ సంప్రదాయాలతో నిర్వహించే దేవాలయాలు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ బట్టా మురళీకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని రాజుపేట (లక్ష్మీనర్సాపురం)శ్రీనాగులమ్మ దేవాలయాన్ని ఆయన దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన పూజారి బాడిశ నాగ రమేష్, వడ్డెలు ఆదివాసీల సంస్కతితో ఆయనకు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ ఆదివాసీల గూడాల్లో కొలువైన గిరిజన జాతరలను నిర్వహించడం ఆనవాయితీ అన్నారు. వాటిని ప్రభుత్వం గుర్తించి నిధులు కేటాయించాలని అన్నారు. ఈ సందర్భంగా శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు బాడీశ నాగ రమేష్ బట్ట మురళి క్రిష్ణ బృందాన్ని సన్మానించారు. ఈనెల 7నుండి11 వరకు జరిగే జాతరకు రావాలని ఆహ్వానించారు. అనంతరం మండల కేంద్రంలోని గంగపుత్ర భవనంలో జరిగిన సమావేశంలో ములుగు జిల్లా కన్వీనర్‌గా ఎన్నికైన బట్ట మురళీక్రిష్ణను బీసీ సంఘాల నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో మంచర్ల నాగేశ్వర్‌రావు మాటూరి ఏడుకొండలు, గుండారపు రమేష్, పోనగంటి నాగేశ్వర్ రావు, రమేష్, మాటూరి రమేష్, రాజు, రాంబాబు, సందీప్, మహేష్, సుధీర్, మనోజ్ పాల్గొన్నారు .

'నాయి బ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలి'

నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్రంలో ఉన్న నాయి బ్రహ్మణుల సమస్యలు పరిష్కరించాలని నాయీ బ్రాహ్మణులు కోరారు. గురువారం జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేసి వారు మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో సెలూన్ షాపులు బంద్ పెట్టి ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించి, సకల జనుల సమ్మెకు పూర్తి మద్దతుగా నిలిచామన్నారు. స్వరాష్ట్రంలో నాయి బ్రాహ్మణులకు ఒక ఎమ్మెల్సీ ఇస్తానని, దేవాలయ శాఖ కళ్యాణ ఘటనలో తలనీలాలు తీస్తున్న నాయి బ్రాహ్మణులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని చెప్పి మోసగించారన్నారు. మూడు రోజుల్లో జీవో విడుదల చేస్తామని హామీచ్చినట్లుగా వాపోయారు. ప్రభుత్వం 30వేల మోడరన్ సెలూన్ పెట్టిస్తుందని హామీ ఇచ్చి విస్మరించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో నాయి బ్రాహ్మణ ఫెడరేషన్లకు రూ.250 కోట్లు మంజూరు చేస్తామని, హైదరాబాదులో నాయి బ్రాహ్మణులకు యువతకు బ్యూటీ పార్లర్ ట్రైనింగ్ ఇచ్చి 2017 -18 సంవత్సరాల్లో 2000 మంది ట్రెనింగ్ చేసిన వారికి రూ.5 లక్షల నుండి రూ.10 లక్షల వరకు 100శాతం సబ్సిడీ తో ఇస్తామని హామీ ఇచ్చినా ఆచరణకు నోచుకోలేదన్నారు. ఇప్పటికైనా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో నాయిబ్రహ్మణ కమ్యూనిటీ భవనం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు విజయ గిరి సమ్మయ్యకొండయ్య, పాల్గొన్నారు.

పుట్ట లికగమ్మ ట్రస్ట్... మధ్యాహ్న భోజనం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పుట్ట లికగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యాన్నదాన సత్రంగా మధ్యాహ్న భోజన కార్యక్రమంగా కొనసాగుతోందని తాడిచెర్ల పీఏసిఎస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు అన్నారు. గురువారం స్థానిక సర్పంచ్ సుంకరి సత్యనారాయణ, రావుల కల్పన మొగిలి లతో కలిసి కళాశాలలో మధ్యాహ్న బోజన కార్యక్రమాన్ని పరిశీలించారు. విద్యార్థులు ఖాళీ కడుపుతో ఉండవద్దని, ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనం నిర్విరామంగా కొనసాగుతూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి, కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్ బండి రాజయ్య, మండల ప్రధాన కార్యదర్శి భుడిద మల్లేష్, సింగిల్ విండో డైరెక్టర్ మల్కా రాజేశ్వర్ రావు, కామ బాపు పాల్గొన్నారు.

మహబూబాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లలో అక్రమ బిల్లులు

- రికవరీకి లోకాయుక్త ఆదేశం
- 10 మండలాల లబ్దిదారుల నుండి రికవరీకి 'రెవెన్యూ' కసరత్తు

వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి/నెల్లికుదురు

మహబూబాబాద్ జిల్లాలో గతంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయి. ఈ మేరకు ఇండ్లను నిర్మించకుండా బిల్లులు తీసుకున్న వారిని, అధికంగా బిల్లులను తీసుకున్న వారిని గుర్తించి వారి నుండి తీసుకున్న బిల్లులను వసూలు చేయాల్సిందిగా లోకాయుక్త జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లాలోని 10 మండలాల రెవెన్యూ తహశీల్దార్‌లకు ఈ మేరకు లబ్దిదారుల నుండి వసూలు చేయాల్సిందిగా ఆదేశాలిచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించకుండానే బిల్లులను అక్రమంగా డ్రా చేశారు. నెల్లికుదురు మండలంలోనే 408 మంది లబ్దిదారుల నుండి రూ.63 లక్షలను రికవరీ చేయాల్సి వుంది. ఇదే తరహాలో మహబూబాబాద్, కేసముద్రం, గూడూరు, డోర్నకల్, కురవి, కొత్తగూడ, తొర్రూరు, మరిపెడ, నర్సింహుల పేట మండలాలలో అక్రమంగా బిల్లులు ఎత్తుకున్న లబ్దిదారుల నుండి ఈ మేరకు రికవరీ చేయనున్నారు. పలు మండలాల అక్రమార్కుల గుర్తింపుకు కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం. రికవరీ చేసి వెంటనే నివేదికను లోకాయుక్తకు సమర్పించాలని ఆదేశాలుండడంతో రెవెన్యూ అధికారులు ఈ మేరకు వసూలుకు రంగం సిద్ధం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో చోటు చేసుకున్న అక్రమాలపై లోకాయుక్త విచారణ చేసి మహబూబాబాద్ జిల్లాలోని 10 మండలాల్లో అక్రమంగా బిల్లులను తీసుకున్న లబ్దిదారులను గుర్తించింది. వారి నుండి వెంటనే రెవెన్యూ రికవరీ ఆక్ట్ 1864 ప్రకారం 6 శాతం వడ్డీతో వసూలు చేయాలని జిల్లా కలెక్టర్‌ను లోకాయుక్త ఆదేశించింది. ఈ మేరకు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ మహబూబాబాద్, కేసముద్రం, గూడూరు, డోర్నకల్, కురవి, కొత్తగూడ, తొర్రూరు, మరిపెడ, నర్సింహులపేట, నెల్లికుదురు మండలాల తహశీల్దార్‌లకు లబ్దిదారుల జాబితాలను పంపి వెంటనే రివకరీ చేసి నివేదికను సమర్పించాల్సిందిగా ఆదేశించారు. ఈ మేరకు రెవెన్యూ రికవరీ ఆక్ట్ కింద లబ్దిదారుల నుండి రికవరీ చేయడానికి రెవెన్యూ యంత్రాంగం సమాయత్తమవుతుంది.



రికవరీకి లోకాయుక్త ఆదేశం

ఇందిరమ్మ ఇండ్ల పథకం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2006లో ప్రారంభమైంది. మూడు దశలలో ఇండ్ల నిర్మాణం చేపట్టారు. ఈ ఇండ్ల నిర్మాణంలో అక్రమాలు జరిగాయని సర్వత్రా ఆరోపణలు వచ్చాయి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఇండ్లను నిర్మించకుండానే బిల్లులు ఎత్తుకోవడం, పాత ఇండ్లకు బిల్లులు ఎత్తుకోవడం, ఇండ నిర్మాణం పూర్తి కాకున్నా వివిద దశల్లో వున్న ఇండ్లను పూర్తి చేసినట్లు చూపించి బిల్లులు కాజేశారు. ఈ విషయమై లోకాయుక్త 1716/ 2010/బి1 నవంబర్ 7, 2022న అందని ఫిర్యాదు మేరకు సుమోటోగా కేసును స్వీకరించి విచారణ జరిపి బిల్లులను అక్రమంగా కాజేశారని నిర్ధారించింది. కేసును సమగ్రంగా విచారించి హన్మకొండ జిల్లా కలెక్టర్‌ను లబ్దిదారుల నుండి కాజేసిన బిల్లులను రికవరీ చేయాలని ఆదేశించింది. జిల్లాల పునర్విభజన నేపథ్యంలో లోకాయుక్త సూచించిన మండలాలన్నీ మహబూబాబాద్ జిల్లాలో వుండడంతో హన్మకొండ జిల్లా కలెక్టర్ లోకాయుక్త ఆదేశాలను మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌కు పంపారు. ఈ మేరకు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవోలతోపాటు మహబూబాబాద్, కేసముద్రం, గూడూరు, డోర్నకల్, కురవి, కొత్తగూడ, తొర్రూరు, మరిపెడ, నర్సింహులపేట, నెల్లికుదురు మండలాల తహశీల్దార్‌లకు వెంటనే రికవరీ చేయాలని ఆదేశాలిచ్చారు.

నెల్లికుదురులో రూ.69 లక్షలు..

నెల్లికుదురు మండలంలో రాజుకొత్తపల్లి, మునగలవీడు, బంజర, బ్రాహ్మణకొత్తపల్లి, మదనతుర్తి గ్రామాల్లో 408 మంది లబ్దిదారులు ఇందిరమ్మ బిల్లులను అక్రమంగా కాజేశారని గుర్తించారు. వీరి నుండి రూ.69 లక్షలు రికవరీ చేయడానికి తహశీల్దార్ కార్యాలయం అధికారులు, సిబ్బంది సన్నద్ధమవుతున్నారు. పాత ఇండ్లను ఇందిరమ్మ ఇండ్లుగా చూపించి అక్రమంగా బిల్లులు ఎత్తుకున్నారు. ఇండ్ల నిర్మాణం ప్రారంభించకున్నా, వివిధ దశల్లో ఆగిపోయినా ఆ ఇండ్లు పూర్తయినట్లు చూపించి డబ్బులు ఎత్తుకున్నారు. కలెక్టర్ ఈ మేరకు ఏయే లబ్దిదారుడు ఆన్‌లైన్‌లో ఇంటి నిర్మాణం ఏ దశలో వున్నట్లు పేర్కొన్నారు, క్షేత్రస్థాయిలో ఇంటినిర్మాణం ఎలా వుంది, ఎంత బిల్లు డ్రా చేశాడు, పాత ఇల్లా, ఇంటి నిర్మాణం పరిస్థితి ఎలా వుంటే ఎలా వుందని పేర్కొని అక్రమంగా బిల్లులు కాజేశారో నివేదికలో స్పష్టంగా వుంది. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేయకుండానే బారీగా ప్రజా సొమ్మును కాజేశారు.

అక్రమార్కుల గుర్తింపునకు కసరత్తు

జిల్లాలో 16 మండలాలుండగా, ఇందులో 10 మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అక్రమార్కులు అక్రమంగా బిల్లులు ఎత్తుకున్నట్లు స్పష్టమైంది. నెల్లికుదురు మండలంలో ఇప్పటికే 408 మంది అక్రమార్కులను గుర్తించి రూ.63 లక్షల రికవరీకి ఆదేశాలు జారీచేయగా, మరికొన్ని మండలాల్లో అక్రమార్కుల జాబితాల రూపకల్పనకు హౌజింగ్, రెవెన్యూ అధికారులు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తుంది.

విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించాలి

- రాష్ట పరిశీలన బృందం లీడర్ మనోహరచారి

నవతెలంగాణ-గణపురం



విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించాలని రాష్ట్ర పరిశీలన బృందం లీడర్ మనోహరచారి అన్నారు. గురువారం మండలంలోని చెల్పూర్ జడ్పీఎస్ఎస్ పాఠశాల, మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను మనోహర చారితో పాటు టీం సభ్యులు శ్రీనివాసచారి చంద్రం కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి ప్రత్యేక తరగతుల నిర్వహణ తొలి మెట్టు కార్యక్రమాల అమలును పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట -ముచ్చటిస్తూ విద్యార్థుల సామర్ధ్యాలను పరిశీలించారు. ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరై విజయవంతంగా పరీక్షలు రాయాలన్నారు. మీరందరూ ఉత్తీర్ణత సాధించడానికి విద్యాశాఖ కృషి చేస్తుందని తల్లిదండ్రులు తోడ్పాటు అందించాలన్నారు. మంచి గ్రేడ్ సాధించడానికి రాష్ట్ర ఎస్సిఆర్టి అభ్యాస దీపికలను పంపిణీ చేసిందన్నారు. రికార్డులు, విద్యార్థుల ప్రశ్న జవాబుల పత్రాలు పరిశీలిస్తూ ఉపాధ్యాయులకు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో. ఎంఈఓ సురేందర్ డిసిఇబీ అసిస్టెంట్ కార్యదర్శి శనగరపు భద్రయ్య, ప్రిన్సిపాల్ సుమన్ నోడల్ అధికారి ఉప్పలయ్య పాల్గొన్నారు.

ఐరన్ సమృద్ధిగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలి

- డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య

నవతెలంగాణ- ములుగు



కిషోర బాలికలు ఐరన్ సమృద్ధిగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలని డీఎంహెచ్ఓ డాక్టర్ అల్లెం అప్పయ్య అన్నారు. కేర్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిశోర బాలికల ఆరోగ్యం, పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం డీఎంహెచ్ఓ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. సంబంధిత ప్రత్యేక సంచికను అప్పయ్య ఆవిష్కరించి మాట్లాడారు. రక్తహీనత, ఐరన్ లోపానికి గురికాకూడదని అన్నారు. నులిపురుగులను దరిచేరినివ్వకుండా వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పారిశుధ్యం పాటించాలన్నారు. కేరిండియా ఫౌండేషన్ రూపొందించిన ఈ సంచిక ఉపయగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కేర్ ఇండియా సిబ్బంది డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ విజయ్, రూప్సింగ్, కళ్యాణి, రమాదేవి, సాయి ప్రియ, డిఎంహెచ్ఓ కార్యాలయ సిబ్బంది డెమో తిరుపతయ్య, సిహెచ్ఓ దుర్గారావు ,సంపత్ రావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని కొయ్యూర్ గ్రామంలో ప్రధాన కూడలి వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 85వ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు,పండ్లు పేదలకు పంచారు. అనంతరం శ్రీపాదరావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగు రేఖల్ని నింపి సమానత్వానికి జీవం పోసిన మహనీయుడు శ్రీపాదరావుని కొనియాడారు. మంథని మారుమూల ప్రాంతంలో అనేక అభివృద్ధి పనులు చేసి ప్రపంచస్థాయి గుర్తింపు తెచ్చిన మహానుబావుడన్నారు. ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు, జెడ్పీటీసీ అయిత కోమల రాజిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ కొండ రాజమ్మ, సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య,వొన్న తిరుపతి రావు,రమేష్ రెడ్డి, సంగ్గెం రమేష్, సర్పంచ్‌లు శనిగరం రమేష్, జనగామ బాపు, ఎంపీటీసీలు నాగరాని లక్ష్మీ నారాయణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మత్సశాఖ కార్యదర్శి జంగిడి శ్రీనివాస్, ఎస్సి సెల్ భూపాలపల్లి అధ్యక్షుడు దండు రమేష్, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు రాజ సమ్మయ్య, పాల్గొన్నారు.

మహదేవపూర్ : మహదేవపూర్ మండల కేంద్రంలో దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్, జెడ్పీటీసీ అరుణ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కట్కం అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు పిట్టల చంద్రమౌళి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వామన్ రావు, రామ్ మోహన్ రావు,హబీబ్ ఖాన్, చెన్నూరి వెంకటయ్య, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కాటారం : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను కాటారం మండల కేంద్రం లో ఘనంగా నిర్వహించారు. చింతకాని క్రాస్ రోడ్‌లో గల శ్రీపాద రావు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం, కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేచారు. శ్రీపాదరావు ఆశయాలను కొనసాగిస్తామన్నారు. ఎంపీపీ పంతగాని సమ్మయ్య, పార్టీ అధ్యక్షుడు వేముల ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళా మండలం అధ్యక్షురాలు ఎంపిటిసి జాడి మహేశ్వరి రమేష్, ఎంపీటీసీ రవీందర్ రావు, మాజీ జెడ్పిటిసి ఆంగోత్ సుగుణ, డిసిసి ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రమేష్ రెడ్డి, యూత్ మండల్ అధ్యక్షులు చీమల సందీప్, చీమల రాజు, కడారి విక్రమ్, మండల అధికార ప్రతినిధి కొట్టే శ్రీహరి పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు పట్ల ఐజేయూ హర్షం

నవతెలంగాణ-మల్హర్‌రావు

దేశంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులను అకారణంగా దూషించిన, దాడిచేసిన రూ.50వేలు జరిమానా, లేదా 5సంవత్సరాల పాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందని సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడంపై మండల టియుడబ్ల్యూజె (ఐజేయు) సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేసి, సుప్రీంకోర్టుకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా ఐజేయూ కోశాధికారి చింతల కుమార్ యాదవ్, మండల అధ్యక్షుడు ముడుతనపల్లి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి శనిగల లక్ష్మన్, ఉపాధ్యక్షుడు బుర్ర సుధాకర్, కోశాధికారి ఉట్ల శ్రావణ్, కార్యదర్శి రాగం కుమార్,చొప్పరి రాజు, మల్కా కార్తీక్ రావు,వినయ్ పాల్గొన్నారు.



ఉపాధి హామీపై అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల కేంద్రంలో మండల పరిషత్తు కార్యాలయంలో గురువారం ఉపాధి హామీపై వారంత సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాణిబాయ్ మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయ తీలో ఉపాధిహామీకులకు వంద రోజులు పని దినాలు కల్పించాలని అన్నారు. ఆధార్ కార్డునమోదు చేసుకోవాలని, పని అడిగిన కూలీలకు వెంటనే పని కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్‌ను గ్రామ కార్యదర్శులను ఆదేశించారు. కార్యక్రమంలోఎంపీడీవో ఏం శంకర్‌నాయక్, ఉపాధి హామీ ఏపీఓ రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

నోట్ బుక్స్,పెన్నులు అందజేత

నవతెలంగాణ-మల్హర్ రావు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్, స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 86వ జయంతోత్సవాల్లో భాగంగా మండలంలోని వల్లేంకుంట ఎంపిటిసి ఏనుగు నాగరాని లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో కొండంపేట, వల్లేంకుంట, కొయ్యూర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పెన్నులు,పెన్సిల్స్, నోట్ బుక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వల్లేంకుంట సర్పంచ్ శనిగరపు రమేష్, కొయ్యూర్ ఉపసర్పంచ్ మమత, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అయిత రాజిరెడ్డి, రాజేశ్వర్ రావు, రవి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని మైలారం-బాగిర్తిపేట గ్రామాల మధ్య గురువారం ట్రాక్టర్‌కు లారీ ఢీకొనగా అతివేగంగా వచ్చిన కారు ట్రాక్టర్ ఢీకొట్టడంతో మూడు వాహనాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరికీ స్వల్ప గాయాలు కాగా వారిని పరకాల లోని ప్రవేట్ ఆసుపత్రికి తరలించారు. వివరాల ప్రకారం భూపాలపల్లి నుండి పరకాలకు వెళ్తున్న లారీని ట్రాక్టర్ ఢీ కొట్టింది. అప్పటికే అతివేగంగా వచ్చిన కారు అదుపుతప్పి ట్రాక్టర్ ఢీ కొట్టడంతో కారులో ఉన్న ఇద్దరికీ గాయాలయ్యాయి. వారిని పరకాల ఆస్పత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో ఎన్ఆర్ ఈజీఎస్ నిధులతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను గురువారం సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య పాల్గొని ప్రారంభించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి సహకారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి సైడ్ కాలువల నిర్మాణం, సీసీ రోడ్లు, గ్రావెల్ రోడ్ల నిర్మాణం చేపడ తామన్నారు. ఎంపిటిసి బత్తిని రజనీ సత్యనారాయణ, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

'మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి'

నవతెలంగాణ-మల్హర్‌రావు




మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని వైస్ ఎంపీపీ బడితేల స్వరూపరాజయ్య ఆకాంక్షించారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండలంలో రుద్రారం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అంగన్ వాడీ సూపర్‌వైజర్ సరస్వతి ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ స్వశక్తి సంఘం జిల్లా కోఆర్డినేటర్ అనూష, అంగన్ వాడి మహదేవపూర్ సీడీపీఓ రాధిక మాట్లాడారు. మహిళల పట్ల లింగ వివక్ష తగదన్నారు. మహిళలపై జరిగే హింసలను అరికట్టాలని పిలుపునిచ్చారు. మహిళల హక్కులను తెలుసుకొని వినియోగించుకోవాలన్నారు. ఆపద సమయంలో 181, 100,1098,1056టోల్ ప్రి నెంబర్లకు ఫోన్ చేయాలన్నారు. అనంతరం చిన్నారులతో నత్యాలు, పాటలు పలువురుని అలరించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

విద్యార్థులకు అండగా ఉపాధ్యాయులు

నవతెలంగాణ-కాజీపేట

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా ఉపాధ్యాయులు నిలుస్తున్నారని కాజీపేట మండల విద్యాశాఖ అధికారి రాంకిషన్ రాజు అన్నారు. 63వ డివిజన్ పరిధి విద్యానగర్లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు షూ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రామ్ కిషన్ రాజు హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయడం స్ఫూర్తిదాయకమన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు దాతల సహకారంతో విద్యార్థులకు షూ అందించడం అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాల అధ్యాపక బృందం ఆయనను సన్మానించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయులు సుధాకర్,స్థానిక కార్పొరేటర్ విజయశ్రీ రజాలి, ప్రధానోపాధ్యాయులు జి నెహ్రూ, ఎస్ఎంఎం స్వామి, ఎస్ఎంసి చైర్మన్ రమాదేవి, ఉపాధ్యాయులు విద్యావతి, రామకష్ణ, తదితరులు పాల్గొన్నారు.



పల్లెలను పరిశుభ్రంగా ఉంచాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

పల్లెలు పరిశుభ్రంగా ఉంచాలని ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ నరసింహ మూర్తి ఆధ్వర్యంలో రెండోవిడత స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) కార్యక్రమంలో భాగంగా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు,మండల స్థాయి ప్రజాప్రతినిధులు, ఉపాధి సిబ్బంది, మల్టీ పర్పస్ వర్కర్లు,గ్రామ సమైక్యలకు మూడు రోజుల శిక్షణ తరగతులు ప్రారంబించారు. ఈ సందర్భంగా జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ జిల్లా కోఆర్డినేటర్ మంద వెంకటేష్, ఎంపీపీ మాట్లాడారు. గ్రామాన్ని బహిరంగ మలవిసర్జన రహితంగా తీర్చిదిద్దాలన్నారు. పారిశుధ్య ప్రణాళికలు తయారు చేస్తూ పల్లెలు అద్దంలా మెరిసెలా చూడాలన్నారు. పారిశుద్ధ్య ప్రణాళికలపై క్షేత సందర్శన, రేట్రోఫిట్టింగ్ టాయిలెట్, సోక్ పిట్, కిచెన్ గార్డెన్ నిర్మాణంపై ప్రత్యక్ష క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి అయిత కోమల రాజిరెడ్డి, శానిటేషన్ అధికారి భాస్కర్ రెడ్డి, సర్పంచ్ లు,పంచాయతీ కార్యదర్శులు, ఉపాది,ఐకెపి,విఓఏ సిబ్బంది పాల్గొన్నారు.



మెట్టుగుట్ట దేవాలయ హుండీల లెక్కింపు

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలం మడికొండలని మెట్టుగుట్టపై దక్షిణ కాశీ హరిహర క్షేత్రంగా విరజిల్లుతున్న శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి సీతారామచంద్రస్వామి దేవ స్థానంలో గురువారం దేవాలయాల కుండీల లెక్కింపు కార్యక్రమాన్ని దేవాదాయ ధర్మాదాయశాఖ మహబూబాబాద్ విభాగం అధికారిని ఎస్ కవిత పరిశీలకుల పర్యవేక్షణలో లెక్కించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి శేషు భారతి మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అనంతరం దేవాలయాల హుండీలను లెక్కించగా శివాలయం 255291, రామాలయం 38078, టికెట్లు ద్వారా 530802 సమకూరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దువ్వ నవీన్, అర్చకులు రాగిచెడు అభిలాష శర్మ, విష్ణువర్ధనాచార్యులు, సత్యనారాయణ శర్మ ధర్మకర్తలు కుమారస్వామి, భూపాల్ రెడ్డి, సంధ్యారాణి, రాజు, ప్రభాకర్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.




ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి పాటించాలి

- ధర్మసాగర్ సీఐ ఒంటేరు రమేష్

నవతెలంగాణ-ధర్మసాగర్

ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, లేదంటే కఠిన చర్యలు ఉంటాయని ధర్మసాగర్ సీఐ ఒంటేరు రమేష్ అన్నారు. గురువారం మండలంలోని తాటికాయల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆదర్శ ఆటో యూనియన్ బోర్డును సీఐ ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆటోలకు టాప్ నెంబర్లు కేటాయించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ఆటోలో ప్యాసింజర్లను ఎక్కించుకోవద్దని, మద్యం సేవించి వాహనాలు నడుపరాదని హెచ్చరించారు. డ్రైవర్లు డ్రైవింగ్ లైసెను తో పాటు,బండి కాగితాలు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ ఆటో యూనియన్ అధ్యక్షులు కనుకటి రవీందర్,ఉపాధ్యక్షులు పెసరు రమేష్ ,ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజు, నారాజాయింట్ సెక్రటరీ పెసరు యాదగిరి , కోశాధికారి కమాలొద్దీన్,డ్రైవర్లు శంకర్, రజిని కుమార్ ,అనిల్, తదితరులు పాల్గొన్నారు.





దొంతి నివాసానికి ఠాక్రే



నవతెలంగాణ-పర్వతగిరి

ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరిలు గురువారం హన్మకొండలోని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా మాధవ రెడ్డి వారిని శాలువాతో సత్కరించి సాదర పూర్వకంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, మాజీ కేంద్రమంత్రి వర్యులు పోరిక బలరాం నాయక్, వరంగల్ మాజీ పార్లమెంట్ సభ్యులు సిరిసిల్ల రాజయ్య, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వరద రాజేశ్వరరావు, వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

వాగ్దేవిలో టెక్నో క్రాఫ్ట్-23 ప్రారంభం



నవతెలంగాణ-సంగెం

బొల్లికుంటలోని వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజీలో మార్చ్ 2వ తేదీ నుండి 4వ తేదీ వరకు నిర్వహించే జాతీయస్థాయి టెక్నోకల్చరల్ స్టూడెంట్ ఈవెంట్ "టెక్నో క్రాఫ్ట్-23" కార్యక్రమాన్నికళాశాల వైస్-ప్రిన్సిపాల్ డాక్టర్ తిరుపతి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ వేదిక విద్యార్థులలో దాగిఉన్న సాంకేతిక నైపుణ్యాలను వెలుపర్చటాడానికి ఒక మంచి వేదిక అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రకాష్, వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసాద్ రావు,డీన్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ శశిధర్, కన్వీనర్ డాక్టర్ శ్రీనివాసులు, కో-కన్వీనర్లు సలీమ్, సంతోష్, కో-ఆర్డినేటర్స్ డాక్టర్ శ్రవణ్, డాక్టర్ మురళి, విజయ్, వేణు గోపాల్, రియాజ్, సతీష్, శ్వేత, జరీనా బేగం, డా.అజయ్ వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలని నిరసనలు









నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలి అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి డిమాండ్ చేశారు. గురువారం మానుకోటలో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించిచారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ నర్సంపేట బైపాస్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిలివేరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇప్పటికి 14 సార్లు గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను పెంచి పేదలపై మోయలేని భారం వేస్తుందని ధ్వజమెత్తారు, ఒకపక్క ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అమ్ముతూ నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి పెంచిన గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. లేని ఎడల సీపీఎం ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు రావుల రాజు, పాలబిందల మల్లన్న, చీపిరి యాకయ్య, ఏటిగడ్డ తండా కార్యదర్శి భానోత్ ప్రకాష్, మోతిలాల్, శ్రీను, వీరే, మహిళలు పాల్గొన్నారు.

బీసీపీఐ (ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో...

తొర్రూరు : పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ డిమాండ్ చేశారు. గురువారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని మున్సిపల్ రోడ్డు కూడలిలో తొర్రూరు సీపీఐ (ఎం) మండల కార్యదర్శి మహమ్మద్ యాకూబ్ ఆధ్వర్యంలో పెంచిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలని, రోడ్డుపై సిలిండర్‌తో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బొల్లం అశోక్ మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో సామాన్య, మధ్యతరగతి పేదప్రజలకు మోయ లేని భారాన్ని కేంద్ర ప్రభుత్వం మోపుతుందని వారు ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాడు 400 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ ధర నేడు 1150 రూపాయలకు పెరగడం సామాన్య ప్రజలకు శరాఘాతంగా మారిందన్నారు. పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని, లేకపోతే గత ప్రభుత్వాలకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) నాయకులు డొనుక దర్గయ్య, పస్తం భాస్కర్, యనమల క్రాంతి, పున్నం సారయ్య, వెంకన్న, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ధర పెంపు పై ప్రజాపంథా నిరసన

త్రిపుర, మేఘాలయ తదితర రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన వెంటనే కేంద్ర ప్రభుత్వం 50 రూపాయల గ్యాస్ ధర పెంచటానికి నిరసిస్తూ సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో తొర్రూర్ గాంధీ సెంటర్లో గ్యాస్ సిలిండర్‌తో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రవి మాట్లాడుతూ గ్యాస్ కంపెనీల లాభాల కోసం కేంద్ర ప్రభుత్వం 50 రూపాయలు ఒక్కొక్క సిలిండర్ పై పెంచడం అన్యాయమన్నారు.కేంద్ర ప్రభుత్వం మోపుతున్న ఆర్థిక భారాలకు వ్యతిరేకంగా ప్రజానికం పెద్ద ఎత్తున వీధుల్లో కొచ్చి ఉద్యమించాలని అందుకు సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా నాయకత్వం వహిస్తుందని తెలిపారు. అనంతరం ప్రజాపంథ తొర్రూర్ సబ్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ నాయకులు చింతా నవీన్, ఐఎఫ్టియు నాయకులు బంద్ శ్రీను, పిడిఎస్‌యు జిల్లా నాయకులు శేఖర్, జావిద్, రైతు సంఘము నాయకులు వెంకటయ్య, మురళి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ధరల పెంపుకు నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం

జఫర్‌గడ్ : ప్రజలపై భారాలు మోపుతున్నా మోడీ గద్దె దిగాలి... గ్యాస్ ధరలు పెంచడమేనా బీజేపీ భరోసా అంటే... సీపీఐ జిల్లా కార్యదర్శి మాజీ సిహెచ్.రాజారెడ్డి అన్నారు. గ్యాస్ ధర పెంపును నిరసిస్తూ గురువారం సీపీఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి జువారి రమేష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా రాజారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేము అధికారంలోకి వస్తే ధరలు తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ధరలు తగ్గించకుండా రెండింతలు పెంచి డబ్బున్న సంపన్నులు పయనించే విమానాల చమురు ధరలు తగ్గించడం ప్రజలను మోసం చెయ్యడమేనన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీని ఓడించడానికి సీపీఐ కార్యకర్తలు నడుంబిగించలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మినేని వెంకట్ రెడ్డి, బికెఎంయు జిల్లా అధ్యక్షులు మండల గట్టుమల్లు, నాయకులు యాకుబ్ పాషా, మంద బచ్చయ్య, జాఫర్, అజ్జురి వెంకన్న, రాడపక ప్రకాష్, కలకోట ప్రభాకర్, శోభ, వెంకటయ్య, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

గార్ల : బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి గ్యాస్ ధరలు రోజురోజుకు పెంచుకుంటూ పోతూ సామాన్యుల నడ్డి విరుస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచడానికి నిరసిస్తూ సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్లో గురువారం ఖాళీ సిలిండర్‌లను ప్రదర్శిస్తూ వినూత్న రీతిలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ హయాంలో వంట గ్యాస్ ధరల పెరుగుదలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని ఆవేదన వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కె. మహేశ్వరావు, సిపిఎం నాయకులు వెంకటరెడ్డి, శ్రీనివాస్,సంగు నాగరాజు, పవన్, ఎల్లయ్య, రాము, ప్రవీణ్, నవీన్, రమేష్ తదితరులు ఉన్నారు.

బయ్యారం : పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని కోరుతూ పిఓడబ్ల్యు, పివైఎల్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి ఊకె పద్మ, పివైఎల్ రాష్ట్ర నాయకులు తుడుం వీరభద్రంలు మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి ప్రజలు అల్లాడుతుంటే మరోసారి ఐదు నెలలు పూర్తికాక ముందే గ్యాస్ పై 50 రూపాయలు పెంచడం వల్ల సామాన్య ప్రజల పై మోయలేని భారం పడుతుందని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు రాష్ట్ర నాయకులు తుడుం అనురాధ, వార్డు మెంబరు జినుక రేణుక, పివైఎల్ నాయకులు లక్ష్మీనారాయణ, మహేష్, మురళి, శేషు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలపై భారము మోపడం సిగ్గుచేటు

చెన్నారావుపేట : గ్యాస్ ధరలు పెంచి పేద ప్రజలపై కేంద్ర ప్రభుత్వం భారం మోపుతున్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు నవీన్ల స్వామి అన్నారు. మండల కేంద్రంలోని లింగగిరి గ్రామంలో గురువారం నిరసన ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు నవీన్ల స్వామి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నప్పటి నుంచి పేద, మధ్యతరగతి ప్రజలపై అనేక రూపాలలో భారాలు మోపుతోందన్నారు. పెంచిన గ్యాస్, నిత్యవసర సరుకుల ధరలు తగ్గించకుంటే ప్రజలు సరైన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం మండల ప్రధాన కార్యదర్శి మొగులోజు శారద, పసునూటిస్వామి, ఉపాధ్యక్షులు పోగుల అశోక్, అలివేలు కట్టమ్మ, రమ,సునీత, సుమలత, మాధవి, కోమల, సరిత, భవాని పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ ధరను కేంద్రం తగ్గించాలి...

మట్టెవాడ : గ్యాస్ ధరలను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం పేదలపైన పెనుభారాన్ని వేస్తుందని సిపిఐఎం రంగసాయిపేట ఏరియా కార్యదర్శి మాలోత్ సాగర్ మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం వినియోగదారుల గ్యాస్ సిలిండర్ పై 50 రూపాయలు పెంచిన నేపథ్యంలో పెంచిన ధరను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం రంగసాయిపేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆర్టిఏ జంక్షన్ వద్ద రాస్తా రోకో చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి పేద మధ్య తరగతి ప్రజలపై అనేక రూపాలలో అనునిత్యం మోయలేని భారాలను వేస్తుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం చేపట్టక ముందు 410 రూపాయలు ఉన్న గ్యాస్ బుడ్డి ధర నేడు 1200 రూపాయలకు చేరువైందని అన్నారు. బిజెపి ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. పెంచిన గ్యాస్ నిత్యవసర సరుకుల ధరలు తగ్గించకుంటే ప్రజలు సరైన సమయంలో గుణపాఠం చెప్పడం తథ్యమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంగసాయిపేట ఏరియా కమిటీ సభ్యులు మాలోతు ప్రత్యూష, గానేపాక ఓదేలు, సాంబమూర్తి, జ్యోతి, లక్క రమేష్, గజ్జ చందు రామ సందీప్, అల్లాడి యాకయ్య, జి లక్ష్మణ్, శ్యామ్, ఈసంపల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం

జనగామ : పెంచిన గ్యాస్ నిత్యవసర వస్తువులు ధరలు తగ్గించకుంటే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అన్నారు. గురువారం పెంచిన గ్యాస్ నిత్యవసర ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నెహ్రూ పార్క్ సెంటర్ వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దాహనం చేసి రాస్తారోకో చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జోగు ప్రకాష్ మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ 2014లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 410 రూపాయలు ఉన్నటువంటి గ్యాస్ సిలిండర్ ధర బిజెపి ప్రభుత్వం ఇప్పుడు 1155 రూపాయలకు పెంచిందన్నారు. కేంద్రం ప్రజల కష్టాలను పట్టించుకోకుండా ధరలను పెంచడం కేంద్ర ప్రభుత్వం చేతగానితనం అని అన్నారు. వెంటనే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు పోరాటాలు చేస్తామని వారుహెచ్చరించారు.ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, మంగ బీరయ్య, పందిళ్ళ కళ్యాణి, సిపిఎం నాయకులు దూసరి నాగరాజు,ఎండి గౌసియా, బూడిది అంజమ్మ, కొండ వరలక్ష్మి, పొన్నాల ఉమా, భాషపాక విష్ణు, మారేడు వినోద్, రాజు, ఎండి మునీర్, వెంకటేష్, కొన్ని శాంత, భాగ్య, నాజియా, లక్ష్మి, మనీలా తదితరులు పాల్గొన్నారు.









గ్యాస్ ధరకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ నాయకుల ధర్నా







నవతెలంగాణ-చెన్నారావుపేట

పెంచిన గ్యాస్ ధర వెంటనే తగ్గించాలని బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు చెన్నారావుపేట మండల కేంద్రంలోని నెక్కొండ-నర్సంపేట ప్రధాన రహదారిపై నిరసన కార్యక్రమంను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సామాన్యులకు గ్యాస్ ధరలు పెంచి నడ్డివిరగా గొడుతున్న కేంద్ర ప్రభుత్వం వెంటనే గ్యాస్ సిలిండర్ ధరలను విరమించుకోవాలని లేని యెడల బీఆర్ఎస్, ప్రజా సంఘాల నాయకులు ఆధ్వర్యంలో రాబోయే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పుతామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి బానోతు పత్తి నాయక్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మహ్మద్ రఫీ, మాజీ ఎంపీపీ జక్క అశోక్, మాజీ జడ్పీటిసి జున్నుతుల రాంరెడ్డి, మండల యువనాయకులు కంది కృష్ణ చైతన్య రెడ్డి, మండల నాయకులు బద్దునాయక్, ఉపసర్పంచ్ కందికొండ విజయ్, ఎస్సీసెల్ గ్రామ అధ్యక్షులు నర్మెట సాంబయ్య, మండల యూత్ నాయకులు మూడు రమేష్, సోషల్ మీడియా మండల ఇంచార్జి బోడ మురళి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి
కార్పొరేటర్లు స్వర్ణలత భాస్కర్, నరేంద్ర కుమార్

కాశిబుగ్గ : కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని 19, 20వ డివిజన్ల కార్పొరేటర్లు ఓని స్వర్ణలత భాస్కర్, గుండేటి నరేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. పెరిగినగ్యాస్ ధరలకు నిరసనగా గురువారం కాశిబుగ్గ చౌరస్తాలో 19, 20వ డివిజన్ల కార్పొరేటర్లు స్వర్ణలత భాస్కర్, నరేంద్ర కుమార్‌ల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్యాస్ ధర పెంపు ప్రభావం ఇతర నిత్యవసర సరుకులపై పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బాల్నే సురేష్, మాజీ కార్పొరేటర్ బయ్యా స్వామి, ఆర్టిఏ సభ్యుడు గోరంట్ల మనోహర్, నాయకులు భూక్య మోతిలాల్ నాయక్, నూకల రాణి, వేముల నాగరాజు, చందు, గంగాధర్, ఇక్బాల్, రాజు, రమేష్, సోను, పవన్, బాలరాజు, సాంబయ్య, సారంగపాణి, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ ధర్నా

మహబూబాబాద్ : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మహబూబాబాద్ పట్టణంలోని నెహ్రూ సెంటర్‌లో గురువారం ధర్నా నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రోజుకోసారి గంటకోసారి పెట్రోల్ ధరలు గ్యాస్ ధరలు పెంచుకుంటూ పోతుందని విమర్శించారు. వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు ముగియగానే గ్యాస్ ధరలు పెంచడం పరిపాటిగా మారిందని అన్నారు. దేశంలో ఒక పక్క ఒకటో తేదీ నుంచి 8వ తేదీ వరకు మహిళా దినోత్సవాలు జరుగుతుండగా మహిళలకు ధనాభారం మోపడం శోచనీయమన్నారు. గ్యాస్ ధరల పెంచుతుండడంతో వంటింటి బడ్జెట్ అతలాకుతలం అయిందన్నారు.గ్యాస్ ధరలతో పాటు రేపు పెట్రోల్ వడ్డన కూడా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఇంటికి పంపాల్సిందేనని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడి, వైస్ చైర్మన్ ఫరీద్, రాష్ట్ర నాయకులు మార్నేని వెంకన్న, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గద్దె రవి, గోగుల రాజు, పిఏసీఎస్ చైర్మన్ నాయిని రంజిత్, సూదగని మురళి, లునవత్ అశోక్, గుండా రాజశేఖర్,బాలునాయక్, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

మహిళల భద్రత పట్ల ప్రజలకు భరోసా కలిగించాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్





నవతెలంగాణ-వరంగల్

మహిళల పట్ల ఏవరైన అసభ్యకరంగా ప్రవర్తిస్తే షీ టీం పోలీసులు తక్షణమే స్పందించి మహిళల భద్రతపై ప్రజలకు భరోసా కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్, షీ టీం పోలీసులకు పిలుపు నిచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా వరంగల్ పోలీస్ కమిషనర్ షీ టీం కార్యాలయంతో పాటు అర్బన్ మహిళా పోలీస్ స్టేషన్‌ను గురువారం సందర్శించారు. గురువారం ఉదయం వరంగల్ రంగంపేటలోని షీ టీం కార్యాలయ పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఈ విభాగంలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది వారు ప్రస్తుతం నిర్వర్తిస్తున్న విధులను పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులను అడిగితెలుసుకోవడంతో పాటు ప్రస్తుతం షి టీమ్ ఎర్పాటు అయినాటి నుండి ఈ విభాగం కార్యకలపాలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం మహిళల భద్రత కోసం పోలీస్ యూనిట్ల వారిగా ఏర్పాటైన షీ టీం విభాగం మరింత బలోపేతం చేయడంలో ప్రతీ పోలీస్ అధికారిపై వుందని, మహిళల పట్ల జరిగే లైంగిక వేధింపులపై తక్షణమే స్పందించాలని, తమ సమస్యలను తెలియజేసేందుకు మహిళలు స్వచ్ఛందంగా షీ టీం బృందాలకు సమాచారం అందించే విధంగా వారిలో నమ్మకాన్ని కలిగించాలని, షీ టీం విభాగానికి అధిక సంఖ్యలో ఫిర్యాదులు వచ్చినప్పుడే ఈ విభాగం ద్వారా న్యాయం జరుగుతుందనే నమ్మకం ప్రజల్లో కలుగుతుందని, ముఖ్యంగా రాష్ట్రంలో రెండవ అతి పెద్ద నగరమైన వరంగల్ కమిషనరేట్లో శాంతి భద్రతల నియంత్రణలో భాగంగా రాబోవు రోజుల్లో షీ టీం విభాగాన్ని మరింత బలోపేతం చేయడం జరుగుతుందని. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికలను రూపొందించడం జరిగిందని, అలాగే షీటీం కార్యకలాపాలపై ఎక్కువ ప్రచారం చేయాల్సిన అవసరం వుందని, ముఖ్యంగా మహిళలపై లైంగిక దాడులు, అసభ్యకరంగా ప్రవర్తించే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని, ఎలాంటి పైరవీలకు అవకాశం ఇవ్వద్దన్నారు. అలాగే మహిళలు ఎలాంటి లైంగిక దాడులకు గురవుతున్న తక్షణమే షీటీం విభాగం సెల్‌నంబర్ 8712685142, 8712685270 నంబర్లకుగానీ లేదా వరంగల్ పోలీస్ కమిషనరేట్ వాట్సప్ నంబర్ 8712685257కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా వుంచబడుతాయని పోలీస్ కమిషనర్ ప్రజలకు తెలిపారు. పోలీస్ కమిషనర్‌తో పాటు క్రైమ్స్ డిసిపి మురళీధర్, అదనపు డిసిపి పుష్పారెడ్డి, క్రైమ్ ఏసిపి డేవిడ్ రాజు, టాస్క్ ఫోర్స్ ఏసిపి జితేందర్రెడ్డి, షీం టీం ఇన్స్పెక్టర్ సంజీవ్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్, సైబర్ క్రైం ఇన్స్పెక్టర్ జనార్ధన్ రెడ్డి, భరోసా ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ సువర్ణ పాల్గొన్నారు.



ఆపదలో అండగా నిలుస్తున్న సమ్మిగౌడ్ ఫౌండేషన్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ఆపదలో ఉండి తనను సంప్రదించిన వారికి సహాయం చేస్తూ ,పేద కుటుంబాలకు ఆసరాగా సమ్మిగౌడ్ వ్యవస్థాపక ఫౌండేషన్ అధ్యక్షులు,బీఆర్ఎస్ మండల నాయకులు, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ నిలుస్తున్నారని ప్రజలు నమ్మకంగా ఉన్నారు. కేసముద్రం మండల కేంద్రంలోని అమీనాపురం సంతోష్ నగర్ కాలనీ(కట్టమీద)కి చెందిన కొత్త మల్లమ్మ, రోజువారి కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన వృద్ధురాలు వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి 50 కిలోల బియ్యం అందజేసి, 2000 రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. కాగా మల్లమ్మకు ఇద్దరు కుమార్తెలుండగా వారి వివాహం అనంతరం మల్లమ్మ ఒంటరిగా అమీనపురం సంతోష్ నగర్ కాలనీలో నివసిస్తుంది. ఈ సందర్భంగా సమ్మిగౌడ్ మాట్లాడుతూ భగవంతుడు మనకు చేసిన సహాయంతో ఎంతో కొంత నిరుపేదలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో నాకు తోచినంత సహాయం చేస్తున్నానని, వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.మల్లమ్మ కుటుంబానికి సహాయపడటంపట్ల సంతోష్ నగర్ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సమ్మిగౌడ్ వెంట రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దామరకొండ ప్రవీణ్, శివారపు శ్రీధర్, నాగేల్లి దాసు, గాజగోని వీరన్న గౌడ్, బెజ్జంకి బ్రహ్మచారి, కాసు సాయిచరణ్, పానుగంటి విష్ణువర్ధన్, సోమారపు సందీప్, రాకేష్, విజయ, లక్ష్మి, శోభ, సుగుణమ్మ, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్‌జిమ్ ఉపయోగించుకోవాలి : సర్పంచ్ శరత్

నవతెలంగాణ-ధర్మసాగర్



ఓపెన్ జిమ్మును గ్రామ ప్రజలు ఉపయోగించుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని సర్పంచి ఎర్రబెల్లి శరత్ అన్నారు. గురువారం రిజర్వాయర్(చెరువు) దగ్గర నూతనంగా ఏర్పాటు చేయనున్న ఓపెన్ జిమ్ పనులను ఆయన పరిశీలించి, మాట్లాడారు. ఓపెన్ జిమ్ పనులు అన్నీ దాదాపు పూర్తి అయ్యాయని, త్వరలోనే ప్రారంభోత్సవం జరుపుతామని, గ్రామస్థులు అందరూ, ముఖ్యంగా యువత ఉదయం, సాయంత్రం సమయాలలో ఓపెన్ జిమ్‌ని ఉపయోగించుకొని అనారోగ్యాలకు దూరం కావాలని, దిన చర్యలో వ్యాయామం ఒక భాగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం



నవతెలంగాణ-జనగామ డెస్క్

మండలంలోని రామచంద్ర గూడెంలో కడియం ఫౌండేషన్ ద్వారా ఆ గ్రామానికి 1,50,000 నిధులతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్సీ కడియం శ్రీహరి గురువారం ప్రారంభించారు.గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయంలో ధ్వజస్తంభము ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ నాయిని వాని సురేందర్ రెడ్డి, చిట్ల భూపాల్ రెడ్డి, నెల్లుట్ల సర్పంచ్ చిట్ల స్వరూప రాణి, వంగ నాగరాజు, దుంబాల భాస్కర్ రెడ్డి, మార్పు శ్రీనివాస్ రెడ్డి, వనపర్తి సర్పంచ్ ఉంగరాల శ్రీధర్, పటేల్ గూడెం సర్పంచ్ పెండ్లి మోహన్ రెడ్డి, కొత్తపెల్లి సర్పంచ్ నాగరాజు, విజయ భాస్కర్, మదర్,దూసరి సోమనర్సయ్య, శనిగరం సోమన్న, లక్ష్మారెడ్డి, మీసాల కృష్ణ, నెల్లుట్ల నరసింహ, వేమల్ల లింగారెడ్డి, వెంకట్ రెడ్డి, రాపోలు శ్రీనివాస్, కూకట్ల మల్లయ్య, ఏదునూరి వీరన్న, కారంపూడి చంద్రయ్య, చంద్రమౌళి, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

సాగర్ కుటుంబానికి జెడ్పీచైర్‌పర్సన్ పరామర్శ

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని కాకతీయ నగర్‌లో నంబూరి సాగర్ అనారోగ్యంతో మృతి చెందడంతో మహబూబాబాద్ జిల్లా జడ్పీచైర్‌పర్సన్ బిందు నాయక్ గురువారం వారి ఇంటికి వెళ్లి నంబూరి సాగర్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు అంగోత్ శ్రీకాంత్ నాయక్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నంబూరి మధు, నాయకులు తమ్మిశెట్టి వెంకటపతి, ధరం సోత్ కిషోర్, మహేశ్, కమల్ పాషా, బాషా, పోతుగంటి బ్రహ్మచారీ, కొల్లా వేంకటేశ్వరరావు, చల్లగుండ్ల ఉప్పలయ్య, చల్లగుండ్ల వెంకట నారాయణ, బానోత్ మంత్రియ తదితరులు పాల్గొన్నారు.





మూస పద్ధతి పంటలు విడనాడి...
ఆధునిక పంటలు వేసుకోవాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ఇనుగుర్తి మండల కేంద్రంలో రైతు వేదిక యందు యాసంగి సీజన్లో ఇనుగుర్తి గ్రామ సర్పంచ్ దార్ల రామ్మూర్తి అధ్యక్షతన నిర్వహించిన రైతు శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి బి.చత్రునాయక్ హాజరై రైతులకు పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈసందర్భంగా మాట్లాడుతూ రైతు సోదరులు మూస పద్ధతులను వ్యవసాయంలో విడనాడి ఆధునిక పంటల సాగు వైపుకు మగ్గుచూపాలని అదేవిధంగా ఆయిల్ ఫామ్ పంట వైపు అడుగు వేయాలని వారు కోరారు. ఆయిల్ ఫామ్ పంటకు ప్రభుత్వము సబ్సిడీ మీద మొక్కలకు అదేవిధంగా డ్రిప్పు పరికరాలకు సబ్సిడీ ఇస్తున్నందున రైతు సోదరులు ఆయిల్ ఫామ్ పంట వైపు మొగ్గు చూపాలని కోరారు. అదేవిధంగా నాలుగు సంవత్సరాల వరకు అంతర పంట సాగు చేసుకోవడానికి ఎరువులకు ఎకరానికి 4200 సబ్సిడీ ఇస్తుంది. ఆయిల్ ఫామ్ పంట 30 సంవత్సరాల వరకు సాగు చేసుకోవచ్చని నాలుగో సంవత్సరం నుండి పంట చేతికి అందుబాటులోకి వస్తుందని ఈ పంటకు కోతుల బాధ ఉండదని వారు వివరించారు.

అదేవిధంగా రైతులు యాసీన్ సీజన్లో సాగుచేసిన పత్తి, వరి పంట క్షేత్రాలను సందర్శించి వాటిలో వచ్చే పురుగులు నివారణ చర్యల గురించి రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగింది, ఈరోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా వరిలో సమగ్ర ఎరువుల యాజమాన్యం మీద సూక్ష్మ పోషకాల యాజమాన్యం మీద రైతులకు పూర్తి స్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సమావేశం అనంతరం గౌరవ జిల్లా వ్యవసాయ అధికారి సర్పంచ్ ఆధ్వర్యంలో రైతుబంధు సమితి క్యాలెండర్లను రైతులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న, వ్యవసాయ విస్తరణ అధికారి టి.మురళీ, ఆత్మ నెంబర్ కర్ర నరసింహారెడ్డి, ఎంపీటీసీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

ఎమ్మెల్యే అరూరి సమీక్ష



నవతెలంగాణ-పర్వతగిరి

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి అని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సూచించారు. మండల ప్రజా ప్రతినిధులు, అధికారులతో హన్మకొండ హంటర్ రోడ్డులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుపై ఎమ్మెల్యే వారితో చర్చించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పనుల విషయంలో అలసత్వం వహించవద్దని అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి బానోత్ సింగులాల్, మాజీ జడ్పీటిసిలు మేడిశెట్టి రాములు, లునావత్ పంతులు నాయక్, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, తక్కలపెల్లి నారాయణ రావు, భాస్కర్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్, నాయకులు జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.

గిరిజన తండాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం


నవతెలంగాణ-గార్ల


గత పాలకుల హయంలో అన్ని రగాలుగా వెనుకబడిన గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి అన్ని రంగాలలో అబివృద్ధి చేయడమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం అని ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, సర్పంచ్ గంగావత్ రుక్మిణీలు అన్నారు. మండల పరిధిలోని చిన్న కిష్టాపురం పంచాయతీ దేశ్యా తండాలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించనున్న సిసి రోడ్లకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన తండాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సియం కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బిక్యా అనసూర్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, పంచాయతీ కార్యదర్శి సరిత, గ్రామ పెద్దలు గంగావత్ హరి కిషన్, జి. అశోక్, శేషయ్య, హచ్యా, మాన్ సింగ్, లోక్య తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
మహబూబాబాద్, జనగామ, వరంగల్
శుక్రవారం 03.03.2023







సిరి స్వచ్ఛంధ సంస్థ సేవలు అభినందనీయం



నవతెలంగాణ-పెద్దవంగర

గత 20 సంవత్సరాలుగా ప్రజలకు సిరి స్వచ్ఛంద సంస్థ వారు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ ముత్తు రమన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సాయి గార్డెన్‌లో సంస్థ అధ్యక్షుడు ఏదునూరి మహేష్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం ఎస్టీ రైతులకు ఉచితంగా చార్జింగ్ స్ప్రేయర్, టార్పాలిన్‌ను మండల ప్రత్యేక అధికారి ఎస్టీ ఖుర్షీద్, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఏదునూరి శ్రీనివాస్‌తో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బానోత్ విజయ సోమన్న, పీఏసీఎస్ డైరెక్టర్ అనపురం రవి, బీఆర్ఎస్ అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి, రమేష్, జలగం యాకన్న, రైతులు పాల్గొన్నారు.

శ్యామ్‌కు బీఆర్ఎస్ నాయకుల పరామర్శ



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని సోమారం గ్రామానికి చెందిన బూర శ్యామ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా గురువారం పర్వతగిరి మండల వైస్ ఎంపిపి ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు చింతల శ్రీనివాస్, నాయకులు గరుగు రాజు యాదవ్, మండల యువజన నాయకులు రాపాక రాజ శేఖర్, చింతల పవన్, మండల సోషల్ మీడియా కన్వీనర్ బోట్ల మధు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

రెండవ రోజు సమ్మె జయప్రదం - భారీ ర్యాలీ

నవతెలంగాణ-మహబూబాబాద్

అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, కుంట ఉపేందర్ డిమాం సీఐటీయూ ఆధ్వర్యంలోగురువారం రోజున రెండవ రోజు సమ్మె సందర్భంగా మహబూబాబాద్ ఆర్టీసీ బస్టాండ్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీర్యాలీ నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ ర్యాలయం ముందు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బెస్త సంపూర్ణ, గుగులోత్ సరోజ సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 70 వేల మంది అంగన్వాడీ ఉద్యోగులు పని చేస్తున్నారని, వీరంతా మహిళలు బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారని, గత 40 సంవత్సరాలుగా పనిచేస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని, ఆయన వీరికి కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, చట్టబద్ధ సౌకర్యాలు ప్రభుత్వం నేటికీ కల్పించలేదన్నారు. తమిళనాడు,పాండిచ్చే రాష్ట్రా ల్లో అక్కడ రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇచ్చారు. పశ్చిమ బెంగాల్, కేరళ తదితర రాష్ట్రలలో రిటర్మెంట్ బెనిఫిట్స్,పెన్షన్,పండగ బోనస్ తదితర సౌకర్యాలు కల్పిస్తున్నారు. మన రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాలు అంగన్వాడీ ఉద్యోగులకు కల్పించడం లేదు. అంగన్వాడి వర్కర్ పేరు టీచర్స్ గా మార్చారు. కానీ టీచర్‌గా సమానంగా వేతనాలు ఇతర సౌకర్యాలు మాత్రం ఇవ్వడం లేదు. అసెంబ్లీ సమావేశంలో సీఎం ఇచ్చిన హామీల అమలు చేయాలని లేకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మూడవరోజు గురువా శుక్రవారం ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్ గారికి వినతి పత్రాన్ని అందజేస్తామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో పగిడి పాల తిరుపతమ్మ, స్నేహ బిందు, పసుల స్వరూప, ఉమా, నీలాదేవి, సరస్వతి రఫియా బేగం, దారా సుజాత సునీత ఆండాలు, విక్టోరియా పద్మ విజయ, జ్యోతి, సులోచన, సిఐటియు జిల్లా నాయకులు దుండి వీరన్న, కుమ్మరి కుంట్ల నాగన్న, పోతుగంటి మల్లయ్య, జయరాజు, సైదులు, కుర్ర మహేష్ పాల్గొన్నారు.







అంగన్వాడి సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి
సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మాలోతు సాగర్

వరంగల్ : అంగన్వాడి టీచర్లకు,అయాలకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయు జిల్లా అధ్యక్షుడు మాలోతూ సాగర్ అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో టి.రాజేశ్వరి అధ్యక్షతన గురువారం ధర్నా నిర్వహించారు. శుక్రవారం వంట వార్పు కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, అధ్యక్షుడు మాలోత్ సాగర్ హాజరై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రుక్మిణి దేవి, నిర్మల, పద్మ, రాజేశ్వరి, అనిత, సంగీత, లక్ష్మి, అరుణ, రేణుక, భారతి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గున్నాల ప్రభాకర్, మూడేళ్ల ఉపేందరమ్మ,అప్పాజీ, వాణి, మేకల సరిత తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం
సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు

జనగామ : అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు అన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు వర్కర్లు చేపట్టిన మూడు రోజుల సమ్మెలో భాగంగా రెండో రోజు గురువారం కలెక్టరేట్ ఎదుట బైఠాయించి ప్లకార్డులతో నిరసన తెలిపారు. కలెక్టరేట్ ఎదుట వంటావార్పు, భోజనాలు చేసి తమ బాధలను వెలిబుచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి అంగన్వాడీ సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. అంగన్వాడీ ఉద్యోగులకు ఆసరా, కళ్యాణ లక్ష్మి, తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి సుంచు విజేందర్, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మచ్చ శారద, సీఐటీయూ టౌన్ కమిటీ సభ్యులు కచ్చగళ్ళ వెంకటేష్, అంగన్వాడీ యూనియన్ జిల్లా మండల నాయకులు రాజకల సౌందర్య, రాజేశ్వరి, కల్పన, యాదమ్మ రజిత, సుజాత, విజయ, రాణి, నిర్మల, కవిత, అనిత, రజిని తదితరులు పాల్గొన్నారు.


గ్యాస్ ధరలపై భగ్గుమన్న బీఆర్ఎస్

నవతెలంగాణ-పాలకుర్తి



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచడంపై బీఆర్ఎస్ బగ్గుమన్నది. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి నిరసన తెలిపారు. నిరసన కార్యక్రమంలో భాగంగా రోడ్డుపైనే వంటావార్పు నిర్వహించి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించారు. డప్పుల దండోరాతో కేంద్ర ప్రభుత్వం శవాన్ని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డితో పాటు నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు ఎంపీపీలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరల వల్ల సామాన్య ప్రజానీకానికి అదనపు భారంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన వంటగ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షులు పసునూరి నవీన్, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వీరమనేని యాకాంతరావు, జెడ్పి ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, జీసిసి మాజీ చైర్మన్ ధరావత్ మోహన్ గాంధీ నాయక్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, బీఆర్ఎస్ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు మాధవి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో...



జనగామ : వంట గ్యాస్ ధరలను అడ్డగోలుగా పెంచి కేంద్ర బిజెపి ప్రభుత్వం సామాన్యుడి నడ్డివిరుస్తుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, జనగామ జెడ్పి చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి విమర్శించారు. టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ చౌరస్తాలో మహిళలు బీఆర్ఎస్ శ్రేణులు బైఠాయించి నిరసన ధర్నా నిర్వహించారు. రోడ్డుపైనే వంటా వార్పు చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, జెడ్పిటిసి దీపిక, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్పర్సన్ బి.విజయ సిద్ధులు, వార్డుల కౌన్సిలర్లు బండ పద్మ అనిత, బీఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రేణులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘనపూర్ : సామాన్య కుటుంబాల గోడు బీజేపీ సర్కార్‌కు పట్టదని జెడ్పీ చైర్మన్, జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి అన్నారు. గురువారం నియోజక వర్గ కేంద్రంలో జాతీయ రహదారిపై గ్యాస్ ధర పెంపు నిరసంగా రాస్తారోకో నిర్వహించారు. మోడీ హటావో, దేశ్ కి నేత బచావో, వద్దురా నాయన బిజెపి పాలన, మోడీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి కందుల రేఖాగట్టయ్య, ఆఫీస్ ఇంచార్జీ ఆకుల కుమార్, సర్పంచ్ సురేష్ కుమార్, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, సీనియర్ నాయకులు అక్కనపల్లి బాలరాజు, నాగరబోయిన శ్రీరాములు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యాత్ర ఆదరణ ఓర్వలేక ఆరోపణలు

నవతెలంగాణ-జనగామ డెస్క్

రేవంత్ రెడ్డి చేస్తున్న హాత్ సే హాత్ జోడో పాదయాత్రకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఆరోపణ చేస్తున్నారని ఎంపిటిసి గుగ్గిళ నర్సయ్య ఆరోపించారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ మన ఊరు మనబడి ప్రణాళికలో భాగంగా మండలం నేలపోగుల గ్రామంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా మా నేలపోగుల వాస్తవ్యులు ఎన్ఆర్ఐ కేసరి లక్ష్మీనారాయణ గత 15 సంవత్సరాల క్రితమే మన ఊరి మన బడి అని పేరు పెట్టి మా స్కూలు దత్తత తీసుకొని రెండు ఎకరాల భూమిని గిఫ్టుగా స్కూలుకి ఇవ్వడం జరిగింది. సుమారుగా 50 లక్షలతో స్కూల్ బిల్డింగ్ రెండు అంతస్తులు కట్టడం జరిగింది. మాఊరి దాత కట్టించిన బిల్డింగ్‌కు గోడలకు కొత్తగా కలర్లు వేసి ఏదో మొత్తం ప్రభుత్వమే కట్టించినట్టు మన శాసనసభ్యులు తాటికొండ రాజయ్య, పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులుగొప్పలు చెప్పుకుంటూ డబ్బా కొట్టుకోవడం జరిగింది. నిన్న జరిగిన కార్యక్రమంలో వేదికపై మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వాళ్ళు ఏం చేశారు రేవంత్ రెడ్డి ఒక పిచ్చివాడు అంటూ ఆయన మాట్లాడిన తీరు మంచి పద్ధతి కాదని రేవంత్ రెడ్డి పాదయాత్రకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఆరోపణ చేస్తున్నారు.

సామాన్య ప్రజల జీవితాల్లో మంటలు రాజేస్తోన్న బీజేపి

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

గ్యాస్ సిలిండర్ ధర అడ్డగోలుగా పెంచుతూ, పేదల నడ్డి విరిచే పనిచేస్తు, సామాన్య ప్రజల జీవితాల్లో కేంద్ర బీజేపి మంటలు రాజేస్తోన్నదని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర బీజెపి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. గురువారం నియోజక వర్గ కేంద్రంలో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె నెత్తిపై గ్యాస్ సిలిండర్ ఎత్తుకుని నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం మాట్లాడుతూ ఇప్పటికే నిత్యావసరాల ధరల ఆకాశాన్నంటాయని, ప్రతీ సారి గ్యాస్ ధర పెంపుతో పేదలపై పెను భారం మోపడం భావ్యం కాదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలోని పేద, మధ్యతరగతి ప్రజలపై గ్యాస్ బండల పేరుతో గుదిబండ మోపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈప్రాంత ఎమ్మెల్యే తన జన్మదిన వేడుకలు జరుపుకునేందుకు వీలుందికానీ, ప్రజల భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వంపై ప్రశ్నించే ధైర్యం కోల్పోయిందని విమర్శించారు. ఈ నియోజక వర్గ ప్రజల ఋణం తీర్చుకోలేనని పలికే ఎమ్మెల్యే తన జన్మదిన కానుకగా వంద పడకల ఆసుపత్రి, డిగ్రీ కళాశాల మంజూరీ తెస్తే బాగుండునని హితవు పలికారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా తన జన్మదిన సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ప్రజలకు కానుకగా ఇచ్చిందనిగుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని, కేవలం రూ. 5వందలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు అమృత రావు, మండల అధ్యక్షులు శిరీష్ రెడ్డి, కోళ్ల రవి, సురేష్, చేపూరి చిరంజీవి, నాగయ్య, జ్యోత్స్న, ఎంపిపి వరలక్ష్మి, మధు గౌడ్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మన స్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-బచ్చన్నపేట



తన దగ్గర ఉన్న డబ్బులను ఇవ్వడంతో పాటు తెలిసిన వారి దగ్గర అప్పులు ఇప్పించి తిరిగి ఇప్పించిన వారు సకాలంలో ఇవ్వకపోవడంతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కొన్నె గ్రామంలో చోటుచేసుకుంది. ద్యాగరి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం తన భర్త నర్సింగరావు గత 25 సంవత్సరాల నుండి ప్రైవేట్ ఉద్యోగిగా పనిచేస్తూ ఉండేవారు. ఈ మధ్యకాలంలో తనకు సంబంధించిన వ్యక్తులకు అప్పులు ఇస్తూ అలాగే తన తోటి స్నేహితుల వద్ద దగ్గర కూడా అప్పులు తీసుకొని అప్పులు ఇచ్చేవాడు అన్నారు. ఈ మధ్యకాలంలో తాను ఇచ్చిన అప్పులను తిరిగి అడగక ఇవ్వకపోవడంతో తాను తీసుకువచ్చిన అప్పులు తిరిగి ఇవ్వకపోవడంతో మనస్థాపానికి గురై కొన్నె గ్రామంలో ఒకటో తారీకు ఉరి వేసుకుని మరణించడం జరిగింది. దీనిపై విచారణ జరిపి తన న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సజన్ కుమార్ తెలిపారు.

సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ...

ఉచిత అంబులెన్స్ సేవలు




నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా కేంద్రంలోని జిల్లా ఆస్పత్రిలో రోగులకు సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉచిత సేవలు అందించడానికి అంబులెన్స్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఈ కార్యక్రమానికి సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ శంకర్ నాయక్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా జిల్లా ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ సుగుణాకర్ అంబులెన్స్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడుతూ జిల్లాలోని బడుగు బలహీన ప్రాంతంలో నివసిస్తున్న పేద, మధ్యతరగతి కుటుంబంలో ఉన్న రోగులను ప్రాణాపాయ స్థితులలో ఉన్న వారికి ఈ సేవలో ఎంతో ఉపయోగపడతాయి అన్నారు.ఈ అంబులెన్స్ సౌకర్యం జనగామ జిల్లా కేంద్రంలో కాకుండా ఇతర మండలాలకు, ఇతర జిల్లాలకు సేవలు అందించుటకు అందుబాటులో ఉంటుందని అన్నారు. సేవాలాల్ మహారాజ్ ఆశయంతో ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమని, సేవాలాల్ సేన జిల్లా కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు భూక్య రాజు, బానోత్ మహేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోర్ర రంగ్యా నాయక్, జిల్లా కార్యదర్శి బానోత్ సజన్ నాయక్ లావుడియా అనిల్ చౌహాన్, భూక్య అశోక్, రాజేందర్, నవీన్, వెంకటేష్ పాల్గొన్నారు.

గీతాకార్మికుల హామీలు అమలు చేయాలి : కేజీకేఎస్

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



ప్రభుత్వం గీతా కార్మికులకిచ్చిన హామీలు అమలు చేయాలని, కల్లు గీతా కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో జిల్లా అధ్యక్షుడు కుర్ర ఉప్పలయ్య అధ్యక్షతన గురువారం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం హరితహారంలో లక్షలాది చెట్లను నాటుతున్న పాలకులు తాటి ఈత చెట్లను రక్షించే చర్యలు కూడా తీసుకోవాలని అన్నారు. గత ప్రభుత్వం భూమి కొనుగోలు పథకంలో 439 సొసైటీలకు 5 ఎకరాల చొప్పున భూములు ఇచ్చారని, జీఓ 560 ప్రకారం ప్రభుత్వ స్థలం ఉన్నచోట కొన్ని సొసైటీలకు పట్టాలిచ్చారని గుర్తుచేశారు. కాగా స్థలాలన్నిటిని, ఆధీనంలోకి తీసుకొని చెట్ల పెంపకం చేపట్టాలన్నారు. గ్రామాల్లో స్థలాలున్న చోట 5 ఎకరాల చొప్పున సొసైటీకి భూములు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే గౌడ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కేటీఆర్ వాగ్దానం చేసిన హామీలమేర ద్విచక్ర వాహనాలు, గీతన్న బందు, గీతన్న భీమా, పది రోజులలో ఎక్స్‌గ్రేషియా, సొసైటీలకు లిక్కర్ షాపులు, మెడికల్ బోర్డు కేటాయించాలని, ప్రతీ సొసైటికి కమ్యూనిటీ భవనం కేటాయించాలని అన్నారు. జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ పేరిట తాటి, ఈత చెట్లను ధ్వంసం చేస్తున్నారని ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కమ్మగాని రమేష్, కమ్మగాని నాగన్న, కార్యదర్శులు కనుకటి రాజయ్య, పరిధిల భాస్కర్, బుసిగంపల సమ్మయ్య జిల్లా కమిటీ సభ్యులు బండి కొండయ్య, బొమ్మెన రాజయ్య, బస్వగాని మహేందర్, మూల మహేష్, మాచర్ల రఘురాములు, సట్ల రాజు, గూడెపు తిరుపతి, బండకింది బాల నారాయణ, టిసిఎస్ అధ్యక్షులు సట్ల యాదగిరి, సట్ల సత్తయ్య, మంతపురి అంజన్న, ఎల్లా గౌడ్, రామగోని సతీష్ , పల్లె యాదగిరి, పొగాకుల యాదగిరి, మంతపురి రామయ్య, రాములు, తాళ్లపల్లి అంజయ్య, పల్లె లక్ష్మీనారాయణ చట్ల ఉప్పలయ్య, రమేష్ సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రీతి మృతికి ప్రభుత్వానిదే బాధ్యత

తెలంగాణ ఇన్చార్జి మాణిక్యరావ్ టాక్రే

నవతెలంగాణ-కొడకండ్ల

వైద్య విద్యార్థిని డాక్టర్ ప్రీతి మృతి పూర్తిగా ప్రభుత్వ హత్యని ఆమె మృతికి పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలని తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జి మాణిక్య రావు టక్రే అన్నారు. గురువారం రాత్రి 7 గంటలకు మండలంలోని గిర్ని తండాలో ప్రీతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆమె తల్లిదండ్రులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రీతి మృతి ప్రభుత్వ హత్య అని ప్రీతి మృతి పై ఇప్పటివరకు ప్రభుత్వం ఎలాంటి విచారణ ఇవ్వలేకపోవడం శోచనీయమన్నారు. ప్రీతి మృతి పట్ల నేటి వరకు విద్య, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రులు విచారణ చేపట్టకపోవడం వారి కుటుంబాలను పరామర్శించకపోవడం దుశ్చర్య అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సిట్టింగ్ జడ్జితో కమిటీ వేయించి ప్రీతి మృతిపై సమగ్ర విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వ పాలనలో హరిజన గిరిజన సామాన్య మానవులపై హత్యలు అత్యాచారాలు విపరీతంగా దాడులు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం ఈ ప్రభుత్వ పాలనకు నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రోహిత్ చౌదరి, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ పార్టీ అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి, పీసీసీ సభ్యులు లక్ష్మీనారాయణ నాయక్, మాజీ ఎంపీలు సిరిసిల్ల రాజయ్య, బలరాం నాయక్, పాలకుర్తి నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేపాక సత్యనారాయణ, కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్, పాలకుర్తి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ నాయక్, ఎస్సీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.



మండలాన్ని ఆదర్శంగా నిలుపుదాం : ఎంపీపీ

నవతెలంగాణ-పెద్దవంగర



మండలాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో ఆదర్శంగా నిలుపుదామని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో పలు శాఖలపై ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పలు సమస్యలపై చర్చించారు. పలువురు ప్రజాప్రతినిధులు లేవనెత్తిన అంశాలపై సంబంధిత అధికారులు వివరణ ఇచ్చారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఏ గ్రామంలోనైనా తాగునీటి కొరత ఉంటే మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా పనిచేసి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నారు. 'మనఊరు -మన బడి' కార్యక్రమంలో భాగంగా మండలంలోని 12 పాఠశాలలను ఎంపిక చేశామన్నారు. మొదటి విడతలో రెండు పాఠశాలు ఎంపిక కాగా, ఆయా పాఠశాలల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. సాగు కోసం రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని విద్యుత్ అధికారులకు సూచించారు. పలు గ్రామాల్లో కరెంట్ బిల్లులు అధికంగా వస్తున్నాయని, దీనిపైన అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మీటర్లు లేని ఎస్సీ, ఎస్టీ కాలనీలో అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఈనెల 15 లోపు గ్రామాల్లో కొనసాగుతున్న సీసీ రోడ్లు, మెటల్ రోడ్డు పనులు పూర్తి చేయాలన్నారు.ఎండాకాలన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో కొనసాగుతున్న ఈజీఎస్ పనులను వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వం పేదరిక నిర్మూలన, సెర్ప్, డీఆర్డీఏ ద్వారా మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ఇస్తుందని, ఈ అవకాశాన్ని మహిళలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. రెండో విడత కుట్టు మిషన్ శిక్షణ శిబిరానికి సంబంధించిన జాబితాను రూపొందించాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో కుల సంఘాలు, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రణాళిక రూపొందించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎస్టీ ఖుర్షీద్, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, తహశీల్దార్ రమేష్ బాబు, వైస్ ఎంపీపీ బొమ్మెరబోయిన కల్పన రాజు, ఎంపీటీసీ సభ్యులు ఏదునూరి శ్రీనివాస్, బానోత్ రవీందర్, ఎర్ర సబిత, ఈరెంటి అనురాధ, బానోత్ విజయ, పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి


నవతెలంగాణ-నర్సంపేట

కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టారు. గురువారం పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం ఎదుట గ్యాస్ సిలెండర్‌లతో ధరల పెంపుపై బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. లేకపోతే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ క్లస్టర్ ఇన్‌చార్జిలు నల్లా మనోహర్ రెడ్డి, డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, గుంటి కిషన్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ యువజన అధ్యక్షులు రాయిడి దుష్యంత్ రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు వాసం కరుణ, పార్టీ ఉపాధ్యక్షులు పెండ్యాల యాదగిరి, పెండెం వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి, సాలయ్య, సాంబయ్య కౌన్సిలర్‌లు దార్ల రమాదేవి, జుర్రు రాజు, రాయిడి కీర్తిరెడ్డి, దేవోజు తిరమల, గండెం రజిత, బాణాల ఇందిర, మాజీ ఎంపీటీసీ రాంప్రసాద్, పెరమండ్ల రవి, గ్రంథాలయ సంస్థ జిల్లా డైరెక్టర్ పుట్టపాక కుమారస్వామి పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో నిరసన

సీపీఐ ఆధ్వర్యంలో గ్యాస్ ధరల పెంపును వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. అంబేద్కర్ సెంటర్‌లో గురువారం చేపట్టిన ఆందోళనలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వంట గ్యాస్ ధరలను పెంచి ప్రజలపై భారాలు మోపుతుందన్నారు. నిత్యవసర ధరలు మరింతగా పెరిగిన పేద, సామాన్యుడు ఇబ్బందులు ఎదుర్కొనున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే కేంద్రం పెంచిన ధరలను ఉపసంహరించుకోవాని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు మియాపురం గోవర్ధన్, నాయకులు భానోతు వీరు నాయక్, యాకూబ్, గడ్డం నాగరాజు, శైలజ, మమత, సతీష్, అరుణ, యశోద తదితరులు పాల్గొన్నారు.

ఇటుకాలపెల్లి నుంచి దబ్బిడిపేట వరకు రోడ్డు నిర్మించాలి



నవతెలంగాణ-నర్సంపేట

ఇటుకాలపెల్లి గ్రామం నుంచి దబ్బిడిపేట వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్యా కార్యదర్శివర్గ సభ్యులు భూక్య సమ్మయ్య డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇటుకాలపెల్లి గ్రామంలో రోడ్డు అవశ్యకతపై ప్రజల నుంచి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ ఇటుకాలపెల్లి గ్రామం నుంచి మూడు కిలో మీటర్ల నిడివి కలిగిన రోడ్డు ఈ ప్రాంత ప్రజలకు ఎంతో అవసరమని, పక్కా రోడ్డు లేకపోవడం వల్ల రైతులు, కూలీలు, సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదర్కొంటున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి విస్మరించారని విమర్శించారు.వెంటనే ప్రభుత్వం రోడ్డు మంజూరు చేసి పనులను ప్రారంభించాలన్నారు. లేకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి ఎస్‌కే.అన్వర్, పెండ్యాల సారయ్య, శాఖ కార్యదర్శిలు మంకాల శ్రీనివాస్, బస్కే మొగిళి, సభ్యులు నీరటిబాల కొమురు, వార్డు సభ్యులు బుడికె రవి, సోములు, కడుతూరి రవి, గోనె మల్లారెడ్డి, ఆగారపు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ పరీక్షలకు తప్పనిసరిగా హాజరు కావాలి : డిఐఇఒ శ్రీనివాస్

నవతెలంగా-జనగామ కలెక్టరేట్

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షకు హాజరయ్యే విద్యార్థులందరు ఈ నెల 4న జరిగే నైతిక, మానవీయ విలువలు, 6వ తేదీన జరిగే పర్యావరణ విద్య అనే పరీక్షలకు తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి బైరి శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొదటి సంవత్సరంలో జనరల్‌లో 3240 మంది, ఒకేషనల్‌లో 1240 మంది విద్యార్థులున్నారని, వారంతా తప్పని సరిగా పైన పేర్కొన్న పరీక్ష రాయాలని, ఈ పరీక్షను రాయని వారికి ఇంటర్మీడియట్ పాస్ సర్టిఫికెట్ జారీ చేయరని, పై తరగతులకు వారు అర్హులుగా కారని పేర్కొన్నారు. అలాగే గతంలో ఈ పరీక్ష రాయని వారు కూడా హాజరు కావచ్చని, అందుకు ఎలాంటి పరీక్ష రుసుము ఉండని చెప్పారు.

కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవాలి

నవతెలంగాణ-నర్సంపేట

కార్పోరేట్ స్థాయి ఉద్యోగాలను సాధించడానికి కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవాలని టాస్క్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్ఎం రాముకుషణ్ అన్నారు. పట్టణంలోని ఆచార్య డిగ్రీ, పీజీ కళాశాలలో గురువారం టాస్క్ ప్రొగ్రామ్‌లో హిందుస్తాన్, కోకో కోలా, బేవరేజెస్ ప్రయివేట్ లిమిటెడ్ (హెసీసీబీ) సౌజన్యంతో శిక్షకుడు బోధిసత్వ కుందు 'క్యాంపస్ టూ కార్పోరేట్' అనే అంశంపై మాట్లాడారు. విద్యార్థులు జీవితంలో స్థిరపడడానికి కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ అంతమైన కీలకంగా నిలుస్తాయన్నారు. క్యాంపస్ ప్లేస్‌మీట్స్ అవకాశాలు అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల మేధస్సుకు సంబంధించి బెలూన్స్ ద్వారా ప్రయోగ పూర్వకంగా వివరించారు. డెవలప్‌మెంట్ స్కిల్స్, లైఫ్ బేస్, బ్యాలెన్స్, సెల్ఫ్ కాన్ఫరెన్స్, జీవిత లక్ష్యాలను ఎలా సాధించాలో బోధించారు. విజ్ఞానం, నైపుణ్యం మెరుగుపర్చడం టాస్క్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జీజుల సాగర్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి



మండలానికి చెందిన 20 మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 20లక్షల 2వేల 320రూపాయల విలువ గల చెక్కులను, అలాగే 29 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 10లక్షల 60వేల రూపాయల చెక్కులను మొత్తం 30లక్షల 62వేల 320రూపాయల విలువగల చెక్కులను బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పంపిణీ చేశారు. పర్వతగిరి ఎంపిడివో కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయంతో ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిల భారం తగ్గిందని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ కమల,వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, పర్వతగిరి సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్, తహసీల్దార్ కోమి అజ్మీరా, ఎంపిడిఓ చక్రాల సంతోష్ కుమార్ కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-రాయపర్తి



మండలంలోని కేశవపురం గ్రామానికి చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు గురువారం మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కిషన్, ఎంపిఓ రాంమ్మోహన్, మండల రైతుబంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, పీఏసీఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, చిన్నల రాజబాబు, గబ్బేట యాకయ్య కొమ్ము రాజు, తదితరులు పాల్గొన్నారు.


బాలలను పనుల్లో పెట్టుకుంటే చర్యలు తప్పవు

'నవతెలంగాణ' కథనంతో కదిలిన చైల్డ్ లైన్ అధికారులు

నవతెలంగాణ-కొత్తగూడ

మైనర్ బాలలను పనిలో పెట్టుకుంటే చట్ట రీత్యా నేరమని అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని చైల్డ్ లైన్ కౌన్సిలర్ అరుణ హెచ్చరించారు.బుధవారం నవతెలంగాణలో ప్రచురితమైన చిట్టి చేతులకు కంకర పనులు కథనానికి స్పందించిన చైల్డ్ లైన్ అధికారులు గురువారం గంగారం మండలంలోని కామారం వద్ద జరుగుతున్న రోడ్డు పనుల దగ్గరికి వెళ్లి చిన్నారులకు వారితో పనులు చేయించుకుంటున్న వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని బాల బాలికలను వేరువేరుగా సంరక్షణ కేంద్రంలో ఉంచడం జరిగిందని తెలిపారు. బాలలతో పని చేయించిన వారిపై కేసులు నమోదు చేయనున్నట్లు చెప్పారు. బాలబాలికలకు ఆపద సమయంలో సహాయం చేయడానికి జిల్లా కేంద్రంలో 24 గంటలు ఉచితంగా సేవలు అందించడానికి చైల్డ్ లైన్ 1098 హెల్ప్‌లైన్ పని చేస్తుందని తెలిపారు. 18 ఏండ్ల లోపు బాలబాలికలకు ఎవరైనా చైల్డ్ లైన్ 1098 ట్రూ కాల్ చేసి సహాయం తీసుకోవచ్చని సూచించారు.వారి వెంట చైల్డ్ లైన్ నెంబర్ అనిల్ కుమార్, లేబర్ కార్యాలయ అధికారి వంశీ పాల్గొన్నారు.



కేటికే-6ను డిఎంఎస్ తనిఖీ



నవతెలంగాణ- కోల్ బెల్ట్

భూపాలపల్లి ఏరియా కేటీకే-6 గనిని గురువారం ఎన్ సంజీవ్‌కుమార్ డీఎంఎస్(మైనింగ్) తనిఖీ చేశారు. మొదటిగా గని ప్లాన్ ను పరిశీలించి, గనిలోని 3 సీమ్ 555 ప్యానెల్ ను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగులంతా రక్షణతో కూడిన ఉత్పత్తికి సహకరిస్తూ జీరో హార్మ్ దిశగా అడుగులేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎస్ ఓ టు జి ఎం వెంకటయ్య, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జీఎల్ హరిప్రసాద్, కేటీకే వన్ గ్రూప్ ఏజెంట్ ఎస్.వి రావు, గని మేనేజర్ రామ్ భరోస్ మెహతా, సేఫ్టీ అధికారి నాగరాజు, పిట్ ఇంజనీర్ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



కుమారస్వామి మృతి తీరని లోటు

మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అపెక్స్ కమిటీ
కన్వీనర్ పురుషోత్తంరావు పటేల్

నవతెలంగాణ-ములుగు

నల్లెల్ల కుమార స్వామి మతి మున్నూరు కాపులకు, జిల్లా ప్రజలకు తీరనిలోటని, పేద ప్రజల పెద్ద దిక్కులు కోల్పోయామని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అపెక్స్ కమిటీ కన్వీనర్ పుటం పురుషోత్తం రావు పటేల్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో నల్లెల్ల కుమారస్వామి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుమారస్వామి గత 40 సంవత్సరాలుగా జిల్లా ప్రజలకు వెన్నంటి ఉండి అనేక సేవా కార్యక్రమాలు అందించారన్నారు. బ ఆయన మృతి జిల్లా ప్రజలకు మున్నూరు కాపు కుల బంధువులకు తీరనిలోటని అన్నారు. కుమార స్వామి ఆశయాలను కొనసాగించాలన్నారు. ములుగు జిల్లా కో ఆర్డినేటర్ పిట్టల మధుసూదన్ పటేల్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పెండల సంపత్ పటేల్ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ అధ్యక్షులు కనుకూట్ల రవి పటేల్, వరంగల్ తూర్పు కోఆర్డినేటర్ కుమార స్వామీ పటేల్, పరకాల మాజీ మార్కెట్ చైర్మన్, పరకాల నియోజకవర్గం కోఆర్డినేటర్ బొజ్జ రమేశ్ పటేల్, శేర్లింగంపల్లి కోఆర్డినేటర్ పర్వత సతీశ్ పటేల్, రాష్ట్ర కార్యదర్శి బండారి రమేశ్, సరయ్య తదితరులు పాల్గొన్నారు.

కుమారన్నది మంగపేటతో విడదీయలేని బంధం : సోమయ్య

నవతెలంగాణ-మంగపేట

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నల్లెల కుమారన్నకు మంగపేట మండల కాంగ్రెస్ నాయకులతో వీడదీయలేని అనుబంధమని కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య అన్నారు. గురువారం మండలంలోని కమలాపురం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుమారన్న సంతాప సభలో పాల్గొని ఆయన మాట్లాడారు. మండలంలో తెలంగాణ ఉద్యమ సయం నుండి జిల్లా అధ్యక్షుడుగా ఉన్న కుమారన్న మండలంలో అనేక ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొని పార్టీ శ్రేణులను ఉత్తేజపరిచారని గుర్తు చేశారు. మండల అధ్యక్షులు మైల జయ రామిరెడ్డి, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పెద్ది నరసింహారావు, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడా శ్యాంలాల్, మండల ఉపాధ్యక్షులు తూడి భగవాన్ రెడ్డి, తోట అశోక్, కారుపోతుల నర్సయ్య గౌడ్, ఐరెడ్డి సాంబరెడ్డి, చింతా సురేష్, దోలు సమ్మయ్య, కాలువ సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



భగీరథ లీకేజీలు షరా మామూలే !

నవతెలంగాణ - శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికి శుద్ధమైన తాగునీరు అందించడానికి రూపొందించిన మిషన్ భగీరథ పథకం శాయంపేట మండల కేంద్రంలో ఇటీవల చేపట్టిన రోడ్డు పనులతో అబాసు పాలు అవుతోంది. రోడ్డు నిర్మాణం చేపట్టిన పుడు రోడ్డు కింద ఉన్న పైపులైను దెబ్బతిని జాయింట్ వద్ద తరచు లీకేజీలు జరుగుతున్నాయి. దీంతో లీకేజీలు షరా మామూలే అన్న చందంలా మారింది. ఇటీవల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మూలమలుపు జంక్షన్ వద్ద, పోలీస్ స్టేషన్ ముందు, ప్రభుత్వ బాలుర పాఠశాల ప్రహరీ వద్ద, మాజీ వార్డు సభ్యులు చంద్రమౌళి ఇంటి వద్ద ఇటీవల పైపులైను జాయింట్ లీకేజీలు ఏర్పడడంతో సిబ్బంది మరమ్మతు చేశారు. మరమ్మతు పనులు పూర్తయి సిబ్బంది ఊపిరి పీల్చుకోగా గురువారం ఉదయం బాసాని వెంకటరమణ ఇంటి ముందు పైపులైను లీకేజీ అయి రోడ్డుపై తాగునీరు వృధాగా పోయింది. మండల కేంద్రంలో ఇటీవల చేపట్టిన సిసి రోడ్డు పనుల కోసం కంకర పోసి వైబ్రేటర్ మిషన్‌తో తొక్కించగా కింది భాగంలో ఉన్న పైపులైను దెబ్బతింది. పైపులైను పైనే రోడ్డు నిర్మాణం చేపట్టడంతో పైపులైను జాయింట్ వద్ద తరచూ లీకేజీలు జరుగుతున్నాయి. మరమ్మతు చేయడానికి రోడ్డుకు ఆటంకం కలగకుండా రోడ్డు కింద పైపులైను తేలే వరకు కింది భాగంలో సొరంగం మాదిరిగా తవ్వి పైపులైను రిపేరు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. రోజుక ప్రాంతంలో పైపులైను లీకేజీలు జరుగుతుండడంతో గత మూడు రోజుల నుండి గ్రామంలో త్రాగునీటి సరఫరా నిలిచిపోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అడప లక్ష్మీనారాయణ ఇంటి నుండి పోలీస్ స్టేషన్ వరకు కొత్త పైపులైను వేసి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రోజుకు 2.3 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలి

సింగరేణి సంస్థ సీఎండీ శ్రీధర్



నవతెలంగాణ- కోల్ బెల్ట్

వేసవి విద్యుత్ వినియోగం దృష్టిల పెట్టుకుని రానున్న నాలుగు నెలల్లో రోజుకు 2.3 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని సింగరేణి సంస్థ సీ అండ్ ఎండి ఎన్ శ్రీధర్ ఏరియాల జీఎంలకు దిశా నిర్దేశం చేశారు. గురువారం సింగరేణి భవన్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతున్న దృష్ట్యా థర్మల్ విద్యుత్ కేంద్రాల డిమాండ్ మేరకు బొగ్గు ఉత్పత్తి, రవాణా జరపాలని అన్నారు. సింగరేణితో ఇంధన ఒప్పందం గల అన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాలు వేసవి ప్రవేశించిన నేపథ్యంలో విద్యుత్ ఉత్పత్తిని పెంచుతున్నాయని, దీనికి అనుగుణంగా బొగ్గుకు డిమాండ్ రోజురోజుకు పెరుగుతోందనీ, కనుక సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల వారు నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలు రోజువారీగా సాధించాలని ఆదేశించారు. మార్చి నుండి జూన్ వరకు ఇదే ఒరవడి కొనసాగించాలని, తద్వారా వచ్చే ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 750 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్య సాధనకు గట్టి పునాది ఏర్పడుతుందన్నారు.వివిధ ఏరియాల్లో పెండింగ్లో ఉన్న భూసేకరణ, పునరావాస పనులు మరింత వేగవంతం చేయాలని, ఏరియాల యాజమాన్యాలు సంబంధిత జిల్లా కలెక్టర్లతో, అటవీశాఖ అధికారులను సంప్రదిస్తూ పనులు పూర్తి చేయాలన్నారు. ఏరియాల వారీగా ఉత్పత్తి లక్ష్యాలపై సమీక్ష నిర్వహించారు. సంస్థ డైరెక్టర్లు ఎన్. బలరామ్ (ఫైనాన్స్ అండ్ పర్సనల్), డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, ఎన్‌వికె శ్రీనివాస్ (ఆపరేషన్స్), జి. వెంకటేశ్వర్ రెడ్డి (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్), అడ్వైజర్లు డి.ఎన్.ప్రసాద్ (మైనింగ్), సురేంద్ర పాండే (ఫారెస్ట్రీ), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ జె. ఆల్విన్, జీఎం (కో ఆర్డినేషన్) ఎం.సురేశ్, జి.ఎం. (సీపీపీ) సి.హెచ్. నరసింహారావు, జీఎం(మార్కెటింగ్) కె. సూర్య నారాయణ, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, కొత్తగూడెం కార్పొరేట్ నుంచి వివిధ విభాగాల జి.ఎంలు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డిపై దాడి హేయమైన చర్య

కాంగ్రెస్ ఎస్సి సెల్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు దండు

నవతెలంగాణ-మల్హర్‌రావు

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో పాద యాత్రలో భాగంగా కార్నర్ మిగింగ్ లో బీఆర్ఎస్ పార్టీ కిరాయి గుండాలు కోడిగుడ్లు, టమాటలతో జరిపిన దాడి హేయమైన చర్యని దీన్ని కాంగ్రెస్ పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నట్లుగా భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దండు రమేష్ తెలిపారు. గురువారం మండల కేంద్రములో మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమా వేశం లో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఎప్పటికీ ఒక రాజకీయ పార్టీ అధికారంలో ఉండదని, అధికారం శాశ్వతం కాదన్నారు.ఈ వాస్తవాన్ని అర్థం చేసుకొని ప్రతి రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమాజం పట్ల బాధ్యతగా నడవాల్సిన అవసరం ఉందన్నారు.పార్టీలు వేరైనా ప్రజాస్వామ్యం అందరిదని, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీలే కీలకమన్నారు. అధికారంలోకి రావడానికి అమలు కానీ హామిలిచ్చి అధికారంలోకి వచ్చాక తుంగలో తొక్కారన్నారు. సమాజంలో చిత్తశుద్ధి ఉన్నవారు ఈ విషయంలో అధికారపార్టీని నిలదీయాల్సింది పోయి ప్రతిపక్ష నాయకులపై దాడి చేయడం హేయమైన చర్య కాదన్నారు.

మెడికో ప్రీతికి ఘన నివాళి

నవతెలంగాణ- కాటారం

కాకతీయ మెడికల్ కాలేజీ లో వైద్య విద్యను అభ్యసిస్తున్న ధరావత్ ప్రీతి నాయక్ రాగింగ్ తో మృతి చెందిన విషయం విధితమే. ఈ ఘటన ను నిరసిస్తూ కాటారం మండలం గారేపల్లిలో మంథని నియోజక వర్గం బీఆర్ఎస్ మహిళా ప్రధాన కార్యదర్శి రత్న సౌజన్య రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ఘన నివాళులర్పించారు. గారెపల్లి బస్టాండులోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రీతి చిత్రపటానికి నివాళి అర్పించారు. వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు ముక్తవరం సుజాత, తడన్ల పద్మావతి, పొట్ల లక్ష్మి, గాదె రమేష్, బీఆర్ఎస్ మంథని నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు సడవలి, సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ లక్ష్మారెడ్డి, సోషల్ మీడియా ఇన్చార్జి రాజేంద్ర చారి, యూత్ ఉపాధ్యక్షులు రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.



మహాదేవ పూర్ : మండల కేంద్రంలో బీఆర్ఎస్ మహిళ విభాగం నియోజక వర్గం ఇంఛార్జి కేదారి గీత ఆధ్వర్యంలో బుధవారం రాత్రి చౌకిదర్ చౌరస్తా నుండి అమరవీరుల స్థూపం వరకు కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. కాటారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పెండ్యాల మమత మనోహర్, మహాదేవ పూర్ సర్పంచ్ శ్రీపతి బాపు, పీఏసీఎస్ చెర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, కాళేశ్వరం దేవస్థాన డైరెక్టర్ కుంభం పద్మ, మండల మహిళ మాజీ అధ్యక్షురాలు అన్నమనెని అరుణమహిళ విభాగం పట్టణ అధ్యక్షురాలు చిలుక సునీత , ఉపాధ్యక్షురాలు భానుమతి, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు ఆలిం ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

డిస్మిస్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

తెలంగాణ సింగరేణి ఉద్యోగుల
సంఘం రాష్ట్ర కన్వీనర్ గట్టయ్య



నవతెలంగాణ- కోల్ బెల్ట్

డిస్మిస్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. గురువారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని బాతల రాజు భవన్ లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలో గత ఏడు నెలల క్రితం అకారణంగా 46 మంది సింగరేణి కార్మికులను సింగరేణి యాజమాన్యం డిస్మిస్ చేసిందని, ఆ డిస్మిస్ లకు సింగరేణి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలుగా కొనసాగుతున్న టీబీజీకేఎస్, ఏఐటీయూసీ లే ప్రధాన పాత్ర పోషించాయని ఆరోపించారు. 46 మంది కార్మికుల కుటుంబాలను రోడ్డున పడేసిన ఘనత ఈ కార్మిక సంఘాలదేనని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించి 44 రోజులు సకల జనుల సమ్మె చేసిన సింగరేణి కార్మికులను సింగరేణి సంస్థ నుండి బలవంతంగా నెట్టివేయడాన్ని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అప్పటి ఉద్యమ నేత, ఇప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణి లో డిస్మిస్ లు అంటూ ఉండవని ప్రగల్భాలు పలికి అకారణంగా 46 మంది కార్మికులను డిస్మిస్ చేశారని దిగబడ్డారు. ఫిబ్రవరి 23న ఐటీ మంత్రి కేటి రామారావు భూపాలపల్లి లో జరిగిన బిఆర్ఎస్ బహిరంగ సభలో మాది కుటుంబ పాలన, తెలంగాణలో ఉన్న నాలుగు కోట్ల ప్రజలు మా కుటుంబ సభ్యులన్న సంగతి గుర్తు చేశారు. సింగరేణి సంస్థ 46 మందిని డిస్మిస్ చేయగా వారి కుటుంబాలను రోడ్డు మీద పడ్డాయని, మరి ఈ కుటుంబాలు మీ కుటుంబ సభ్యులు కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి గౌరవ అధ్యక్షురాలుగా కొనసాగుతున్న కవిత డిస్మిస్ కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వారి కుటుంబాలు పడుతున్న ఆవేదనను అర్థం చేసుకొని వెంటనే వాళ్ళకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గత 15 రోజుల నుండి తెలంగాణ సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక తరపున సింగరేణి వ్యాప్తంగా గనుల మేనేజర్ల నుండి మొదలుకొని అన్ని డివిజన్ల జిఎం లకు , డైరెక్టర్లకు మెమొరాండాలు ఇవ్వడం జరిగిందని, అయినా సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వం స్పందించకపోవడాన్ని హేయమైన చర్యగా భావిస్తున్నాం అన్నారు. డిస్మిస్ సమస్య త్వరగా పరిష్కరించకపోతే భవిష్యత్తు పోరాటాలకు డిస్మిస్ కార్మికులు సిద్ధంగా ఉండాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ రత్నం కిరణ్, నాయకులు దాసరి జనార్ధన్, నామాల శ్రీనివాస్, రాళ్ల బండి బాపు, డిస్మిస్ కార్మికులు మాటూరి మహేందర్, మేదరి శ్రీనివాస్, ఏ.యుగంధర్ ,జమ్మికుంట రమేష్, ఏ. సురేష్ , పి .మురళి , వి .మురళి మోహన్, తదితరులు పాల్గొన్నారు.



పండ్లు పంపిణీ

నవతెలంగాణ-వేలేరు

మండలంలోని కమ్మరిపేట గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్య జన్మ దినం సందర్భంగా కమ్మరిపేట సర్పంచ్ జోడుముంతల రమేష్ ఆధ్వర్యంలో గురువారం పండ్లు పంపిణీ చేసారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అంగోతు సంపత్, ఉపసర్పంచ్ సరస్వతి సుధాకర్, మాజీ సర్పంచ్ అమర్సింగ్, యువజననాయకులు నాగరాజు ,అంజి, నానికి, కమలమ్మ, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

స్మశానవాటికలో గ్యాంగ్ వర్క్

నవతెలంగాణ-కాజీపేట

గ్రేటర్ వరంగల్ కాజీపేట 63వ డివిజన్ పరిధి మున్సిపాలిటీ స్మశాన వాటికలో స్థానిక కార్పొరేటర్ విజయశ్రీ రజాలి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ సిబ్బంది గ్యాంగ్ వర్క్ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయశ్రీ రజాలి మాట్లాడుతూ షబ్బీ భారత్ జగనేకి రాత్ పండుగ సమీపిస్తుండగా ముస్లిం స్మశాన వాటికలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుధ్య కార్మికులతో చెత్తాచెదారాన్ని తొలగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో శ్రీపతిరావు 86వ జయంతి సందర్భంగా సర్పంచ్ జంగిలి నరేష్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ విద్యార్థులు జిల్లాస్థాయిలో ఉత్తమ ఫలితాలు తీసుకురావాలని కోరారు. ప్రతి విద్యార్థి తమ ప్రతిభను నిరూపించుకొని గ్రామానికి మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బోడ మమత నరేష్, ఓడిపిలవంచ సర్పంచ్ కోడి రవికుమార్, మాజీ సర్పంచ్ టీవీ రమణ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొడిగే శ్రీకాంత్, వార్డ్ మెంబర్ బోడ శ్రీధర్, రాజేందర్, రామకష్ట, పుట్ట శ్రీకాంత్, రమేష్, వెంకట్ రాజ్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్మెన్ పరామర్శ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని వల్లెంకుంట గ్రామంలో ఇటీవల లింగంపల్లి హారిక, ఆడ్డూరి శేఖర్ అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జి, పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ గురువారం పరామర్శించి, అధైర్య పడవద్దు అన్ని విధాలా బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్, కాళేశ్వరం, పెద్దంపేట , సురారం సబ్ స్టేషన్ పరిధి గ్రామాలకు నేడు(శుక్రవారం ఉదయం 7:30 గంటల నుండి 01:00 గంట వరకు విద్యుత్ సరఫరాల అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ శ్రీకాంత్ ప్రకటనలో తెలిపారు. 33 కేవీ లైన్ మరమ్మతు పనుల కారణంలో అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

మత్స్య సొసైటీ పోలింగ్ బూత్‌కు తాళాలు వేసి వెళ్లిన వైనం !

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక గ్రామంలోని రైతు వేదికలో జరుగుతున్న మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలకు గుర్తు తెలియని అజ్ఞాతవాసి పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. ఎవరికీ తెలియకుండా రైతు వేదికకు రెండు తాళాలు వేసి వెళ్ళిపోయాడు. ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల అధికారులు, పోలీస్ సిబ్బంది గురువారం ఉదయం ఆరు గంటలకే చేరుకోగా పిఎసిఎస్ సిబ్బంది వేసిన తాళంతో పాటు మరొక తాళం వేయడమే కాక, గొలుసులతో బంధనం వేసి మరొక తాళం వేసి ఉండడంతో అధికారులు నిర్ఘాంత పోయారు. పోలీస్ అధికారులు, ఎన్నికల అధికారులు ఎవరు కూడా తాళం వేయలేదని నిర్ధారించుకున్నారు. ఎన్నికల అధికారి విజయభాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు సిబ్బందితో తాళం పగలగొట్టి యధావిధిగా ఎన్నికల కార్యక్రమాన్ని నిర్వహించారు.



దొడ్డి కొమురయ్య పేరు నామకరణం చేయాలి

జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శ కే లింగయ్య

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హనుమకొండ జిల్లా కేంద్రం నడి బొడ్డున బస్టాండ్ పక్కన ఉన్న 22 ఎకరాల భూమిని నాటి మాజీమంత్రి హాగ్రీవచారి ఆక్రమించుకున్న అక్రమ దారుని పేరుతో పిలవద్దని, ఆ భూమికి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య పేరు నామకరణం చేయాలని జీఎంపీఎస్ హనుమకొండ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గురువారం హనుమకొండలోని రాంనగర్‌లో ప్రజా సంఘాల జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు శాతబోయిన రమేష్ అధ్యక్షతన జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య పాల్గొని మాట్లాడారు. హనుమకొండ బస్టాండ్ దగ్గర వందల కోట్ల విలువ చేసేభూమి 22 ఎకరాల ప్రభుత్వ భూమిని నాటి మంత్రి హైగ్రీవ చారి ఆక్రమించుకున్నారన్నారు. ఆట్టి భూమి ప్రభుత్వ భూమి అని 1980లో అప్పటి తమ పార్టీ నగర కార్యదర్శి జి రాములు కోర్టులో కేసు వేసి ఆ భూమి ని ప్రభుత్వ పరం చేశాడన్నారు. 2004లో ఈ భూమి ప్రభుత్వ భూమి అని కోర్టు ఫైనల్ తీర్పునిచ్చిందనారు. ప్రభుత్వం దాన్నే స్వాధీనం చేసుకునీ ఆ భూమికి దురాక్రమణదారుడైన హగ్రివాచరీ పేరుతో పిలవడాన్ని ఖండిస్తున్నాం అన్నారు. తొలి అమరుడు ఉమ్మడి వరంగల్ జిల్లా నివాసి దొడ్డి కొమరయ్య పేరును నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు జి సమ్మయ్య వేల్పుల రమేష్, చేరాలు, నారాయణ, పి రమేష్, సంపత్ పాల్గొన్నారు.

వాగ్దేవి విద్యార్థుల ఫ్లాష్ మాబ్



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హన్మకొండలోని బొల్లికుంటలోని వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగే జాతీయస్థాయి టెక్నో కల్చరల్ ఈవెంట్ టెక్నో క్రాఫ్ట్-23, కళాశాల రజతోత్సవం ఉత్సావాలని పురస్కరించుకొని కళాశాల విద్యార్థులు హన్మకొండలోని ఏషియన్ శ్రీదేవి మాల్ లో గురువారం ఫ్లాష్ మాబ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెక్నో క్రాఫ్ట్ కన్వీనర్ డాక్టర్ శ్రీనివాసులు, కో-కన్వీనర్ సలీమ్, సంతోష్, బి నాగరాజు విద్యార్థులు పాలుగొన్నారు.

జర్నలిస్ట్ ను దూషించిన కాంట్రాక్టర్ రమేష్ పై కేసు : సీఐ

నవతెలంగాణ-ఆత్మకూర్

ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి ఇష్ట రాజ్యాంగ ఇసుకకు బదులు స్టోన్ డస్ట్ పోసి నాసిరకం పనులు చేస్తుండడంతో జర్నలిస్ట్ మదాసి శ్రీధర్ కథనం వార్త నవతెలంగాణ పత్రికల్లో రావడంతో ఆగ్రహించిన కాంట్రాక్టర్ ఓదెల రమేష్ ఫోన్లో అకారణంగా దూషించడంతో ఫిర్యాదు మేరకు సిఐ బండారి కుమార్ కేసు నమోదు చేసారు. గురువారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ కుమార్ మాట్లాడుతూ మండలానికి చెందిన మదాసి శ్రీధర్ గత ఫిబ్రవరి నెల 22 న నాసిరకం పనులు.. పట్టించుకోని అధికారులు అనే వార్త కథనం ఓ దినపత్రికల్లో రావడంతో ఆగ్రహించిన కాంట్రాక్టర్ రమేష్ దళిత జర్నలిస్ట్ మదాసి శ్రీధర్ కు ఫోన్ చేసి బూతులు దూషించారన్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు కాంట్రాక్టర్ ఓదెల రమేష్ పై సెక్షన్ (506) కేసు నమోదు చేసినట్టు సిఐ బండారి కుమార్ తెలిపారు.




కంటి వెలుగు కేంద్రాలను డీఎంహెచ్ఓ తనిఖీ

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లాలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను గురువారం జిల్లా డీఎంహెచ్ఓ అప్పయ్య తనిఖీ చేశారు. మొదటగా ములుగు గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించి డాక్టర్ రవీందర్ ప్రోగ్రాం ఆఫీసర్, డాక్టర్ అమూల్య, ఆప్టోమెట్రిస్ట్ పూర్ణచందర్, సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు. ప్రతిరోజు 100 మందికి తగ్గకుండా 60 సంవత్సరములు పైబడిన వారికి తప్పకుండా పరీక్షలు చేయాలన్నారు. అవసరమైన వారికి అద్దాలు అందించాలన్నారు. ఇతర కంటి సమస్యలు ఉంటే వారికి వైద్యం అందించాలని, ప్రాంతీయ కంటి ఆసుపత్రికి రిఫర్ చేయాలని తెలిపారు. అనంతరం వెంకటాపూర్ మండలంలోని నల్లగుంట ఉపకేంద్రంను, కంటి వెలుగు శిబిరంను తనిఖీ చేశారు. నాణ్యమైన సేవలందించాలని ఆదేశించారు. జిల్లా మొత్తం 2893మందిని పరీక్షించినట్లు తెలిపారు. ఈ ఒక్క రోజు 20 శిబిరాల ద్వారా 351మందికి రీడింగ్‌గ్లాస్, ప్రెస్క్రిప్షన్ గ్లాసెస్ 1458 అందజేశామన్నారు. ఇంకా అవసరం ఉన్న వారి సంఖ్య 253గా ఉందన్నారు. డాక్టర్ భవ్య శ్రీ, ఏఎన్ఎం అనురాధ ,ఆప్తోమెట్రిస్ట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి : ప్రిన్సిపాల్



నవతెలంగాణ చిట్యాల

ఇంటర్ పరీక్షలలో ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కళాశాల ప్రిన్సిపాల్ శరదతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫేర్వెల్ గెట్టుగెదర్ క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శరద్రుతి మాట్లాడుతూ సమయాన్ని వృధా చేయకుండా విద్యార్థులు రాబోయే పది రోజుల నుంచి జరిగే ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్స రం పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని మంచి ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించి కళాశాలకు పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాలకు చెందిన విద్యార్థులు చేసిన నృత్యాలు ఆలరించాయి. అనంతరం కళాశాలకు చెందిన రాజకుమార్ ప్రతిభతో రాణించినందుకు శాలువాతో సన్మానించారు. గతంలో క్రీడా ది నోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కా ర్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, లెక్చరర్లు కర్ణాజి, బాలకష్ట ,ఉమాదేవి, శ్రీనివాస్, సురేష్, రమేష్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

ఏవైఎస్ రాష్ట్ర మహాసభలు

నవతెలంగాణ-చిట్యాల

అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 4 న రాష్ట్ర మహాసభలు హైదరాబాద్ లో తెలంగాణ సారస్వత పరిషత్ కోఠి హైదరాబాద్ లో జరుగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పుల్ల మల్లయ్య, జిల్లా అధ్యక్షులు పుల్లా ప్రేమ్ సాగర్ లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ లో సంఘం మండల అధ్యక్షులు బొడ్డు ప్రభాకర్ అధ్యక్షతన కర పత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జె బి రాజు, కే నాగయ్య సారధ్యంలో ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర ఉన్న ఈ సంఘంలో చేరి బలోపేతం చేయడానికి అంబేద్కర్ వాదులు దళిత సంఘాల నాయకులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. హైదరాబాదులో జరిగే సభకు అధిక సంఖ్యలో పాల్గొని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ ఘణపురం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ మొగుళ్ళపెల్లి మండల అధ్యక్షుడు బండారి రామ స్వామి మంగళ పెల్లి శ్రీనివాస్ చిట్యాల మండల నాయకులు గుర్రం రాజమౌళి గుర్రం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనం కార్యక్రమం గురువారం చేపట్టారు. సర్పంచ్ శ్రీపతి బాపు, బీఆర్ఎస్ ంథని నియోజక వర్గం మహిళ ఇంచార్జి కేదారి గీత బాయి, కాటరాం మార్కెట్ కమిటీ చేర్ పర్సన్ పెండ్యాల మమత మనోహర్, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు బండం లక్ష్మారెడ్డి, పార్టీ మండల ఉపాధ్యక్షులు లింగాల రామయ్య, చల్ల ఒదేలు, జిల్లా గ్రంధాలయం సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్ , బిసి సెల్ మండల అధ్యక్షులు కారెంగుల బాపు రావు, ఎస్ టి సెల్ అధ్యక్షులు జక్కయ్య కాళేశ్వర %శీ% దేవస్థానం మాజీ చైర్మన్ పోత వెంకటస్వామి, నాయకులు పాల్గొన్నారు.




అంధత్వ నివారణకు కృషి చేయాలి : సర్పంచ్

నవతెలంగాణ-గోవిందరావుపేట

అందత్వ నివారణకు అందరము సమిష్టిగా కృషి చేయాలని సోమలగడ్డ సర్పంచ్ మంగ ఏలేంద్ర అన్నారు. గురువారం మండలంలోని సోమలగడ్డ గ్రామ పంచాయతీ కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒకరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం డాక్టర్ చంద్రకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ప్రజలలో కంటి సమస్యలను రూపుమాపడానికేనని అన్నారు. పంచాయతీ కార్యదర్శి భారతి సి హెచ్ ఓ సదానందం హెల్త్ అసిస్టెంట్లు కాలిక, లలిత, జంపయ్య, ఆప్తాలమిక్ సురేష్ డీఈవో అమల ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

4న చైతన్య డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయం 11వ స్నాతకోత్సవం - 2023

హాజరు కానున్న మాజీ రాష్ట్రపతి
వెంకయ్య నాయుడు



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హన్మకొండ కిషన్‌పురలోని చైతన్య డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయం పూర్వపు చైతన్య డిగ్రీ కళాశాల, చైతన్య పీజీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) స్నాతకోత్సవం ఈ నెల 4వ తేదీన ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నామని చైతన్య విద్యాలయాలు చైర్మన్ పురుషోత్తం రెడ్డి తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విశ్వవిద్యాలయాల విరాళాల సంఘం నియమావళి ప్రకారం తమ కళాశాలలను చైతన్య డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయ స్థాయిగా 2019లో ప్రకటించారన్నారు. ఈ నేపథ్యంలో 11వ స్నాతకోత్సవాన్నిఈ స్నాతకోత్సవానికి ముఖ్య అతిధిగా భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు హాజరవుతున్నారన్నారు. గౌరవ అతిధులుగావరంగల్ జాతీయ సాంకేతిక సంస్థ డైరెక్టర్ ఆచార్య ఎస్వి. రమణారావు, బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి ఐనుగాల పెద్దిరెడ్డి. హజరవుతున్నారన్నారు. విద్యార్థుల జనరల్ నాలెడ్జ్ పెంపొందించేందుకు "చైతన్య టాలెంట్ క్వెస్ట్" నిర్వహిస్తున్నామన్నారు. . ప్రతి ఎపిసోడ్‌లో గెలిచినా వారికి రూ.10,000 బహుమతి అందజేస్తారన్నారు. తుది విజేతలకు లక్ష రూపాయలు అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య విశ్వవిద్యాలయాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ లాకర్లో వెంకటేశ్వర స్వామి నగలు



నవతెలంగాణ- వెంకటాపురం

దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని శ్రీ అలివేలు మంగ వెంకటేశ్వర స్వామి వారి బంగారు, వెండి నగలను లెక్కించి బ్యాంకు లకర్లో ఉంచాల్సిందిగా ఆలయ ఈవో సత్యనా రాయణ తెలిపారు. గురువారం దేవాలయ అధికారులు, ఆలయ ధర్మకర్త ఎస్ ఆర్ ఆర్ రంగరాజు సమక్షంలో దేవాలయ నగలను లెక్కించారు. 18 కేజీల వెండి,215 గ్రాముల బంగారం ఉన్నట్లు గుర్తించారు.నగలను బ్యాంక్ లకర్లో ఉంచాల్సిందిగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయ వాది పిట్టా శ్రీనివాదరెడ్డి, దేవాదాయ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.



ప్రభుత్వ భూముల్లో

మట్టి దొంగలు ?

పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని పాత రుద్రారం రెవెన్యూ శివారులోని 285,286 సర్వే నెంబర్లు గల ప్రభుత్వ భూముల్లో గత నాలుగైదు రోజులుగా కాటారం మండలానికి చెందిన ఒక జేసిబి, పదుల సంఖ్యల్లో ట్రాక్టర్లతో రెవెన్యూశాఖ అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే యథేచ్ఛగా అక్రమంగా ఎర్రమట్టిని వెంచర్లకు తరలిస్తూ కొందరు మట్టి దొంగలు సొమ్ము చేసుకుంటున్నారు. మల్హర్ మండలం పాత రుద్రారం ప్రభుత్వ భూముల్లో నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే మట్టి తవ్వకాలు చేపట్టి కాటారం మండలంలోని కొత్తపల్లి,బయ్యారం, మద్దులపల్లి, మేడిపల్లి గ్రామాల్లో ప్రధాన రహదారి ప్రక్కనున్న వ్యవసాయ భూములను రాత్రికిరాత్రే వెంచర్లుగా మార్చడమే కాక ఎర్రమట్టిని తరలిస్తున్నారు. అక్రమంగా మట్టి తరలిస్తున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమంగా తరలిస్తున్న మట్టి మాఫియాకు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

ఈశాన్య రాష్టలపై బీజేపీదే హవా

జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ- ములుగు

ఈశాన్య రాష్ట్రాల పై బీజేపీ హవా అని, తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరవేయడం ఖాయమని బీజేపీ జిల్లా అధ్యక్షులు చింతపూడి భాస్కర్ రెడ్డి అన్నారు. పార్టీ ములుగు మండల అధ్యక్షుడు ఇమ్మడి రాకేష్ యాదవ్ అద్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో ఈశాన్య రాష్టలలో బిజెపి గెలిచిన శుభసందర్బంలో టపకాయలతో సంబరాలు జరుపుకోన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్ ములుగు అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం తెలంగాణ పాలసీ ఇన్చార్జి బుక్యే రాజు నాయక్ జిల్లా నాయకులు భూక్య జవహర్ నాయక్ జిల్లా కార్యదర్శి శీలమంతుల రవీంద్రాచరి, జిల్లా అధికార ప్రతినిధి దొంతిరెడ్డి వాసుదేవా రెడ్డి ,యువమోర్చా జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్, బిజెవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతిరెడ్డి రాకేష్ రెడ్డి, జిల్లా కార్యదశి లక్మన్ పాల్గొన్నారు.

తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే చింతలపూడి

నవతెలంగాణ-గోవిందరావుపేట

తెలంగాణలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వమే వస్తుందని బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పసర గ్రామంలో మండల అధ్యక్షులు మద్దినేని తేజ రాజు ఆధ్వర్యంలో ఈశాన్య రాష్ట్రాల్లో బిజెపి విజయంతో 163 వ జాతీయ రహదారిపై బాణసంచా కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ తక్కెళ్ళపల్లి దేవేందర్రావు ,ములుగు అసెంబ్లీ కన్వీనర్ బలరాం, రాష్ట్ర ఎస్టీ పాలసి అండ్ రీసెర్చ్ కన్వీనర్ రాజు నాయక్. జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి ,జిల్లా కార్యదర్శి కర్ర సాంబశివారెడ్డి, ఎస్ రవీంద్ర చారి, రుద్రారపు సురేష్, సీనియర్ నాయకులు కొమరపాలెం ధర్మారావు, వెంకటాపురం మండల అధ్యక్షుడు జవహర్, వాసుదేవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

15న బహిరంగసభన : బీజేపీ

నవతెలంగాణ-మంగపేట :

ఈ నెల 15న ములుగులో జరిగే బీజేపీ భారీ బహిరంగసభను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు లోడే శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగాహాజరైన భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ శక్తి కేంద్రం కార్నర్ సమావేశాలు నియోజకవర్గంలో విజయవంతం కావడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి తాటి కష్ణ, నియోజకవర్గ కన్వీనర్ సిరికొండ బలరాం, రాష్ట్ర పాలసీ అండ్ రీసెర్చ్ కన్వీనర్ భూక్య రాజు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల కష్ణ, వెంకటాపురం మండల అధ్యక్షుడు జవహర్ నాయక్, పార్లమెంట్ కోకన్వీనర్తక్కళ్ళపల్లి దేవేందర్, జిల్లా అధికార ప్రతినిధి వాసుదేవ రెడ్డి, సాంబశివరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 4న పిఎంఈజీపి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ

మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇక్బాల్

నవతెలంగాణ- ములుగు

ములుగు మండలం లోని నిరుద్యోగ యువతీ యువకులకు పిఎంఈజీపి పథకంపై శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10 గంటలకు లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఇక్బాల్ గురువారం తెలిపారు. ఉన్నత విద్యనభ్యసించి పారిశ్రామిక రంగంలో రాణించాలనే యువతకు చేయూతనిస్తోందనీ,ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకం (పీఎంఈజీపీ) గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించిందన్నారు. ఈ పథకం కోసం జిల్లా పరిశ్రమల శాఖ, ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్(కేవీఐసీ), ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు (కేవీఐబీ) సంయుక్తంగా అమలుకు పని చేస్తున్నాయనీ, యువతకు సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు అవకాశం కల్పిస్తూ పారిశ్రామిక, సేవా రంగాల్లో బ్యాంకుల ద్వారా రుణాలను మంజూరు చేసి యువతకు తోడ్పాటు అందిస్తోందన్నారు. ఈ పథకానికి 18 సంవత్సరాలు నిండిన వారు అర్హులు అని తయారీ రంగ పరిశ్రమలకు రూ. 50 లక్షల లోపు,సేవా రంగ రూ.25 లక్షల లోపు పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవచ్చునని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ. ఓబీసీ, దివ్యాంగులు, మహిళలకు 5 శాతం, జనరల్ అభ్యర్థులు 10 శాతం తొలుత పెట్టుబడి వ్యయంగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. అభ్యర్థులకు గ్రామీణ ప్రాంతాల్లో 35 శాతం రాయితీలను అందజేస్తారనీ అన్నారు. పీఎంఈజీపీ పథకం ద్వారా రుణాలు వ్యవసాయం, సేవలు, మినరల్ వాటర్, నిర్మాణ రంగ, ఆహార ఉత్పత్తుల తయారీ పరిశ్రమలకు ఆదరణ బాగుందనీ, జిల్లాలో అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో యూనిట్లు ఏర్పాటు చేసుకుంటే ప్రయోజనం ఎక్కువగా ఉంటుందన్నారు. పరిశ్రమలు రుణాన్ని 3 నుంచి 7 ఏళ్ల లోపు లబ్ధిదారుడు చెల్లించుకునేందుకు అవకాశం ఉంటుందనీ,జిల్లా పరిశ్రమల శాఖ, కేవీఐసీ, కేవీఐబీ అధికారులు సంయుక్తంగా పీఎంఈజీపీ పథకంపై విస్తృత ప్రచారం కల్పిస్తున్నారనీ తెలిపారు.పీఎంఈజీపి యూనిట్ సెలక్షన్ కొరకు ములుగు మండలం లోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని స్వయం అభివృద్ధి చెందేలా పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రయత్నించాలని ఎంపీడీవో తెలిపారు. ఉత్సాహవంతులైన యువతి యువకులు పూర్తి బయో డేటా తో విద్యా అర్హత సర్టిఫికేట్‌లు, ఆధర్ కార్డ్ మొదలగు వివరాలతో సంప్రదించాలన్నారు.

ఎర్రగట్టు వెంకన్న జాతరను ఘనంగా నిర్వహించాలి

వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్

నవతెలంగాణ-హ సన్‌పర్తి

మండలంలోని అంబాల క్రాసురోడ్డులో ఈ నెల 7వ తేదీ నుంచి ఐదురోజుల పాటు నిర్వహించతలపెట్టిన శ్రీశ్రీశ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలని అందుకు కావాల్సిన నిధులను ప్రభుత్వం నుంచి సమకూర్చేందుకు కృషి చేస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా తన క్యాంపు కార్యాలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. బ్రహ్మోత్సవాలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్ చింతల లక్ష్మణ్‌తో పాటు ఆలయ ధర్మకర్తలు, పూజారులు, కార్యనిర్వాహణ అధికారి కిషన్‌రావుని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఆరెపల్లి సజన-శ్రవణ్, మడ్డి శ్రీనివాస్ గౌడ్, బూర శ్రీనివాస్, కంచర్ల త్యాగరాజు, దేశిని భారత్, కాల్వ శ్రీనివాస్, ఆలయ పూజారులు వేదాంతం పార్ధసారధాచార్యులు, ఆరుట్ల శ్రీదరాచార్యులు, ఆత్మకూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు చకిలం రాజేశ్వర్‌రావు, వీసం సురేందర్ రెడ్డి, 66వ డివిజన్ యూత్ అధ్యక్షులు వల్లాల శ్రీకాంత్ గౌడ్, జాగతి వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు మేకల రాజేందర్, యూత్ నాయకులు నలిగేటి అనిల్, ఆకుల ప్రభాకర్, కందుకూరి సాయిచందు, కాజీపేట అన్నమాచార్య పాల్గొన్నారు.



డివిజన్ సమస్యల పరిష్కారానికి సహకరించాలి

ఎమ్మెల్యేను కోరిన కార్పొరేటర్

గ్రేటర్ 66వ డివిజన్ హసన్‌పర్తిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సహకరించాలని స్థానిక కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్ గురువారం ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌ను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్పోరేటర్ పలు సమస్యలను వివరించారు. వేసవి కాలం దష్ట్యా గ్రామంలో నీటి కొరత ఉంటుందని బోరు మోటార్‌లని రిపేరు చేయించాలని, కుక్కలు, కోతుల బెడద తీవ్రంగా ఉందని, అవేకాక ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి సహకరించాలని కోరారు. దీంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

కోటి వరాల కొడవటంచ నరసింహుడు



రోజురోజుకు పెరుగుతున్న సందర్శకుల తాకిడి

నేడు స్వామివారి కళ్యాణ మహొత్సవం

పట్టు వస్త్రాలు సమర్పించనున్న ఎమ్మెల్యే గండ్ర దంపతులు

నవతెలంగాణ-రేగొండ

కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా విర జిల్లుతున్న లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు గురువారం నుండి అంగరంగ వైభవంగా ప్రారంభ మయ్యాయి. రేగొండ మండల కేంద్రానికి 8 కిలోమీటర్ల దూరంలో లక్ష్మి నరసింహ స్వామి ఆల యం ఉంది. స్వామివారి బ్రహ్మోత్సవాలు రెండవ తేదీ నుండి 9 తేదీ వరకు అంగరంగ వైభవంగా జరు గుతాయి. 2వ తేదీన ఉదయం అభిషేకం ,సూర్య వాహన సేవ సాయంత్రం స్వామివారి బ్రహ్మోత్సవ జాతర కార్యక్రమంతో ఆరంభమవుతాయి. శు క్రవారం 3 తేదీన స్వామి వారి కళ్యాణం, 4న గజ వాహన సేవ, 5, 6న ప్రత్యే కార్యక్రమాలు, 7వ తేదీన హెూలీ పండుగతో జాతర ప్రారంభం అవుతుంది. సాయంత్రం పెద్ద రథోత్సవం బండ్లు తిరుగట, 8న నిత్య నిధి జాతర మొక్కుబడి సేవలు9 తేదీన నాకబలితో జాతర ముగిస్తుంది. జాతరకు వచ్చే ప్రజలు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నేడు జరిగే స్వామివారి మహా కల్యాణ మహెూత్స వానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించి స్వామి వారి కల్యాణ మహెూత్సవంలో భాగస్వాములు కానున్నారు. ఒకప్పుడు బ్రహ్మోత్సవల సందర్భంగా మాత్రమే లక్ష్మీనరసింహస్వామి ఆలయానిక ప్రజలు వచ్చేవారు ఇప్పుడు నిత్యం సందర్శకులతో ఆలయం కిటకిటలా డుతుంది. పండుగ వేళల్లో పూజలు, కార్తిక మాసంలో చేపట్టే సత్యనారాయణ వ్రతాలు దీపోత్సవం లాంటి కార్యక్రమాలతో స్వామి క్షేత్రం నిత్యం మహిమ నిత్యంగా విరజిల్లుతున్నది.

రోజురోజుకు అభివద్ధి చెందుతున్న ఆలయం.

ఒకప్పుడు చిన్న ఆలయంగా ఉన్న కొడవటంచ, ప్రస్తుతం పెద్ద దేవాలయముగా ఏర్పడింది . ప్రస్తుత ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదన చారి అనేక నిధులు తెప్పించి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. భక్తులు ఇచ్చిన చందాలతో ప్రస్తుతం రేగొండ మండల కేంద్రంతో, పాటు లింగాల క్రాస్ కొడవటంచ గ్రామంలో ఆలయ తోరణాలను ఏర్పాటు చేశారు. 75 లక్షల సింగరేణి నిధులతో కల్యాణ మండపం,సందర్శకులు కూర్చునేందుకు రేకుల షెడ్లు, భక్తుల సౌకర్యార్థం గదులతో పాటు సత్రాలను నిర్మించారు. ఆలయ గర్భగుడిలో ఏసీలను ఏర్పాటు చేశారు. రెండు ప్రత్యేక వివిపి గెస్ట్ హౌసలను నిర్మించారు. భక్తుల సౌకర్యం కోసం శాశ్వత మరుగుదొడ్లను నిర్మించారు. ఆలయాన్ని అన్ని హంగులతో ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. కోటి రూపాయలతో నిర్మించే సలహారం పనులు ప్రారంభ మయ్యాయి. గ్రామంలో నూతనంగా బీటీ రోడ్డు నిర్మిస్తున్నారు.

జాతర ఏర్పాట్లు పూరి

ఆలయ ఈవో బిల్ల శ్రీనివాస్



స్వామివారిజాతర బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లు పూర్తి చేశాం, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాతరలో వసతులు కల్పిస్తున్నాం .జాతరకు వచ్చే భక్తులకు తాగునీటి సరఫరా, ఆర్టీసీ బస్సు సౌకర్యం, విద్యుత్తు, వైద్యం ప్రత్యేక పోలీస్ కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశాం.

ప్రజలకు సకల సౌకర్యాలు

ఆలయ చైర్మన్ మాదాడి అనిత కరుణాకర్‌రెడ్డి



జాతరకు వచ్చే భక్తులకు జాతరలో సకల సౌకర్యాలు కల్పిస్తున్న0, భక్తుల సౌకర్యం చలువ పందిర్లు, క్యూ లైన్ స్నానపు ఘట్టాలు మరుగుదొడ్లు ఏర్పాటు చేశాం. జాతరలో ఎప్పటికప్పుడు పరిశుద్ధ పనులు చేపట్టేలా సిబ్బందిని ఏర్పాటు చేశాం, విశ్రాంతి గదులు నిర్మాణంతోపాటు ఆలయం చుట్టూ సిసి రోడ్లు ఏర్పాటు చేశాం .


కాటాపూర్ పీహెచ్‌సీలో తిష్ట వేసిన సమస్యలు

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో(పీహెచ్సీ) త్రాగునీటి సమస్య, ప్రహరీ గోడ సమస్యలు తిష్ట వేసినాయి. గతంలో వేసిన మంచి 'నీటి బోరు' ఖరాబై నీటి సమయస్య నెలకొంది. కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గంగారం, దామరవాయి, పంబాపూర్, కాటాపూర్, నర్సాపూర్ (పిఏ), అంకంపల్లి, బీరెల్లి, రంగాపూర్ మొదలగు 8 గ్రామ పంచాయతీల ప్రజలకు ఆరోగ్య అందించే ఆరోగ్య కేంద్రం. ఈ మధ్యలో నూతనంగా వచ్చిన వైద్యాధికారి, వైద్య సిబ్బంది మంచి సేవలు అందించడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవుట్ పేషంట్ సేవలు(ఓపి) సేవలు పెరిగాయి. అక్కడికి ప్రతిరోజు చాలా వరకు రోగులు వచ్చి వైద్య పరీక్షలు



చేయించుకుంటున్నారు. మంచినీరు లేక రోగులు నానా ఇబ్బందులు పడుతున్నామని రోగులు ఆవేదన చెందుతున్నారు. అంతే కాకుండా కాటాపూర్ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రానికి, ప్రహరీ గోడ లేక పశువుల సంచారంతో పాటు ఆకతాయిల ఆగడాలు ఎక్కువ య్యాయి. జిల్లా కలెక్టర్ స్పందించి కాటాపూర్



ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంచినీటి 'బోరు', 'ప్రహరీ గోడను' వెంటనే మంజూరు చేయాలని రోగులు, గ్రామస్తులు, వైద్య సిబ్బంది తదితరులు కోరుకుంటున్నారు.

టెండర్లు లేవు... అధికారులే బినామీలుగా.. !

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ అటవీశాఖ డివిజన్ పరిధిలో మహాదేవపూర్ పలిమలా పరిధిలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన కోట్లాది రూపాయలు ఎలాంటి టెండర్ లేకుండా అటవీ శాఖ అధికారులే బినామీ పేర్లతో పనులు చేస్తున్నట్లు ఆరోపణలొస్తున్నాయి. స్థానికంగా ఉండే అడివిలో రోడ్డు నిర్మాణం కోసం ఫారెస్ట్ లో జెసిబీత మట్టి తవ్వి నిర్మాణం చేపడుతు న్నారు. అలాగే స్థానికంగా వాగులో ఉన్ననాసిరకం ఇసుక చెక్ డ్యామ్స్ ఇతర ఫారెసుకు సంబంధించిన పనులు ఎలాంటి ఇంజనీరింగ్ పర్యవేక్షణ లేకుండా ఇష్టారాజ్యంగా పనులు చేపడుతున్నట్టు సమా చారం. పలిమర్ల రేంజ్ పరిధిలో కామన్ పల్లిసెక్షన్ పరిధిలో పార్కులేషన్ ట్యాంకులు, వాచ్ టవర్లు బోర్డుల పనులు చేపడుతున్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు టెండర్ల ద్వారా కాంట్రాక్టర్ల ద్వారా పనులు చేపట్టవలసి ఉంది. కానీ ఇవేమి లేకుండానే అటవీశాఖ అధికారులే పనులు చేపడుతున్నట్టు తెలిసింది. ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లేకపో వడంతో నాణ్యత లోపిస్తోందని, అనేక అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపణ లొస్తున్నాయి. సంబంధిత అటవీశాఖ అధికారుల ను అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల గురించి వివరణ కరగా తమ వద్ద ఎలాంటి





సమాచారం లేదని, ఆ వివరాలు మీకెందుకని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం గమనార్హం. ఇప్పటికైనా జిల్లా అటవీ శాఖ అధికారులు, అటవీశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులను టెండర్ల ద్వారా చేపట్టాలని, ఇప్పుడు జరుగుతున్న



పనులు పర్యవేక్షించాలని రెండు ఫారెస్ట్ రేంజీ పరిధి ప్రజలకు కోరుతున్నారు.



రోడ్డు ప్రమాదంలో కోమాలోకి బిటెక్ విద్యార్థి

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఇటీవల రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో బిటెక్ విద్యార్థి నేతాజీ రెండు కాళ్లు విరిగి కోమాలోకి వెళ్లిన సంఘటన హసన్‌పర్తి వాసులను దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. వివరాల్లోకి వెళితే... గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రానికి చెందిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత, నడికుడ మండలం చర్లపల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు అచ్చ సుదర్శన్ కుమారుడు నేతాజీ ఓ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ విద్యా చివరి సంవత్సరం చదువుతున్నాడు. ఇటీవల ఎస్సార్‌లో జరిగిన క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు కంపెనీకి ఎంపికై ఇంటర్న్ షిప్ కోసం వెళ్లాడు. హైదరాబాద్‌లోని కంపెనీ పీజీ హాస్టల్‌లో ఉంటూ ఇంటర్న్ షిప్‌కు హాజరయ్యేందుకు నడుచుకుంటూ రోడ్డు క్రాసు చేస్తున్న క్రమంలో ఓ ద్విచక్రవాహనం వేగంగా ఢీకొట్టడంతో తన రెండు కాళ్లు విరిగాయి. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కొండాపూర్ శివారులోని కిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతున్న నేతాజీ కోమాలోకి వెళ్లడంతో అక్కడి వైద్యులు, కుటుంబ సభ్యులు దిగ్భ్రాంతికి గురయ్యారు. వైద్య పరీక్షలు చేయించగా విరిగిన కాలు ఎముకల చిన్న చిన్న బొక్క ముక్కలు రక్తంలో కలిసి గుండె నుంచి రక్తనాళాల ద్వారా మెదడుకు చేరడం వల్లే నేతాజీ కోమాలోకి వెళ్లినట్లు వైద్యులు చెబుతున్నారు. తన ఒక్కగానొక్క కుమారుడు నేతాజీ కోమాలోకి వెళ్లడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఒక రోడ్డు ప్రమాదంలో ఎంతో భవిష్యత్తు ఉన్న బిటెక్ విద్యార్థి కోమాలోకి తీసుకెళ్లడం హసన్‌పర్తి వాసులను కూడా కలవరపరుస్తోంది. యువత రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు వాహనదారులతో పాటు పాదచారుల ప్రాణాలు కోల్పోవడానికి కారణం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.



టీఎస్‌సీపీసీ అడహక్ కమిటీ జిల్లా కార్యదర్శిగా కొండ శ్రీనివాస్

నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ హన్మకొండ జిల్లా అడహక్ కమిటీ జిల్లా కార్యదర్శిగా కొండ శ్రీనివాస్‌ను నియమిస్తూ టీఎస్‌సీపీఎస్‌ఈయూ కేంద్ర కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. వీరి నియామకం తక్షణం అమల్లోకి వస్తుందని, తదుపరి ఎలక్షన్‌ల వరకు గల కాల పరిమితి, కేంద్ర కమిటీ తుది నిర్ణయం వరకు కొనసాగించుటకు నిర్ణయించినట్లు ఈ ఉత్తర్వుల్లో కేంద్ర కమిటీ స్పష్టంగా పేర్కొంది. దీని పై కేంద్ర కమిటీ తుది నిర్ణయం తెలంగాణా రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయడానికి టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఆశయాలైన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు, పాత పెన్షన్ పునరుద్ధరికారణకు యూనియన్ నియమ, నిబంధనలకు లోబడి సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయ విభాగాల్ని నిర్మాణాత్మకంగా జిల్లా వ్యాప్తంగా పటిష్టం చేసేందుకు కషి చేయాలని, సంఘ వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టవద్దని కేంద్ర కమిటీ సూచిస్తూ నిర్ణయించింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శి జి.స్థితప్రజ్ఞ, కాల్వల శ్రీకాంత్, జిల్లా అధ్యక్షుడు కందుల జీవన్‌కుమార్, డి.హరికుమార్, ఎస్‌కే.అఫ్జల్, చల్ల శ్రీజ్యోతి, ఎస్.నర్సమ్మ తదితరులు కొండ శ్రీనివాస్‌కి శు భాకాంక్షలు తెలియజేశారు.

ఇంటర్ విద్యార్థులకు పరీక్షలు

నవతెలంగాణ గణపురం

ఈనెల 4 తేదీ ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటిగంట గంట వరకు ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ ఎగ్జామ్ ఆరవ తేదీన ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1:00 వరకి ఎన్విరాన్మెంటల్ స్టడీస్ ఎగ్జామ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు తెలియజేశారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు అందరూ ఈ ఎగ్జామ్స్ ని తప్పనిసరిగా రాయాలని లేనిచో వారు ఫెయిల్ అయినట్లుగా భావించబడునని తెలిపారు

సదరం క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ - శాయంపేట

హనుమకొండ జిల్లా పరిధిలోని దివ్యాంగులకు ఈ నెల 10న అన్ని కేటగిరీలలో పరీక్షలు నిర్వహించుటకు వరంగల్ ఎంజీఎం, రీజినల్ నేత్ర వైద్యశాలలో సదరం క్యాంపు నిర్వహిస్తున్నారని, ఈ క్యాంపును మండల పరిధిలోని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 4న ఆర్థోపెడిక్, అంధత్వం, మానసిక, వినికిడి లోపం గల వారికి మీసేవ కేంద్రాలలో స్లాట్ బుకింగ్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. సదరం క్యాంపుకు హాజరు కాబోవు వికలాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కష్ణమూర్తి కోరారు.

నేడు అంబేద్కర్ సంఘం రాష్ట్ర మహాసభ

నవతెలంగాణ మల్హర్ రావు

తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నేడు శు క్రవారం తెలంగాణ సారస్వత పరిషత్ హాల్ కింగ్ కోటి హైదరాబాద్ లో డాక్టర్ జెబి రాజు అధ్యక్షతన రాష్ట్ర మహాసభ ఉంటుందని విజయవంతం చేయాలని సంఘం భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు జనగామ బాపు, పేద్దపల్లి జిల్లా ఇంచార్జి నక్క రవి గురువారం ప్రకటనలో కోరారు. రాష్ట్రం నలు మూలాల నుంచి అంబేద్కర్ సంఘాల నాయకులు,అంబేద్కర్ వాదులు తరలి వచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలి

నవతెలంగాణ - శాయంపేట

పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని బి ఎస్ ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగ్గం సుమన్ గురువారం ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చినప్పటినుండి వంట గ్యాస్, నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచడం మూలంగా బడుగు బలహీన వర్గాలు, పేదవారు, దారిద్ర రేఖకు దిగువన ఉన్నవారు అనేక రకాల కష్టాలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ధరల నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. దేశ సంపదను మొత్తం అంబానీ, ఆదాని కంపెనీలకు కట్టబెడుతూ ప్రజలను మభ్యపెడుతూ పాలన చేయడం సిగ్గుచేటన్నారు.

అనాథాశ్రమంలో అన్నదానం



నవతెలంగాణ-జనగామ డెస్క్

తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ఉపముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ తాటికొండ రాజయ్య జన్మదినం సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలోని శ్రీరాజారాజేశ్వరి అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపకులాల జిల్లా అధ్యక్షులు మారపాక మనోహర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్ గౌడ్, దిశ కమిటీ సభ్యులు ఉడుగుల భాగ్యలక్ష్మి, టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు మబ్బు కరుణాకర్, సోషల్ మీడియా కన్వీనర్ గాదెపాక విష్ణు, సీనియర్ నాయకులు గోపాల్ దాస్ ఉపేందర్, నియోజకవర్గ ఎస్సీ సెల్ కో-ఆర్డినేటర్ రెడపంగి సైదులు, సీనియర్ నాయకులు జనగం యాదగిరి, గండి శ్రీను,గుగ్గిల్ల శ్రీకాంత్, తుంగ రాణి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు సౌండ్ సిస్టం బహుకరణ



నవతెలంగాణ-కొత్తగూడ

మండలంలోని పొగుళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు లయన్స్ క్లబ్ మహబూబాబాద్ ఆధ్వర్యంలో 25వేల విలువగల సౌండ్ సిస్టంను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ దాతల సహకారాన్ని వినియోగించుకొని విద్యార్థులు భవిష్యత్తులో బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. ఉన్నతమైన సేవా గుణాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకట్ రెడ్డి, సంస్థ ప్రతినిధులు రవీందర్, అశోక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు గుమ్మడి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

1098 సేవలను వినియోగించుకోవాలి



నవతెలంగాణ-రాయపర్తి

చైల్డ్ లైన్ 1098 హెల్ప్ లైన్ అందించే సేవలు బాల బాలికలు వినియోగించుకోవాలని లోడి సాంఘిక సేవా సంస్థ కోఆర్డినేటర్ వీరబాబు అన్నారు. గురువారం మండలంలోని తిరుమలాయపల్లి కేజీబీవీ బాలికల ఆశ్రమ పాఠశాలలో చైల్డ్ లైన్ 1098 ఆధ్వర్యంలో బాల బాలికల కోసం అవగాహనకై ఓపెన్ హౌజ్‌ను ఎస్ఓ కవిత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బాలబాలికలకు ఆపద సమయంలో సహాయం చేయడానికి జిల్లా కేంద్రంలో 24 గంటల ఉచితంగా సేవలు అందించడానికి చైల్డ్‌లైన్ 1098 హెల్ప్ లైన్ పని చేస్తుందని తెలిపారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగే ప్రమాదం ఉంటే సూచించాలని తెలిపారు. ఏ రంగంలోనైనా బాలకార్మికులుగా పిల్లలు పనిచేస్తున్నా, చట్టవిరుద్ధంగా బాలబాలికలను ఇబ్బందులకు గురి చేసిన, అక్రమ రవాణా చేస్తున్నా వారిని తెలుసుకుని వెంటనే 1098 లైన్ నెంబర్‌కు సమాచారం అందించి సహాయం అందించాలని తెలిపారు. 18 ఏండ్ల లోపు బాలబాలికలకు ఎవరైనా చైల్డ్ లైన్ 1098 ట్రూ కాల్ చేసి సహాయం తీసుకోవచ్చని సూచించారు. ఈ సమావేశంలో ఎస్ఎంసి చైర్మన్ సాంబలక్ష్మి, చైల్డ్ లైన్ మండల కోఆర్డినేటర్ మమత, శిరీష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎర్రగడ్డి మంటలతో లక్ష 75 వేల పంట నష్టం



నవతెలంగాణ-కొత్తగూడ

మండలంలోని మొండ్రాయి గూడెం గ్రామంలో ఎర్రగడ్డి మంటలతో నాలుగు ఎకరాల జనుము పంట పూర్తిగా దగ్ధమైంది. సుమారు లక్ష 75 వేల వరకు నష్టం వాటిల్లిందని రైతులు బంగారి నరేష్,బానోత్ యాకన్న, ధారావత్ చందర్, బానోత్ ఈర్యలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పంట కాలి పోతున్న సమయంలో గ్రామస్తులంతా అప్రమత్తమై గ్రామాల్లోనికి మంటలు రాకుండా మంటలను చల్లార్చారు.రాత్రి సమయం అయితే మంటలను ఆర్పడం ఎవరి వల్ల కాదని గ్రామస్తులు భయభ్రాంతులకు గురయ్యారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు ఏజెన్సీ పై దృష్టి సారించి ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయిస్తే ఇలాంటి ప్రమాదాలు సంభవించినప్పుడు భారీ నష్టం నుండి బయటపడవచ్చు అని గ్రామస్తులు రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రం నుండి ఫైర్ ఇంజన్ వచ్చేసరికి తమకు జరిగే ఆస్తి నష్టం జరిగిపోతుందని దీన్ని ప్రజా ప్రతినిధులు అధికారులు గమనించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

విఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి



నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

గ్రామీణ ప్రాంతాలలో క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి వేతనం 26 వేల రూపాయలకు పెంచి ఇవ్వాలని వివోఏల సంఘం అధ్యక్షుడు సంకినేని శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో డిఆర్డిఏ పిడి సన్యాసియ్యకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న మాకు గౌరవ వేతనం 3900 మాత్రమే ఇస్తున్నారని, నిరంతరం పనిచేస్తున్న మాకు నిత్యవసర సరుకుల ధరలను దృష్టిలో పెట్టుకొని మాకు 26 వేల వేతనం ఇచ్చి మా కుటుంబాలు రోడ్డున పడకుండా ఆదుకోవాలన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమములో ఈ. రవీందర్, ఉపాధ్యక్షులు మంజుల, కార్యదర్శి, ఎస్‌కే సకీన కోశాధి కారి,మమత,శిరీష, రమ, రాధిక, మురళి, కవిత, రజిత, సరిత, శిరీష తదితరులు పాల్గొన్నారు.

నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదు

బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐలయ్య



నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయా కర్ రావు, బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్, వైఎస్ఆర్ సీపీ నాయకులు నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐల య్య,మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ హితవు పలికారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఇటీవల అవతాపురంలో వైయస్సార్ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడం బాధాకరమన్నారు. ఇలాంటి ఘటనలను బీఆర్ఎస్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. మహానేత విగ్రహానికి జరిగిన అవమానానికి తమ పార్టీ నాయకులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నామని పేర్కొన్నారు. విగ్రహాలు కూల్చే విషసంస్కృతి తమది కాదని, కాంగ్రెస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కేతిరెడ్డి సోమ నరసింహారెడ్డి, శ్రీరామ్ సంజయ్ కుమార్, సలిదండి సుధాకర్, బొమ్మరబోయిన రాజు, దుంపల సమ్మయ్య, బానోత్ రవీందర్ నాయక్, బోనగిరి లింగమూర్తి, ఎరసాని రామ్మూర్తి, బానోత్ సోమన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటరమణను సన్మానించిన టిఎన్జీవోస్ వైద్య ఉద్యోగులు



నవతెలంగాణ-మట్టెవాడ

సిపిఆర్ చేసి వృద్ధుని కాపాడిన వరంగల్ జిల్లా వైద్య అధికారి కాజీపేట వెంకటరమణ సేవలను గుర్తించి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కల్వకుంట్ల తారక రామారావు ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వా కమిషనర్ శ్వేత మహంతిల చేతుల మీదుగా సన్మానం పొంది ప్రశంస పత్రాలు అందుకునీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా టిఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామకృష్ణ ఆధ్వర్యంలో డిఎం అండ్ హెచ్ఓకి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా టిఎన్జీవోస్ నాయకుడు మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన వృద్ధుడు అకస్మాత్తుగా గుండెపోటుకుగురై స్పృహ తప్పిపోగా వరంగల్ జిల్లా వైద్య అధికారి సిపిఆర్ చేసి అతని ప్రాణాలను రక్షించడం జరిగిందని గుర్తు చేశారు. జిల్లా వైద్య అధికారి కాజీపేట వెంకటరమణ మాట్లాడుతూ ఆధునిక అలవాట్లతో, చాలామంది గుండెపోటుకు గురి అవుతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరికి సిపిఆర్ పైన అవగాహన కలిగి ఉండాలని తాను నలుగురికి సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడిన విషయాన్ని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ న్యూస్ జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం ప్రశ్న డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సుదర్ సింగ్, డాక్టర్ మధుసూదన్, డాక్టర్ గోపాలరావు, జిల్లా సంయుక్త కార్యదర్శి త్రివేణి, వంగ రవీందర్, మెడికల్ ఫోరం అధ్యక్షులు మాడిశెట్టి శ్రీనివాస్, ఎంజీఎం యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు రవి కుమార్, రమేష్, కోశాధికారి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలకు సరైన వైద్యం అందించాలి



నవతెలంగాణ-బయ్యారం

నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని రామచంద్రాపురంలో పశువైద్య బృందం అధ్వర్యంలో నట్టల మందు గోర్రెలకు వెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సొసైటీ అధ్యక్షుడు జీయంపీస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల మోహన్ రావు యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం నట్టలమందుతో పాటు గొర్రెలకు కావలసిన దోబ్బవాపు మందులు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో చిత్తారి మల్లయ్య, తోట్టి కట్టమల్లు, శ్రీను, లీంగ్యా, యదవ సోదరులు పాల్గొన్నారు.

నిర్ణీత గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉంచాలి - జిల్లా కలెక్టర్ శశాంక



నవతెలంగాణ-తొర్రూరు

నిర్ణీత గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేసి లక్ష్యాలను లక్ష్యాలను చేరుకోవాలని, పూర్తయిన అభివృద్ధి పనులను ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. గురువారం తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని స్వర్గీయ నెమరు గొమ్ముల యతి రాజారావు స్మారక పార్క్, కంటి వైద్య శిబిరం సందర్శన, సమీకత మోడల్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్, వైకుంఠధామం పనులను అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, కమిషనర్ సింగారపు కుమార్‌లతో కలిసి కలెక్టర్ శశాంక పరిశీలించారు. ముందుగా 2 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన యతి రాజారావు పార్కును సందర్శించి పరిశీలిస్తూ పార్కు నిర్వహణ మెరుగుపరచాలని, పచ్చదనం ఉట్టిపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆట వస్తువులకు రంగులు వేయించాలన్నారు. పక్కనే నీటి నిల్వతో ఉన్న స్థలాన్ని పరిశీలించి ట్యాంక్ బండు నిర్మాణం చేపట్టి స్విమ్మింగ్ పూల్‌గా బోటింగ్‌కు వెసులు బాటుగా రూపొందించాలని సూచించారు. పార్కు బోర్డును కూడా అందంగా తీర్చిదిద్దాలన్నారు. అలాగే పక్కనే పార్కు ఎదురుగా ఉన్న మున్సిపల్ స్థలాన్ని శుభ్రం చేయించాలని ఆయన ఆదేశించారు.అనంతరం ఎనిమిదవ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. ఎనిమిది రోజుల కార్యక్ర మంలో భాగంగా ఏడు రోజులు పూర్తయిందని చివరి రోజుగా కలెక్టరుకు వైద్య సిబ్బంది తెలియజేశారు. ఆశాలు,ఏఎన్ఎంలు, మెప్మా సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి కంటి వెలుగు పరీక్షలు చేయించుకోని వారినిగుర్తించాలని,100 శాతం కంటి పరీక్షల స్క్రీనింగ్‌ను సాధించాలన్నారు.సమీకృత మోడల్ మార్కెట్‌ను సందర్శించారు.మార్కెట్ మొత్తం కలియ తిరిగారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.వైకుంఠధామాన్ని సందర్శించారు. విద్యుత్ సౌకర్యం కల్పిస్తే వైకుంఠధామం పనులన్నీ పూర్తయినట్లేనని కలెక్టర్‌కు వివరించగా గ్రౌండ్‌ను అందంగా తీర్చిదిద్దాలని, కాంపౌండ్ వాల్‌చుట్టూ పూల మొక్కలు, నీడనిచ్చే మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్, తాసిల్దార్ ప్రసాద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి : జీ.నాగయ్య



నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్రంలోని బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య పిలుపు నిచ్చారు. గురువారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ పార్టీ సభ్యులకు రాజకీయ శిక్షణ తరగతులు జరిగాయి. ఈ శిక్షణ తరగతులకు టీచరుగా జి నాగయ్య హాజరై పార్టీ నిర్మాణాన్ని బోధించారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ జాతికి అంకితం చేసిన ఆస్తులను కార్పొరేట్లకు అమ్ముకుంటున్న ప్రధాని మోడీకి దేశాన్ని పాలించే హక్కు లేదని విమర్శించారు. నిరంకుశంగా వ్యవహరిస్తూ రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తూ రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బిజెపిని గద్దెదించే వరకు సమరసిల పోరాటాలు నిర్వహించాలని పిలుపు నిచ్చారు. ఎన్నికలముందు ఇచ్చిన వాగ్దానాలు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు నిత్యవసర వస్తువుల ధరలు తగ్గిస్తానని అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు కావస్తున్న ఉద్యోగాలు లేక యువత పక్కదారి పడుతున్నటువంటి పరిస్థితిలో గత ఐదేళ్లలో కార్పొరేట్లకు భారీ మొత్తంలో 10 లక్షల కోట్లకు పైగా రుణాలు మాఫీ చేసిన ఘనత బిజెపి పార్టీ మోదీ ది అన్నారు ఉదయం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ సమకాలిన రాజకీయ పరిస్థితులు బోధించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకండా ఎర్రజెండా స్ఫూర్తితో పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయాలని, ఈ పోరాటాలలో ప్రతి కార్యకర్త పాల్గొని ఉద్యమ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ తరగతులకు ప్రిన్సిపల్‌గా అల్లి శ్రీనివాస్ రెడ్డి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్నపు సోమయ్య జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి గాడి పెల్లి ప్రమీల పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పాల బిందెల మల్లయ్య రావుల రాజు చీపిరి యాకయ్య హేమా నాయక్ పట్టణ కమిటీ సభ్యులు మహిళా సంఘం నాయకులు చాగంటి భాగ్యమ్మ, సుర్నపు సావిత్రి,గౌని వెంకన్న,శాఖ కార్యదర్శులు పార్టీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

స్వచ్ భారత్ మిషన్ పై శిక్షణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని ఈజిఎస్ కార్యాలయంలో గురువారం స్వచ్ భారత్ మిషన్ పై మూడు రోజుల కార్యక్రమంలో బాగంగా ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్ అధ్యక్షతన గురువారం నుండి శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో జరిగే అవగాహన కార్యక్రమంలో మండల స్థాయి అధికారులకు వివరించవలసిన అంశాలపై అవగాహన కల్పించారు. ప్రధా నంగా గ్రామాల్లో ప్రభుత్వం ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, పారిశుధ్య ప్రణాళికల పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండలంలో శిక్షణ పూర్తి కాగానే అన్ని గ్రామాల్లో గ్రామ పారిశుధ్య ప్రణాళికలు పూర్తి చేసి సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం/ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయానికి గానీ సమర్పించాలని సూచించారు.మరో రెండు రోజుల పాటు ఈ శిక్షణ నిర్వహించడం జరిగుతుందని ఎంపిడిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమల, సర్పంచ్ చింతపట్ల మాలతి, ఎంపిఓ పాక శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, విఓఏలు పాల్గొన్నారు.

ముగ్గులతో ముగిసిన ఆటల పోటీలు

నవతెలంగాణ-చెన్నారావుపేట

ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గౌరవ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు జోనల్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కంది కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మహిళల ఆటల పోటీలు ముగ్గులతో ముగిసాయన్నారు. క్రీడలకు ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ నాయకులు జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి రఫీ, మాజీ జెడ్పిటిసి రామ్ రెడ్డి, మాజీ ఎంపీపీ జక్క అశోక్‌లు క్రీడా పోటీలను వీక్షించారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉత్సాహంగా మహిళల క్రీడల్లో పాల్గొని విజయవంతం చేశారన్నారు. ఫైనల్స్ చేరుకున్న టీంలన్నీ రెండు రోజుల విశ్రాంతి అనంతరం ఐదు, ఆరు తేదీలలో జోనల్ క్రీడలలో పాల్గొనాలని తెలిపారు. మాజీజెడ్పిటిసి రామ్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో జరిగి కబడ్డీ గేమ్స్ జట్లని పురుషులకు ఏమాత్రం తీసిపోకుండా హోరాహోరీగా తలపడ్డాయన్నారు. మాజీ ఎంపీపీ అశోక్ మాట్లాడుతూ నిత్యం వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యే మహిళామణులు, గృహిణులు నిష్ణాతులైన స్పోర్ట్స్ పర్సన్స్ లాగా ఎంతో మెలకువగా ప్రతిభ కనబర్చి ఆడటం అందర్నీ ఆశ్చర్యపరిచిందన్నారు. ఈ కార్యక్రమంలో భరాస మహిళా విభాగం మండల అధ్యక్షురాలు రాజుల పాటి ఉమ అశోక్, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు హైమా, పిఈటిలు విక్రమ్, కమల సీసీలు కట్టయ్య, వెంకటేశ్వర్లు, వివోఏలు, సుధా,ఆమని మంజుల,మహేందర్, ఐలయ్య, అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

పురుగుల అన్నం పెడుతున్నారని విద్యార్థుల అందోళన

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో పురుగుల పడ్డ అన్నాన్ని పెడుతున్నారని గిరిజన వసతి గృహ బాలికలు స్థానిక నెహ్రూ సెంటర్లో రోడ్డు పై బైఠాయించి గురువారం రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా వసతి గృహ విద్యార్థినులు మాట్లాడుతూ హాస్టల్‌లో రెండు రోజుల నుండి నాణ్యత లేని బియ్యంతో అన్నం, నీళ్లచారు పప్పుతో మోను పెడుతున్నారని విద్యార్థులు ఆవేదన వెలిబుచ్చారు. హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన భోజనం అందించాలని సంబంధిత జిల్లా అధికారులు చెప్పుతున్నా సంబంధిత కింది స్థాయి అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం అని అందోళన వ్యక్తం చేశారు. పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులు ఆరోగ్యంగా ఉండటానికి వసతి గృహంలో నాణ్యమైన భోజనం పెట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల అందోళనకు వివిధ ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని సంఘీబావం ప్రకటించి అందోళనలో పాల్గొన్నారు. ఈ అందోళనలో బి.నాగేశ్వర రావు, వెంకన్న, కృష్ణ,సాయి కుమార్, రవి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు పర్యావరణ విద్య పరీక్షలు

నవతెలంగాణ-గార్ల

ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఈ నెల 4వ తేదీన నైతికత-మానవ విలువలు,మార్చి 6న పర్యావరణ విద్య పరీక్షలు నిర్వహించనున్న నట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ గోవిందరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఇంటర్ బోర్డు ఆదేశానుసారం ఈ పరీక్షలు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కళాశాలలోనే పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తప్పనిసరిగా ఈ పరీక్షకు హాజరు కావాలని తెలిపారు.పరీక్షకు ఒక్క రోజు ముందు శుక్రవారం ఈ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు అందజేస్తారని తెలిపారు.

గ్యాస్ ధరలను తగ్గించాలని ఖాళీ సిలెండర్లతో నిరసన

నవతెలంగాణ-మట్టెవాడ

పెంచిన వంటగ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని భారత రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆదేశానుసారం పాపయ్యపేట చమన్ మెయిన్ రోడ్ పైన 24వ డివిజన్ కార్పొరేటర్ రామ తేజస్విని, ఆకుతోట శిరీష్‌ల ఆధ్వర్యంలో కాళీ సిలెండర్‌లతో నిరసన కార్యక్రమం చేపట్టారు. మహిళలు, బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలు నశించాలని, పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని, మోడీ డౌన్ డౌన్ అని నినాదాలు చేశారు. ఈసందర్భంగా నిరసన కార్యక్రమాన్నికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న కార్పొరేటర్ తేజస్వి శిరీష్ మాట్లాడుతూ తక్షణమే వంటగ్యాస్ ధరలు తగ్గించాలని లేకుంటే తగ్గించే వరకు ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఓటుతో ప్రజలు తగిన బుద్ధి చెప్తుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో దాచేపల్లి సీతారాం, వికలాంగుల చైర్మన ఎండి అజీమ్, ఉచాగంటి కిరణ్, ఉప్పుల రవి, వెంకన్న, ఎండి సలీం, ఎండి ఇర్ఫాన్, మనీ, పాల్గొన్నారు.

గ్యాస్ ధరలు తగ్గించాలని రాస్తారోకో

నవతెలంగాణ-పెద్దవంగర

బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు మండలంలోని బీఆర్ఎస్ నాయకులు గురువారం రోడ్డెక్కారు. గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో చేపట్టారు. ప్రధాన రోడ్డుపై వంటావార్పు చేపట్టి, మహిళలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదు రు ఐలయ్య మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలన్నారు. సామాన్యుడికి గుది బండి గ్యాస్ బండ అని,డౌన్ డౌన్ నరేంద్ర మోడీ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమ నర్సింహారెడ్డి, శ్రీరామ్ సంజయ్, సలిదండి సుధాకర్, బొమ్మరబోయిన రాజు, దుంపల సమ్మయ్య, బానోతు సోమన్న, లింగమూర్తి, రాము, రవి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నవతెలంగాణ-జఫర్‌గఢ్

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని ఓబులాపూర్ క్రాస్ వద్ద గురువారం తెల్లవారుజాము చోటు చేసుకుంది. ఎస్సై బి.మాధవ్ గౌడ్ మండలంలోని కోనాయిచలం గ్రామానికి చెందిన చంద రమణ, అనిల్‌లు ఇద్దరూ కలిసి నిన్నటి రోజున మండలంలోని ఓబులాపురం గ్రామంలో జరిగిన తమ మిత్రుడి పెళ్లి భరత్‌కి వెళ్లి, ముగించుకొని తిరిగి రాత్రి 1.30 గంటలకు వారి స్వగ్రామానికి గ్లామర్ బైక్ మీద వెళ్తుండగా ఓబులాపూర్ క్రాస్ వద్ద బండి అదుపు తప్పి ఎదురుగా ఉన్న గోడకు ఢీకొట్టిన వెంటనే రమణ అక్కడిక్కడే మృతి చెందగా, అనిల్ గాయాలతో స్పృహ కోల్పోగా అటుగా వెళ్తున్న కోళ్ళ సరఫరా వాహనం వాళ్లు చూసి అంబులెన్స్‌కి, పోలీస్ వారికి సమాచారం ఇవ్వడంతో 108 రాగా రమణను చనిపోగా అనిల్‌ను హాస్పిటల్‌కు తరలించడం జరిగింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి.మాధవ్ గౌడ్ తెలిపారు. అలాగే గ్లామర్ బైక్ చనిపోయిన రమణకు చెందినది, నడి పింది అనీల్ అని రమణ తల్లి ఫిర్యాదు చేశారు.

ఎమ్మెల్యే శంకర్ నాయక్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-గార్ల

మానుకోట ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్‌ను బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, ఎంపిటీసిల ఫోరం మండల అధ్యక్షుడు శీలంశెట్టి రమేష్‌ల అధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో గార్ల, రాంపురం రైతులు రాఘవ, శ్రీనాథ్, రాజు, రాములు, వెంకన్న, చంటి, సమ్మ య్య, వీరేష్, రాజారాం తదితరులు ఉన్నారు.

ప్రీతి కేసులో అనస్తీసియా హెచ్ఓడి నాగార్జున రెడ్డి పై బదిలీ వేటు

నవతెలంగాణ- మట్టెవాడ

పిజి వైద్య విద్యార్థిని ప్రీతి ఆత్మహత్య కేసులో ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది.అనస్తేషియా విభాగ అధిపతి డాక్టర్ నాగార్జున రెడ్డి పై బదిలీ వేటు పడింది. ప్రీతి ఆత్మహత్య ఘటనలో బుధవారం ఆంటీ ర్యాగింగ్ కమిటీ సమావేశం అయినా అనంతరం కమిటీ పంపిన విచారణ నివేదిక మేరకు అనస్థీషియా విభాగంలో పీజీ మొదటి సంవత్సరం చదివే ప్రీతినీ తతీయ సంవత్సరం చదివే సైఫ్ వేధిస్తున్నాడనీ ప్రీతి హెచ్‌ఓడికి చెప్పినా డాక్టర్ నాగార్జునరెడ్డి సరిగా స్పందించలేదనేది విచారణ కమిటీ నిర్ధారించింది. ఈ మేరకు గురువారం నాగార్జునరెడ్డిపై ప్రభుత్వం వేటు వేసింది.ఆయనను భూపాలపల్లి ప్రభుత్వ వైద్యకళాశాలకు బదిలీ చేస్తూ ఉత్తర్వులను జారీ చేసింది.

ప్రీతి హంతకున్ని శిక్షించాలి - పాలకుర్తిలో కొవ్వొత్తుల ర్యాలీ

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రీతి హంతకున్ని శిక్షించాలని డిమాండ్ చేస్తూ గురువారం పాలకుర్తిలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వీరమనేని యాకాంతరావు మాట్లాడుతూ మెడికో గిరిజన విద్యార్థిని ప్రీతి ఆత్మహత్యకు కారణమైన హంతకునితో పాటు ప్రిన్సిపాల్ హెచ్ఓడీలను శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ప్రీతిలా మరొకరికి ఇబ్బందులు కలగకూడదని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరా వు, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎం.డి మదర్, డాక్టర్ రవి రాథోడ్, లకావత్ నాగరాజు, లావుడియా దేవేందర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే రాజయ్య జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని నమిలిగొండ గ్రామంలో బేతేస్థ చర్చిలో ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య 63వ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ మండల నాయకులు మోటం ప్రభాకర్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు జరిపి, సర్పంచ్ దేగల ఉప్పల స్వామి చేతుల మీదుగా నిరుపేదలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజక వర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించి, ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రతీ ఇంటికి అందిస్తున్న గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకులు కడమంచి ప్రకాష్, ప్రభుదాస్, చార్లెస్, ఉప సర్పంచ్ రాంచంద్రు, గ్రామ శాఖా అధ్యక్షుడు కోల హరిక్రిష్ణ, సంపత్ రెడ్డి, గుంటి రాజు, లద్దునూరి ఎల్లమ్మ నరేష్, సుభాష్ రెడ్డి, కోల శ్రీను, ఫీల్డ్ అసిస్టెంట్ అమీనా, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజయ్య జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జనగామ డెస్క్

మండల కేంద్రం తోపాటు అన్ని గ్రామాల్లో బిఆర్ఎస్ శ్రేణులు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు బసవగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య జన్మదిన సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.పాఠశాలల్లో విద్యార్థులు కు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిట్ల జయశ్రీ ,రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సేవెల్లి సంపత్, వర్క్స కమిటీ చైర్మన్ భాగ్యలక్ష్మి, పాక్స్ చైర్మన్ మల్లా శ్రీశైలం, కో ఆప్షన్ సభ్యులు జానీ, మండల ప్రధాన కార్యదర్శి గువ్వల మల్లేశం, ఎడ్ల రాజు, గట్ట గళ్ళ శ్రీహరి, సేవెల్లి మధు, సోషల్ మీడియా కన్వీనర్ విష్ణుకుమార్, కేమిడి వెంకటేష్,, సర్పంచ్ శ్వేతా పూర్ణచందర్, నీలం ఆగయ్య, వేముల శ్రీను, మార్కెట్ డైరెక్టర్ బూడిద రాజు, గండి శ్రీను, జీడికల్ దేవస్థానం డైరెక్టర్ గోవర్ధన్, వీరస్వామి, జగ్గం ఆనంద్, లింగాల వెంకటేష్, నల్ల రాహుల్, బి ఆర్ యస్, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-జనగామ డెస్క్

మండల కేంద్రంలో ఇటీవలే మరణించిన గట్టగల్ల లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించి వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరుకుంటూ వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 50 కేజీల బియ్యాన్ని ఎడ్ల రాజు గురువారం అందజేశారు. వీరితో పాటు గట్ట గల్ల సంజీవ, గట్ట గల్ల సురేష్, గట్ట గల్ల నాగరాజు, గట్టగల్ల పెద్ద స్వామి, గట్ట గల్ల దేవయ్య, గట్టగల్ల కొమురయ్య, గట్టగల్ల చిన్న నాగరాజు, గట్టగల్ల చిన్న స్వామి, తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధిలోని బొంతగట్టు నాగారం గ్రామానికి చెందిన రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ఆకుల తిరుపతి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో గురువారం దశదిన కర్మ జరిపారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఆదేశాల మేరకు వారి కుటుంబానికి బారాస మండల నాయకులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి పదివేల ఆర్థిక సహాయం అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పింగిలి జగన్మోహన్ రెడ్డి ఎంపీపీ హరిత సుదర్శన్ గౌడ్ ఎంపీటీసీలు చెన్నూరి ప్రమీల సంజీవ, భూక్య జుంలాల్ నాయక్, అర్జుల మధుసూదన్ రెడ్డి, సర్పంచులు ఇరుమల రాజయ్య, భూక్య రవి, సభావాత్ రాజు, బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు చిలువేరు లింగం, అర్జుల సుధాకర్ రెడ్డి తాళ్లపల్లి పోచయ్య తాళ్లపల్లి రాజేశ్వర్, మద్రి కుమార్, మల్యాల సుధీర్, పొగాకుల రవి, సుంకరి రాజయ్య గ్రామ శాఖ అధ్యక్షులు నునవత్ రవి, కంభం సంపత్ ఇరు మల్ల బాపురాజు ఉప సర్పంచ్ అనంతరం సుధాకర్, తెరాస నాయకులు నాస్ శ్రీనివాస్ కర్ణ కంటి వీర మల్లయ్య మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో 10 నుండి హాత్ సే హాత్ జోడో యాత్ర

నవతెలంగాణ-గార్ల

మండలంలో ఈ నెల 10 వతేదీ నుండి కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో హత్ సే హత్ జోడో యాత్ర గోపాలపురం గ్రామంలో ప్రారంభించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు అన్నారు.మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎఐసిసి జాతీయ నాయకులు రాహుల్ గాంధీ అధ్వర్యంలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ,రాష్ట్రంలో పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డిల అధ్వర్యంలో హత్ సే హత్ జోడో యాత్ర విజయవంతంగా సాగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వరంగల్ డిక్లరేషన్ సభలో ప్రకటించిన అన్ని హామిలను నెరవేర్చే విధంగా కాంగ్రెస్ కృషి చేస్తుందని చెప్పారు.ఇప్పటి వరకు దేశ, రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఈ యాత్ర ఇకపై అన్ని పంచాయతీలలో చేపట్టి గడప గడపకు వరంగల్ డిక్లరేషన్ హామీలను తీసుకవెళ్తామన్నారు. మండల వ్యాప్తంగా చేపట్టనున్న ఈ యాత్రలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ పై ప్రజలలో పెరుగుతున్న ప్రజాధరణను ఓర్వలేకనే రేవంత్ రెడ్డి చేపట్టిన హత్ సే హత్ జోడో పాదయాత్ర పై భూపాలపల్లిలో అధికార బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు దాడి చేయడం ఆ పార్టీ అవివేకం అని ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తే ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.ఈ సమావేశంలో మండల నాయకులు గుగులోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి మండలాన్ని విద్యాకేంద్రంగా తీర్చిదిద్దాలి



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ఇనుగుర్తి మండలంలో ఉన్న ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమావేశం ఇనుగుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి దబ్బుగట్ల శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించబడినది. ఈ సమావేశానికి జిల్లా విద్యాశాఖాధికారి రామారావు ముఖ్య అతిథిగా పాల్గొని సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇనుగుర్తి మండలాన్ని విద్యా కేంద్రంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలల మౌళిక సదుపాయాల కల్పన కోసం రాజ్యసభసభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని, మౌళిక సదుపాయాల కొరత ఉన్న పాఠశాలలు తమ పాఠశాల యొక్క సమగ్ర సమాచారాన్ని వెంటనే అందించాలని కోరారు. పదవ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి ఉత్తమ ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని కోరారు. వద్దిరాజు దేవేందర్‌కి జిల్లా విద్యాశాఖాధికారి సన్మానం చేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా సెక్టోరల్ అధికారి మాంకాళి బుచ్చయ్య, మండల నోడల్ ప్రధానోపాధ్యాయులు కొత్త జగన్మోహన్ రెడ్డి, కాంప్లెక్స్ నోడల్ ప్రధానోపాధ్యాయులు బత్తిని రాజేందర్, వద్దిరాజు దేవేందర్, స్థానిక సర్పంచ్ దార్ల రామ్మూర్తి, పింగిలి శ్రీనివాస్, ఎం.ఐ.ఎస్. కో ఆర్డినేటర్లు ఖాదర్, సుధాకర్, సి.ఆర్.పి.లు ఉదయ్, నాగవాణి, సరిత, కవిత, కవిత, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అన్నదానం చేసిన తల్లిదండ్రులు

నవతెలంగాణ-చెన్నారావుపేట

ఇటీవల తల్లిదండ్రులు మందలించడం వల్ల క్షణికవేశంతో మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న ఎదురబోయిన రవి చరణ్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. అందుకు తల్లిదండ్రులు బాధతో ఈరోజు వారి కుమారుడి ఆత్మ శాంతి కొరకు సంతాప సభ నిర్వహించి విద్యార్థులకు అన్నదానం కార్యక్రమం చేశారు.తల్లిదండ్రులు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని అలాగే తల్లిదండ్రులు మందలించినప్పుడు మన మంచి కొరకు అని భావించాలని తెలిపారు. ఈ విద్యార్థి తరగతిలో మెరిట్ విద్యార్థి అని ప్రధానోపాధ్యాయురాలు కొక్కొండ రజిని గారు తెలుపుతూ బాధపడడం జరిగింది. ఉపాధ్యాయులు కూడా ఆ విద్యార్థి ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సంతాప సభలో తెలిపారు.ప్రజాప్రతినిధులు అందరూ మాట్లాడుతూ విద్యార్థులు క్షణికవేశంతో ఆత్మహత్యలకు పాల్పడం జరుగకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తెలంగాణ రాష్ట్ర సమితి యువసేన అధ్యక్షులు కంది కృష్ణ చైతన్య, మాజీ ఎంపిపి జక్కఆశోక్,మాజీ జడ్పీటీసీ జున్నుతుల రాంరెడ్డి, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ రఫీ, సర్పంచ్‌లు విజయ బద్దు నాయక్, వీరన్న, వార్డ్ మెంబర్ బండి ఉపేందర్, నరేందర్, స్థానిక ప్రధానోపాధ్యాయులు రజిని,మల్లయ్య ఉపాధ్యాయులు కిషోర్, రవి,శ్రీనివాసరెడ్డి,అనుపమ,విజయలక్ష్మి, నిర్మలాదేవి, సరోజ, నర్సింహారెడ్డి, ఇంద్రసేన రెడ్డి, సూరయ్య పాల్గొన్నారు.